REGISTER No. M. 1118.

చందా సం॥ 1-కి రూ. 24-0-0. విడిప్రతిక 1-కి 0-1-6

ఆంధ్రపత్రిక

ప్రతిదినము ప్రకటింపబడును

Post Box No. 212. 31924 Telephone No. 2544

సంపుటము ౧౭ Vol. 17

చెన్నపట్టణము 1930-వ సం॥ జనవరినెల 23-వ తేది గురువారము
MADRAS, THURSDAY, 23rd JANUARY 1930.
శ్రీ శుక్ల నామ సంవత్సర పుష్యమాస బహుళ నవమి

సంచిక ౨౪౭ No. 247

గొప్పగొప్ప వారిచే
వేలకువేలు యోగ్యతా
పత్రములు పొందియున్నది

తలనొప్పుల మాన్పును. [illegible] కాపును. పార్శ్వపునొప్పుల [illegible]. [illegible]. [illegible] ఛేదించును. వాపుల [illegible]. దగ్గు [illegible] తొలగించును.

ఈ మందును [illegible] [illegible] దుష్ప్రభావములను తొలగించును. నొప్పుల తగ్గించును. [illegible] వాడుచున్నారు.



BEST INDIAN PAIN-BALM

అమృతాంజనము
అన్ని విధములగు నొప్పులకు
సంజీవినివంటిది

[illegible]
[illegible]
[illegible] 1-కి 0-10-0
[illegible] 1-కి రు 0-4-0 [illegible]
[illegible]

అమృతాంజనం డిపో

6, 7 [illegible], [illegible]

109, [illegible]

బ్యాంక్ ఆఫ్ హిందూస్థాన్ లిమిటెడ్.

హెడ్డాఫీస్ మద్రాస్.

బ్రాంచి ఆఫీసులు

కుంభకోణం " 15-12-1929 తేది తెరవబడినది

మధుర అండ్ బెజవాడ [illegible]

బ్యాంక్ ఆఫ్ హిందూస్థాన్ లిమిటెడ్, డైరెక్టర్లు తమ బ్రాంచి ఆఫీసులను మధుర, బెజవాడపట్టణములందు 1930 సం॥ జనవరి 3 వ తేది, 11 వ తేదీలందు తెరచెదరని యిందు మూలముగ ప్రకటించుచున్నారు.

ప్రజలు వారివారి లెక్కలను బ్రాంచి ఆఫీసులతో వ్యవహారించుకొన వలసినదిగ కోరుచున్నారు.

విద్యాసాగర్ పాండ్య,
మేనేజింగ్ డైరెక్టరు.

శతకమంజరి - భక్తిసంపుటము

[illegible], సర్వేశ్వర, దేవకీనందన, ఒంటిమిట్ట రఘువీర, [illegible], శ్రీకాళహస్తీశ్వర, దాశరథి, వేంగళాయి, శ్రీరామతారక, రామచంద్రశతకములు పది యిందు గలవు. ఒక్కొక్క శతకమునకు పెక్కు మాతృకలతో సరిచూచి చేర్చిన పాఠభేదములును, ఆయా శతకకర్తల చరిత్రమును, రచనయును, [illegible] విమర్శించిన విపులమగు పీఠికయును గలవు. ముఖ్యమైనట్లు మేలి క్యాలికో బైండు చేసిన సంపుటము వెల రు ౧ ౮ ౦ మాత్రమే.

శతకములు విడిగను దొరకును.

ఆంధ్రగ్రంథమాల, తపాలుపెట్టె నం 212 రు, చెన్నపురి.

[illegible] —

వావిళ్ల [illegible] అండు కో,

666, [illegible], [illegible], మద్రాస్.

నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెని లిమిటెడ్.

సామాన్య [illegible]
[illegible]
[illegible]
[illegible]


[illegible]

[illegible]

టి. వి. రాఘవయ్య [illegible],

[illegible]

2-2 [illegible], బెజవాడ



చెన్నపురి బజారు ధరలు

1930 సం॥ జనవరినెల 23-వ తేది గురువారము

సరుకు			
1. ధాన్యములు			
బియ్యము బస్తాలు			
కుసుమ తెనాలిది ,, వ 46 కలవి	రు 12 8 0	13 4 0
స్వర్ణాలిది ,, డిటో 42	,, 13 8 0	14 0 0
కిచ్లి ,, డిటో 46	,, 16 0 0	17 0 0
రాగులు రా. 164 బస్తా 1-కి	,, 11 0 0	12 0 0
నువ్వులు ,,	,, 19 0 0	20 0 0
2. ధాన్యము పప్పులు		
కందులు బస్తా 1-కి వ 205	,, 16 0 0	10 7 0
పెసలు ,, డిటో	,, 17 0 0	19 0 0
మినుము ,, డిటో	,, 14 0 0	16 0 0
సెనగలు ,, డిటో	,, 17 8 0	18 0 0
ఉలవలు ,, వ 125	,, 8 4 0	8 8 0
3. నూనెవస్తువులు		
కొబ్బరినూనె బా 1-కి	,, 110 0 0	118 0 0
కొబ్బరి వ 1-కి	,, 14 0 0	19 0 0
వేరుసెనగపప్పు బా 1-కి	,, 40 0 0	41-0 0
వేరుసెనగనూనె గానుగ బా 1-కి రు.95 మిషనునూనె 90		
ఆముదము బా 1-కి	99 0 0	102 0 0
4. ఇతరవస్తువులు		
మాసుపసుపు బా 1-కి	108 0 0	110 0 0
కూరపసుపు ,,	60 0 0	65 0 0
మిరపకాయలు (గుంటూరువి) బా 1-కి	98 0 0	112 0 0
ధనియాలు ,, బా 1-కి	28 0 0	42 0 0
గుంటూరుపొగాకు నీలిరంగు మణుగు 1-కి రు 40		45
బెల్లము బా 1-కి	రు 28 0 0	49 0 0
అనాకాపల్లె బస్తా 1-కి	,, 23 15 0	24 2 0
చింతపండు బా 1-కి	,, 28 0 0	38 0 0
5. ఇనుము		
కట్టాణము బా 1-కి	,, 80 0 0	81 0 0
రేకు	,, 24 0 0	80 0 0
తగరము	,, 24 0 0	80 0 0
6. నూలు		
నెం 20 నెన్ని బిహారంగుల్	రు	7 12 0
నెం 6 ,, కలాతి	,,	4 9 0
నెం 24 ,, ,,	,,	5 10 0
నెం 40 రామ్కో 10 తా	,,	10 0 0
నెం 20½ రెట్టి	,,	6 14 0
నెం 60 రాణి	,,	8 14 0
నెం 4 చెన్ని బట్ట	,,	4 6 0
44 కాండో	,,	5 2 8
7. లోహములు		
రాగి 100 తులా 1-కి	రు 80 8 0	రు 82 0 0
బంగారు తులం 1-కి	,, 21 13 0	22 0 0
వెండి 1-కి		18 6 6
స్టర్లింగ్ బా 1-కి	,, 245 0 0	247-0-0
రాగి బా 1-కి	,, 829 0-0	861-0-0
8. రంగులు		
అతి మేలు కృత్రిమమైన అలిజరయిను సింహపుమార్కు		
పింపా 1-కి గ్రేము 200 కి	రు 47 0 0	
,, నీలిరంగు 1 ఔ		1 10 0
,, 14 రకములు		1 10 6
,, 28 రకములు		1 9 0
,, 56 రకములు		1 8 6
,, 1 అందరు		1 8 0
కర్పూరముసాంబ్రాణి లేక్ ఆనా (ఒక్కొక్కటి)		3 4 0
కాంగో 3 ఔ		1 0 0
ఔను 4		1 2 0

అసెంబ్లీ సభాధ్యక్షుని సర్వపక్షసమవర్తి

(నిన్నటి తరువాయి)

ఒకవేళ యీ నూతనపరిస్థితులవల్ల నేను యీ అధ్యక్ష పదవిని సర్వస్వతంత్రుడనై నిష్పక్షపాతబుద్ధితో నిర్వహించుట కసంభవ మేర్పడినట్లు నాకు తోచినయెడల తక్షణమే యీ ఉద్యోగమునుండి నేను అదృశ్యుడ నగుదును. శాసనసభయొక్క నాయకత్వ నిష్పక్షపాతబుద్ధియందున, స్వతంత్రభావమునందును ప్రజల విశ్వాస ముండుటవల్లనే నేనీ అధికారమును కలిగియున్నాను. కనుక ఆరెండు ప్రభావములకు గాపులైన విధానమునకు భంగకర మేర్పడిన సంఘటనములో నేను నిలువబడి నిర్వహించుట తగదు.

ప్రత్యేకించి యొక రాజకీయపక్షమువారు యీదేశమందలి శాసనసభలో యీసభాధ్యక్షుడు ప్రవర్తించుచుండుట నిజమే. కాని, ఎన్నడు యీ భారతదేశమునకు సంబంధించిన ప్రత్యేక విశిష్ట పరిస్థితులవల్ల నీదేశమునందు నిజాయితీతో పనిచేయు అసెంబ్లీ అధ్యక్షపదవికి ప్రజానాయకుడొకరు స్వతంత్రస్థితిలోనికి నేను రావలసిన యవసరమును సంభవించునను కలుగవచ్చును. ఇట్టిసందర్భ మిదివర కొకమారు తటస్థించెను. శైమను కమిషను బహిష్కరణమును గూర్చి శాసనసభ ప్రభుత్వమునకు ప్రకటించిన అభిప్రాయమునకు దేశములోని అత్యధికసంఖ్యాకులగు నాయకులు సమర్థించి నాకు సలహాపంపిన యప్పుడు, నేను నీఅధ్యక్షపదవికి రాజీనామా నొసంగుటయే మంచిదని గట్టిగా ఆలోచించినాడను. కైమను సంఘ బహిష్కరణప్రచారమునందు గట్టిగా పాల్గొనుటకై రాజీనామా నొసగవలెనని తలంచితిని. కాని, నా అధ్యక్షపదవిలో నేనుండుటవల్లనే దేశమునకు సేవచేయగలుగుదుననియు అట్లాచేయుటయే క్షమ కాదనియు నాకు హితము ఉపదేశింపబడెను. ఆ హితోపదేశమును నేను అంగీకరించి పత్రికలలో వెనువెంటనే నా అభిప్రాయము ప్రకటించితిని. ఈ సభలోని సభ్యుల పరిశీలనార్థము ఆనాడు నేను ప్రకటించిన ప్రకటన నిచట నిదేశించుచున్నాను.

కొన్ని గాక, దేశములోని రాజకీయపక్ష గుంపులు సమర్థించినగాక, అతి ప్రధానవిషయములలో నాకును ఇండియా గవర్నమెంటువారికిని కలిగిన భేదభావములవల్ల పదవియందు నేను వుండుటకు రాజీనామిచ్చుటకై సంసిద్ధుడనైతిని. కాని, ఇట్టి సందర్భములలో ప్రతిపక్షాయకుడను నన్ను యీ పదవికి రాజీనామా చేయవలసిన ఆవశ్యకత యేర్పడినచో నాయందు గౌరవ విశ్వాసములతో మెలగుచుండినంత కాలము నేనీపదవి నిర్వహించుటయే ధర్మమని, పక్షములోని ఒక పార్టీ వారికి నాయొక్క అసమ్మతమునగా నన్నుగూర్చిన విశ్వాసరాహిత్య తీర్మానమును పదవు పార్టీవారు సభలో ప్రతిపాదించవచ్చుననియు, నేను రాజీనామా చేయవలసి వచ్చుననియు నాకు హితోపదేశము అట్టి సందర్భములందు చేయబడెను.

విజయముకొరకు లో చెప్పిదను. ఇటీవలలో ఢిల్లీ సంపర్కములందు తటస్థించిన విషమపరిస్థితులను యిచ్చిన ప్రభువుగారు స్వయముగా వెంటనే శ్లోకము తెలియజేసికొని పరిష్కరించి యుండనియెడల నేను యింతకాలము యీ అధ్యక్షపదవిని నాక్రమించి యుండుట సాధ్యపడియుండెడికాదు.

వైస్రాయిగారు ఘటించిన చేసిన ప్రకటనవల్లను, లాహోరు కాంగ్రెసువారు చేసిన తీర్మానమువల్లను, దేశములో యేర్పడిన నూతన పరిస్థితులనన్నిటిని నేను శ్రద్ధగా ఆలోచించితిని. ఈ సందర్భములో యీ అధ్యక్షపదవియందు నేనుండుటవల్ల దేశసేవార్థము నే నెక్కువ సేవచేయగలుగుదుననియు, ఉద్యమము నకింకను నేను నుపకరించెదననియు విశ్వసించేకొంటిని. కాంగ్రెసు పక్షాధ్యక్షుడు మాత్రమను సంపూర్ణ స్వాతంత్ర్యమునకు సాధ్యమగు అనుకూలాభిప్రాయము నొసంగి పాటించి సమర్థించు చున్నాను. ఇంకను అదియును సమర్థించుచున్నాను. కాని బ్రిటిషు వారును ఇండియాయందు సమాధానపడుట యనుగాను ప్రతిబంధక నిషేధము లేవియు లేని సంపూర్ణాధినివేశ స్వాతంత్ర్యమును భారతదేశమునకు ప్రసాదించుటకు బ్రిటిషువారు అంగీకరించవలయును. అట్టి స్వాతంత్ర్యమును అమలుపరచుటకై అవలంబించవలసిన మార్గములను గూర్చి ఆలోచించుటకై రెండు దేశముల నాయకులును సమావేశము కావలయును. ఇట్టి సమాధాన ప్రయత్నములకు గాను చేసిన కాంతి సహాయమును గల అనుకూల సందర్భమును క్రమేణ తొలగిపోవును. ఈ విషయమునై మనదేశములోనివా రందరును అహోదించునట్లు చేయుటకై నాకు

లభించిన యవకాశములను నేను వేళాకోళము చేయను, ఈ అధికార పదవిలో నే నుండిన గత 4 సంవత్సరములందును యీ విషయమై ప్రభుత్వాధికారుల మనస్సుల నాటుకొనునటుల చేయుచుంటిని వైస్రాయిగారి అభిప్రాయమును నేను కోరినంత మేరకు లభింపలేదు. కాని స్థితిగతులను సామాన్యముగా విలోకించినయెడల, యీ దుష్కర సందర్భములలో శాంతి సంస్థాపనకై వైస్రాయిగారు నిష్కపటబుద్ధితో సత్సంకల్పముతో ప్రయత్నము చేయుటవల్లనే ఇంతవరకు సాధ్యపడినదని నేను అంగీకరించక తప్పదు ఈ వైస్రాయిగారి ప్రకటన కాంగ్రెసువారికి అసంతృప్తికరమై సమాటనిజము. కాంగ్రెసు సభయొక్క ప్రజాబలమును అల్పాభిప్రాయముగా భావించుట పొరపాటు, నాబుద్ధికి తోచినరీతిని నేను ఇరుపక్షములవారికి మైత్రి కలిగి చేకూర్పుటకై యత్నించితిని. కాని, నేను విఫలుడనైతినని ఒప్పుకొనుచున్నాను. అయినప్పటికిని, ఈ ధయ్యమంత రాత్రికాలము గడచినకొలది మంచిదినముల్లన్ని పార్టీలవారికిని సమానాంగీకారముగు పద్ధతి నొకటి నిర్ణయించుట దుస్సాధ్యముకాబోదు. అట్టి ప్రయత్నముల కిప్పుడైనను కాలము మించిపోలేదు.

కాబట్టి ఇట్టిసందర్భములందు ఇట్టి యభిప్రాయములు కలవాడనై యీ సభాధ్యక్షపదవియందే యథావిధిగా నుండి మీ శాసనసభవారికిని, దేశమునకును ప్రస్తుతము నా యోపినంతవరకు సేవచేయ నిశ్చయించుకొంటిని. (శ్రీ ప్రె.)

కావలెను

పశ్చిమగోదావరిజిల్లా, ఏలూరుతాలూకాబోర్డు పరిధిలోనున్న యీదిగువ నుదహరింపబడిన రూరల్ డిస్పెన్సరీలలో పనిచేయుటకు నెలం 1కి 30-0-0 లు జీతముగల ముగ్గురు మంత్రసానులు కావలెను. నిండు యోగ్యతలు కలవారు మాత్రమే దరఖాస్తులు చేయవలెను. గవర్నమెంటువారు మంత్రసానులకు ఏర్పాటుచేసిన కోర్సుగూడా చదివి పరీక్షలో నిన్నపుచూపిన వస్తుల యీయబడును. దరఖాస్తులో వారి వారి యోగ్యతలు, వారికి యిదివరలోనున్న అనుభవము, వయస్సు, కులము మొదలైనవి వివరముగా తెలుపవలెను. దరఖాస్తులు ది 31-1-30 తేదీ సాయంకాలములోపుగా యీదిగువ చిరునామాకు చేరవలెను.

1 పూళ్ల
2 గుండుగొలను
3 ధర్మాజీగూడెం

బందా వెంకన్నపంతులు.
ప్రెసిడెంటు,
ఏలూరు తాలూకాబోర్డు.

నోటీసు

బెజవాడ గాంధీనగరములో నివేశనస్థలములు

ట్రస్టుబోర్డు ట్రస్టీలవారికి చెందిన పూర్వవునందున్న నివేశనస్థలము షుమారు 8-0 లు మరియు 50 గజములు చొప్పున ఫిక్సుడు లాట్లుగా ది 20-1-30 తేదీనుండి ప్రతిదినం ఉదయం 7 ఘంటలనుండి 11 ఘంటలవరకు, సాయంత్రము 4 ఘంటలనుండి ఘంటలవరకు పూర్వవత్తుగా వేలం వేయబడును.

ముఖ్యగమనింపు:—ఇంకను వివరములు తెలిసికొనగోరువారు, కేసరావజ్ఝల కృష్ణమూర్తిగారు, ప్లానుబాయకు బెజవాడ వద్ద తెలిసికొనవచ్చును.

పుదూర్లు ట్రస్టీలు, మూజ ది రు.

అంగర లక్ష్మీపతిరావు,
పెర్సనల్ అసిస్టెంటు.

వేదము వేంకటరాయశాస్త్రిగారి గ్రంథములు

మేఘసందేశము వ్యాఖ్యతో	రు. 2-8-0
అమరుకశతకము వ్యాఖ్యతో	,, 8-0-0
శృంగారనైషధము ,, ,,	,, 6-0-0
ప్రతాపరుద్రీయనాటకము	,, 1-4-0
నాగానందనాటకము	,, 1-0-0
కావ్యాలంకారమాలాముకి 9 పల్లవములు	,, 1-0-0
కథాసరిత్సాగరము 8 వాల్యూములు	,, 6-0-0

కావలసినవారు: వేంకటరాయశాస్త్రి. 4 వల్లి కేశ్వరవీధి. జి, టి. మద్రాసు. అని వ్రాయవలెను.

పల్లెటూరు గ్రంథమండలి, రాజమండ్రి

అద్వితీయములగు లౌకిక గ్రంథములు వెలువడుచుండును. సంవత్సర చందా పోస్టేజితో సహా 2-8-0 ఇదివరలో వెలువడిన విరాటపర్వ సంపుటము. 0-10-0 మహారాణి ఝాన్సీలక్ష్మీబాయి .అ. 10 మేజిని జీవితము అ. 10 ఇతర పుస్తకములు కూడ కలవు. కేటలాగు కోరినవారికి పంపబడును.

112-1 ముదిగంటి జగ్గన్నశాస్త్రి.

చెన్నపురి కార్పొరేషను

పరిపాలనా నివేదికపై చర్చ

20-వ తేది . . . చెన్నపురి కార్పొరేషను కౌన్సిలు సాధారణ సభలో 1928 29 సం॥ పరిపాలనా నివేదిక చర్చింపబడెను

శ్రీయుత పి రంగనాథం శెట్టిగారు మాట్లాడుచు, ఆరోగ్యశాఖా పరిశీలనము ప్రజలయొక్క తోడ్పాటు మీదను ఆధారపడియుండునని, 1928 సంవత్సరమున నగరమందు మాత్రమే గాక, యావత్తు రాష్ట్రమందును గూడ అనారోగ్యము ప్రబలియుండెననియు, అందుచే ఆరోగ్యశాఖవారి మీదనే యావత్తు నిందను మోపుట పాడిగాదనియు, నుడివిరి

శ్రీయుత సి మునిస్వామి నాయుడుగారు మాట్లాడుచు ఇంజనీరు మీద కార్పొరేషనుయొక్క అన్ని శాఖలందునుగూడ పరిపాలనము సంతృప్తికరముగా నున్నదనియు కాని విద్యాశాఖ విషయమున మాత్రము, ఎడ్యుకేషను ఆఫీసరుగారి పరిపాలనము సంతృప్తికరముగా లేదనియు నుడివిరి

శ్రీయుత కె వెంకటస్వామి నాయుడుగారు మాట్లాడుచు ముద్రణశాఖ క్రింద అత్యధికముగా ద్రవ్యము వ్యయపరుపబడుచున్నదనియు, తను స్వంత ముద్రణాలయమొకటి తెరవబడుట లాభకరమనియు, 1928 సంవత్సరమున ప్రజారోగ్యమును కాపాడుటకు కార్పొరేషను అధికారుల ప్రయత్నములు . . . [illegible]

శ్రీయుత . . . [illegible]

శ్రీయుత . . . మాట్లాడుచు, . . . [illegible]

పిమ్మట కొన్ని తీర్మానములు చర్చింపబడెను

నగరములో ఆరోగ్య ప్రచారము

ప్రతి డివిజనులోను ఆరోగ్యప్రదర్శనములు కరపత్రములు పంచిపెట్టబడుట ఆరోగ్య నియమములను వివరించుట మున్నగు మార్గములచే ఆరోగ్యప్రచారము గావించుటకు కార్పొరేషనువారు . . . [illegible] శ్రీయుత . . . గారిచే ప్రతిపాదింపబడి, ఏకగ్రీవముగా ఆమోదింపబడెను

నీటిసప్లయి అభివృద్ధి

. . . [illegible] శ్రీయుత . . . గారిచే ప్రతిపాదింపబడి . . . ఆమోదింపబడెను

మరియొక తీర్మానము, నగరముయొక్క ఆరోగ్యము . . . [illegible] . . . శ్రీయుత . . . గారిచే ప్రతిపాదింపబడి ఏకగ్రీవముగా ఆమోదింపబడెను

అక్కౌంట్సుకమిటీ నియామకము

ప్రతి సంవత్సరపు లెక్కలను తనిఖీ చేయుటకును . . . [illegible] . . . శ్రీయుత . . . శెట్టిగారిచే ప్రతిపాదింపబడి ఏకగ్రీవముగా ఆమోదింపబడెను

గూడెములను కొనుచేయుట

నగరములందలి గూడెముల . . . 5 లక్షల రూపాయల . . . [illegible] . . . శ్రీయుత . . . గారిచే ప్రతిపాదింపబడి ఏకగ్రీవముగా ఆమోదింపబడెను

యింతటితో సభ ముగిసెను

శ్రీశైలయాత్ర

పెద్దచెరువు సత్రము

శ్రీశైల మల్లికార్జున క్షేత్రము . . . [illegible] . . . పెద్దచెరువు సత్రమునందు . . . అన్నదానము . . . [illegible] . . . ధర్మాత్ములు . . . పంపుటకు కోరుచున్నాము

గాడేపల్లి - అప్పయ్యశాస్త్రి,
. . . కృష్ణా జిల్లా

చెన్నపురి శాసనసభ

జిల్లా మునిసిపాలిటీల చట్టముపై చర్చ

(మా స్వంత విలేఖరుని నుండి)

ప్రత్యేకనియోజకవర్గములగురించి చర్చ

జనవరి 22 — చెన్నపురి శాసనసభ ఈ దినము 11 గంటలకు తిరిగి సమావేశమైనపుడు సభ చాల పలుచగనుండెను. కాంగ్రెసుపక్షసభ్యులు లేకపోవుటవలన ఖాళీలతో బాటు ప్రతికూలపక్షముల స్థానములందును ప్రభుత్వపక్షముల స్థానములందును గూడ కొలదిమంది సభ్యులు మాత్రమే హాజరగుటచే ప్రశ్నోత్తరముల సమయము చాల నిరుత్సాహకరముగ నుండెను.

ప్రశ్నోత్తరముల ననంతరము జిల్లామునిసిపాలిటీల శాసన సవరణ చట్టముపై చర్చ సాగింపబడెను.

అధ్యక్షునకుగాని ఉపాధ్యక్షునకుగాని [illegible] [illegible] పరిపాలనాధికారము [illegible] ప్రధానమంత్రిగారొక సవరణ నుపపాదించిరి.

పి. రంగనాథ మొదలియారుగారు సవరణ [illegible].

సర్ ఎ. పి. పాత్రోగారు సవరణ నెదుర్చుచు, స్థానిక స్వపరిపాలన సూత్రములకిది [illegible], అధ్యక్షునకుగాని, ఉపాధ్యక్షునకుగాని లేనపుడు, పరిపాలనాధికారము వారిలో యొక సభ్యుని [illegible] గాని అధికారుల [illegible] నుండి [illegible] నుడివిరి.

బి. మునిస్వామి నాయుడుగారు సవరణ నెదుర్చుచు స్థానిక స్వపరిపాలనా [illegible], అధికారుల [illegible] [illegible] నుడివిరి.

అబ్దుల్ రహాను, పి. శివరావుగార్లు సవరణ నెదిర్చిరి.

సవరణ యుపసంహరించుకొనబడెను.

పిమ్మట 10 నుండి [illegible] గల క్లాజులు [illegible] అంగీకరింపబడెను.

కలెక్టరు అధికారము

మునిసిపలు కౌన్సిలువారు గావించిన తీర్మానముల సందర్భమున కలెక్టరునకును స్థానిక ప్రభుత్వము వారికిని గల అధికారములు 39 వ క్లాజునందు నిర్వచింపబడెను. కౌన్సిలువారు గావించిన తీర్మానమునుగాని, ఇచ్చిన ఉత్తర్వునుగాని, నోటీసునుగాని, ఆ తీర్మానమును గాని తాత్కాలికముగ రద్దు చేసినంతనే ప్రభుత్వమువారికి తెలుపుటకు కలెక్టరుకు అధికారము గలదు. ప్రభుత్వమువారు దీనిని విచారణచేసి అవసరమగు ఉత్తర్వుల గావించవలెను అని మరియొక క్రొత్తనిబంధనను చేర్చవలసినదని ఆర్యస్వామి ఉడయారుగారు ప్రతిపాదించిరి.

సవరణలో "నోటీసు" అనుపదమును తొలగింపవలెనని ప్రధానమంత్రిగా రుపపాదింపగా, నంగీకరింపబడెను.

పి. శివరావుగారు సవరణ నెదుర్చుచు పురపాలక సంఘమువారు చాల జాగ్రత్తగ నాలోచించి గావించిన తీర్మానములను "సస్పెండు" చేయుటకు కలెక్టరునకధికారమొసగుట చాల ఆక్షేపణీయమనియు, పురపాలకసంఘముల కవమానకరమనియు నుడివిరి.

జె. ఎ. సాల్డానాగారు సవరణ నెదిర్చిరి.

ఎస్. కుమారస్వామిరెడ్డిగారు సవరణను బలపరచిరి.

పి. రామునిమీనను గారు సవరణ నెదుర్చుచు, ఈ సంఘమువారు చాల జాగ్రత్తగ నాలోచించిరి, ఇట్టి నిబంధనను తొలగించి రనియు, అందుచె సవరణ నంగీకరింపరాదనియు నుడివిరి. పురపాలక సంఘమువారు సమగ్రముగ చర్చించి కావించిన తీర్మానములను, కలెక్టరు సస్పెండు చేయుట కధికార మొసగుట చాల ప్రమాదకరమని నుడివిరి. స్వరాజ్య పక్ష సభ్యులీ సభలో లేకపోవుటచే నీ యవకాశమును జూచి ప్రభుత్వమువా రిట్టి సవరణము నంగీకరింపవచ్చును కాని అందువలన స్థానిక స్వపరిపాలనాభివృద్ధికి తీరని నష్టము కలిగించినవారగుదురని రాముని మీననుగారు నుడివిరి.

బి. మునిస్వామి నాయుడుగారు సవరణ నెదిర్చిరి. కాని ప్రభుత్వమువారు కలెక్టరు అధికారముగురించి అంతపట్టుదలతో నున్నయెడల 39 వ సెక్షనందలి క్లాజు (సి) యందు నుదాహరింపబడిన సందర్భములయందు మాత్రము, పురపాలక సంఘ నిర్ణయముల "సస్పెండు" చేయుట కధికారమొసగవచ్చును "ఆ నష్టములకు ప్రాణముకకుగాని ఆరోగ్యమునకుగాని నష్టము కలిగించునదిగాని, కొట్లాటకు దారితీయునదిగాని భావించినయెడల" అట్టి నిర్ణయములను, [illegible] [illegible] (సి) క్లాజునందు గలదు. మునిస్వామినాయుడుగా రదేయర్థము వచ్చు సవరణ నుపపాదించిరి.

ప్రధానమంత్రిగారి సవరణ నంగీకరించిరి.

జె. ఎ. సాల్డానా, నాగప్పగౌడు, ఎ. రంగనాథ మొదలియారుగార్లు సవరణ నెదిర్చిరి. అల్లరులుగాని, ప్రాణాపాయముగాని గలుగునని తెలిసినపుడు మెజస్ట్రేటులు తగుచర్యలు దీసుకొనుటకు సాధారణ చట్టములందే అధికారముగలదనియు నిట్టి క్లాజు అనవసరమనియు నుడివిరి.

సింగంపట్టి జమీందారు, థామస్ గార్లు సవరణము బలపరచిరి.

పి. రామునిమీననుగారు రెండు సవరణలును చాలఅరిష్టదాయకములని నుడివిరి, కాని స్వరాజ్యపక్షమువారు సభలో లేకపోవుటచే, ప్రభుత్వమువారు అధిక సంఖ్యాకులుమూచే చాల అరిష్టదాయకమగు తమసవరణను నెగ్గించుకొనువట్లుగన్పించుచున్నది. ఇందు రెండు సవరణలోను తక్కువ అరిష్టదాయకమగు మునిస్వామి నాయుడుగారిసవరణను ఆమోదించుట ఉచితము అని రాముని మీననుగారు నుడివిరి.

వోటునకు పెట్టగా మునిస్వామి నాయుడుగారి సవరణ [illegible] సవరింపబడినరీతిని 39 వ క్లాజు అంగీకరింపబడెను.

ప్రత్యేక సాంఘికనియోజక వర్గములు

43 వ సెక్షనునందు, నియోజక వర్గముల స్వరూపము నిర్వచింపబడె. నియోజకవర్గములయందు వర్ణ, మత, స్త్రీపురుష భేదముండరాదనియు నియోజక వర్గములు మిశ్రమముగ నుండవలెననియు ఉపసంఘమువారు సిఫార్సు చేసిరి. 7 వ సెక్షను నందదాహరింపబడినవారికి స్త్రీలు, ఆ-ఆంధ్రులు కాక ఆదిద్రావిడులు, యూరపియనులు, ఆంగ్లో ఇండియనులు, మహమ్మదీయులు భారత క్రైస్తవులు) ప్రత్యేక నియోజకవర్గము లుండవలెనని మాదిరియొక [illegible] గారు సవరణ నుపపాదించిరి. ఎస్. శివరాజుగారు సవరణను బలపరచిరి.

థామస్ గారు సవరణను బలపరచుచు, అల్పసంఖ్యాకసంఘములకు, ఇట్టిసవరణ ననుసరించుటవలన పృష్టికి కృతజ్ఞులుగ నుందురు అని నుడివిరి.

సాల్డానాగారు (భారత క్రైస్తవుడు) — అది యేమాత్రము సరిగాదు.

థామస్ గారు ఇంకను మాటలాడుచు, సెలెక్టు కమిటీవారు ఎసరించి నిర్ణయించిన బిల్లు ప్రకారము, ఏసంఘము వారైనను, ఒకే, ఒకానొక సంఘమునకు ప్రత్యేకింపబడిన స్థానములకు నిలువవచ్చునని నుడివిరి.

అధ్య — అట్టి అర్థము వచ్చు నిబంధన, చట్టమునందెచ్చట గలదో చూపించెదరా?

థామస్ గారు — (చాల సేపు చట్టములోని పుటలను త్రిప్పిరిగాని, అట్టి నిబంధనను చూపంపలేక పోయిరి)

అధ్య — మీరు వాదించిన అర్థమువచ్చు నిబంధన ఈ చట్టమునందెచ్చటను లేదని నేను రూఢిగ చెప్పగలను.

థామసుగారు — ఏ సంఘమునకుగాని ప్రత్యేకింపబడిన స్థానముల కాసంఘమునకు చెందినవారే నిలువవలెనని స్పష్టముగ లేదు.

అధ్య — ఆ విషయము స్పష్టముగనే యున్నది. అయినను, ఆ విషయమున అభ్యంతరము జెప్పరలు అభిప్రాయమును దెలిసికొనెదను. ప్రత్యేక స్థానములకు, ఆయా సంఘములకు సంబంధించినవారే నిలువవచ్చునను భావముతో చర్చసాగింపగోరెదను.

థామస్ గారు — ప్రస్తుత నిబంధనల ప్రకారము, తమసంఘమువారికి ఏమాత్రమను అంగీకారముగాని వ్యక్తులు, ఇతర సంఘముల వోటరు సంఖ్యాప్రాబల్యముచే నెన్నుకొనబడవచ్చును.

రాముని మీననుగారు— అనగా, స్థానిక సంస్థలలోని సభ్యులు తమ స్వంత సంఘాభిమానులుగనే యుండవలెను గాని జాతీయభావము గలవారుగ నుండరాదని మీ యభిప్రాయమన్నమాట (నవ్వు)

డా. సుబ్బరాయనుగారు ప్రధానమంత్రి సవరణను గురించి మాటలాడుచు, స్థానిక సంఘములయందు ఏ విధమగు సాంఘిక ప్రాతినిధ్యము నుండరాదని తన వ్యక్తిగత అభిప్రాయమని నుడివిరి. కాని ప్రజలలో చాలమంది, తమ స్వయంపాలనలకు చాల పట్టుదల గన్పరచుచుందు రనువిషయము మరువరాదు. అయినను, ఇట్టి సాంఘిక ప్రత్యేకాభిమానము కొంతవరకు తగ్గించి "సంయుక్త నియోజకవర్గములు ప్రత్యేకసంఘములకు సభ్యత్వ స్థానముల ప్రత్యేకించు పద్ధతిని అవలంబించి, ఎటుల పనిచేయునో జూడవలెనని అల్ప సంఖ్యాక సంఘములవారిని నేను వేడుకొనుచున్నాను. స్వప్రముఖ స్థానికవిషయములయందైనను సాంఘికవిభేదముల మరచి మనమందరమొకరాతివారము, ఒక దేశీయులము అను భావమును అలవరచుకొనక పోయినయెడల, భారతదేశమునకు విముక్తి యుండబోదు. ప్రత్యేకనియోజకవర్గముల నవలంబించినయెడల శేకమువంటెను. పరస్పర ద్వేషపూరితములగు అనేక క్రొత్తసమస్యల నుత్పాదించువారమగుదుము.

నిమ్నజాతులవారు ప్రత్యేక నియోజకవర్గముల గోరరాదు. ఆదివారికవర్ణదాయకము వారుగూడ ఇతర వర్ణముల వారితో సరిసమానస్థితివచ్చు కలసి మెలసి యుండగోరు వారలవారు సంయుక్త నియోజకవర్గముల గోరవలెను. సంయుక్త నియోజక వర్గములు వారి అభివృద్ధిని చాల శీఘ్రతరముగ సాధింపగలవు. అటులగాక, ప్రత్యేకనియోజకవర్గముల గోరుచు, మారముగ నుండగోరుదురేని, వారి ప్రస్తుత దుస్థితిని తొలగించుకొనుట చాల కష్టసాధ్యమగును.

ప్రధానమంత్రిగారు ముగించుచు, తాము ప్రత్యేకసంఘముల వారమనియు, తమ ప్రయోజనములను, ఇతరుల ప్రయోజనములను పరస్పరవిరుద్ధమైనవని భావింపరాదనియు, క్రైస్తవులను యూరపియనులను సోదరించి తాముగూడ భారతీయులమను భావము నలవరచుకొనవలెనని వారిని గోరిరి.

శివరాజుగారు సవరణను బలపరచిరి.

ఆర్యస్వామి ఉడయారుగారు (క్రైస్తవు) సవరణ నెదిర్చుచు, సెలెక్టు కమిటీవారు అల్పసంఖ్యాకులయెడల చాల ఉదారభావముతో ప్రవర్తించిరని అభినందించిరి. సభ అల్పసంఖ్యాకసంఘములవారు, తమకు ప్రత్యేకింపబడిన స్థానములకేగాక, మిగిలిన స్థానములకుగూడ పోటీచేయు హక్కున్నది. సెలెక్టుకమిటీవారొసగిరి. ఇంతకంటె ఉదారముగ ప్రవర్తించియుండజాలరు. సంయుక్త నియోజకవర్గము లున్నయెడల అల్పసంఖ్యాక సంఘములకు నష్టమగు వాదము అసత్యము.

ఇంతవరకు నేను రాయుచున్న విషయముల బట్టిచూచిన యెడల హిందువులు అల్పసంఖ్యాక వర్గములయెడల చాల విశాలభావముతో ప్రవర్తించుచున్నారు. అనేక పురపాలక సంఘములయందు హిందూనియోజకవర్గములనుండి మహమ్మదీయులను, క్రైస్తవులను మహమ్మదీయులను ఎట్టి వర్గవిచక్షణయును లేకుండ ఎన్నుకొనబడుచున్నారు. హిందువులయందు ఇతర సంఘముల అభ్యర్థులయెడల ద్వేషభావమేమాత్రము గనుపింపదు. ఇంతియగాక ప్రత్యేక సాంఘిక ప్రాతినిధ్య సిద్ధాంతము క్రిందకంటె, సంయుక్త నియోజక వర్గపద్ధతిక్రిందను అల్ప సంఖ్యాకుల కెక్కువ ప్రాతినిధ్యము వచ్చును. హిందువులు ఎన్నికలలో మత, సాంఘిక భావములకు మనస్సునందు తావొసగువారుగారు. లేనియెడల అత్యధిక సంఖ్యాకులు హిందూ సభ్యులుగల సంఘములందు, అల్పసంఖ్యాక ప్రతినిధులు చాల గౌరవనీయములగు పదవులందుండుట అసంభవమయ్యెడిది. మంచి ప్రవర్తన గన్పించినను హిందువులు గౌరవించెదరు. ప్రత్యేక నియోజకవర్గముల గోరుట అల్పసంఖ్యాక వర్గములకు అత్మవినాశకరమగును అని ఆర్యస్వామి ఉడయారుగారు నుడివిరి.

హమ్మాదుగారు సవరణను బలపరచిరి.

పి. శివరావుగారు సవరణ నెదుర్చుచు, కొన్ని స్థానములను ప్రత్యేకించు పద్ధతియను సాంఘిక ప్రత్యేకభావము నంగీకరించుట అరిష్టదాయకమని తన యభిప్రాయమనియు, అట్టి స్థితిలో ప్రత్యేక నియోజకవర్గము లుండవలెనను అభిప్రాయము నేమాత్రమును అంగీకరింపరాదని నుడివిరి.

సభవారందరు ఫలహారములకు లేచిరి.

ప్రత్యేక ప్రాతినిధ్య ముండవలయునను సి. వి. వుడ్ గారి సవరణపై వోట్లు పుచ్చుకొబడెను. అనుకూలముగ 23 మంది ప్రతికూలముగ 52 మంది సమ్మతుల నిచ్చిరి. ప్రభుత్వమువారు సవరణకు ప్రతికూలముగ సమ్మతుల నొసంగిరి. సవరణ వీగిపోయెను.

చెన్నపురి శాసనసభ

జిల్లా మ్యునిసిపాలిటీల సవరణబిల్లు

ప్రత్యేకనియోజకవర్గముల సవరణ
ఓడింపబడుట

ప్రత్యేక నియోజకవర్గములు జాతీయతకు భంగకరమని గౌ॥ ప్రధానమంత్రిగారు వాదించుట

చెన్నపురి శాసనసభవారు నిన్న టిమధ్యాహ్నము ఉపాహారానంతరము సమావేశమై జిల్లా మ్యునిసిపాలిటీల సవరణబిల్లుపై చర్చను ప్రారంభించిరి.

"స్త్రీలకును, కతిపయ స్వల్పసంఖ్యాకుల సంఘములకును మ్యునిసిపాలిటీలయందు ప్రత్యేక నియోజకవర్గముల నేర్పరుపవలయునని యూరోపియను సంఘ ప్రతినిధియగు సి యి వుడ్ గారు ఉపపాదించిన సవరణను ఎఫ్.యి. జేమ్సుగారు బలపరచుచు ఏ యెన్నికవిధానమైనను ఏ సంఘమువారికైనను ఇష్టములేని యెడల అట్టివిధానము నా సంఘమువారిపై బలవంతముగ రుద్దింపరాదనియు, దేశమందలి యథార్థ పరిస్థితుల ననుసరించి వానిని ప్రక్కకు బెట్టుటకొన ప్రయత్నింపవలెననియు, మహమ్మదీయులు, ఆంగ్లోహైందవులు, యూరోపియనులు, భారతక్రైస్తవులు లాదిగాగల అల్పసంఖ్యాకుల సంఘములవారికి సంయుక్త నియోజకగణములలో చేరుటకు సంసిద్ధులై యుండలేదనియు, స్వల్పసంఖ్యాకుల సంఘములవారి సంపూర్ణ సహకారము లేనిచో ఏవిధానమైనను నిపుణముగను, జయప్రదముగను నిర్వహింపబడజాల దనియు పల్కిరి.

శ్రీ వి ఐ. మునిసామిపిళ్లెగారు సవరణను బలపరచుచు నిమ్నజాతులకు ప్రత్యేక నియోజక వర్గముల నొసంగనిచో వారి యభివృద్ధికి చాలాభంగము కలుగుననియు, నిమ్నజాతులు రాజకీయముగను, ఆర్థికముగను, సాంఘికముగను చాలాహీన స్థితియందున్నారనియు, సామాన్యనియోజకవర్గములందు పోటీ చేయవలసి వచ్చినచో నిమ్నజాతి ప్రతినిధులు ఎన్నుకొనబడుట కవకాశముండజాలదనియు, ఈరాష్ట్రమునందు బ్రాహ్మణేతర సంఘము మొదలైన సంఘములకు ప్రత్యేక నియోజకవర్గములవలన మంచియభివృద్ధి కలిగెననియు, కావున నిమ్నసంఘములవారు ఇతరసంఘములవలె తగినంత యభివృద్ధి చెందునంతవరకు పదిసంవత్సరములవరకైనను ఈ ప్రత్యేకనియోజకవర్గము లొసంగవలెనని పల్కిరి. నామినేషనులవలంది సంయుక్త నియోజకవర్గముల కొకసారిగ అంగవేయుట కష్టమనియు అందుచేతనే యీ సవరణను మనస్ఫూర్తిగ ఆమోదించుచున్నామనియు పల్కిరి.

శ్రీ జె ఏ సల్డానాగారు ప్రధానమంత్రిగారియొక్క ధైర్యసాహసములకును, బిల్లుయొక్క ముఖ్యసూత్రములకై వారు గన్పరచిన పట్టుదలకును, వారిని ప్రశంసించుచు, యూరోపియను లీవిషయములో నెట్లు తలంచినను, మహమ్మదీయులును, భారతక్రైస్తవులును ఇట్టి ప్రత్యేకనియోజక గణములను కోరవలసిన యవసరము లేదనియు, ఈదేశమందు సంఘములను బట్టి రాజకీయపక్షము లేర్పడియుండ లేదనియు, అధికసంఖ్యాకుల సంఘములందే వేర్వేరు రాజకీయపక్షము లున్నవనియు ఈ వివిధపక్షములుగాని, అల్పసంఖ్యాకుల సంఘములందలి భిన్నభిన్న పక్షముల తోడ్పాటును పైకొనుట సహజమనియు, పురపాలక సంఘములందు ఏ సంస్కరణముగావించినను ప్రజలందరకును సంబంధించియే యుండునుగాని నూటి కొక్క నిదర్శనమైనను ఒక సంఘమునకు మాత్రమే సంబంధించియుండ జాలదనియు, ప్రధానమంత్రిగారు ఏ విధముగ నామినేషను లనుగాని, ప్రత్యేకనియోజకగణములనుగాని సంపూర్ణముగ తొలగించిన సమంజసముగా నుండెడిదనియు, జాతీయదృష్టితోడను సర్వసంఘ సమభావముతో పనిచేయువారెవరైనను సంయుక్త నియోజకవర్గములచే ఎన్నుకొనబడగలరనియు పల్కిరి.

గౌ॥ ప్రధానమంత్రిగారు మాట్లాడుచు అల్పసంఖ్యాకుల సంఘములవారు ప్రత్యేక నియోజక గణములను వాంఛించెడి పక్షమున సామాన్య సంయుక్త నియోజకగణము లందు వారికి ఓట్లు ఉండజాలవనియు, కాని అల్పసంఖ్యాకుల సంఘముల వారిని అధికసంఖ్యాకుల సంఘములవారు తమతోపాటు అభివృద్ధికి తీసుకరావలెనని యాశించుచున్న ఈ దినములలో పైనా రిటీ సంఘముల వారు తమకు ప్రత్యేక నియోజకగణములను కోరుట యుక్తము గాదనియు, స్థానిక సంఘములందు సాంఘికనియోజకగణము లెంతమాత్రమును కూడదనియు, ఇదివరలో అధికసంఖ్యాకుల సంఘములవారు మైనారిటీ సంఘములవారికి అపకారము చేసి యుండిరని తాము నమ్ముచున్నామనియు, కాని మైనారిటీ సంఘములకే ప్రత్యేకనియోజకవర్గముల నొసంగుటవలన వారికెట్టి లాభమును కలుగకపోవు టయుండ జాతీయతకే యాయముకు భంగకరముగా నుండగలదనియు మైనారిటీసంఘములవారు దీన్ని పట్టుబట్టినచో భారతజాతియొక్క అధఃపతనమునకే కారణభూతమగునని పల్కిరి.

శ్రీ ఏ. రంగనాథ మొదలియారుగారు సవరణను ఆక్షేపించుచు అల్పసంఖ్యాకుల సంఘమువారి నీ సంయుక్తనియోజక వర్గములతో కలుపుటచే నష్టము కంటెను అధికముగా లాభమును బడసెదరనియు, అధికసంఖ్యాకుల ప్రతినిధు లెవరైనను ఎన్నికలలో ఈ యల్పసంఖ్యాకులతోడ్పాటు నాశించి వారి కెక్కువ లాభములు కలుగజేయుటకు ప్రయత్నింతురనియు, వేరువేరు సంఘములుగా విభజింపబడినను, అధిక సంఖ్యాకుల సంఘప్రతినిధులు అల్పసంఖ్యాకుల సంఘములకు అన్యాయము కలుగజేయవని పల్కిరి.

శ్రీ డాక్టరు ముత్తులక్ష్మిరెడ్డిగారు సవరణ నాక్షేపించుచు స్త్రీలు ప్రత్యేకకక్షగా నేర్పడు కోరిక ఎంతమాత్రమును తమకు లేదనియు దేశమునకు ప్రజలకు సంబంధించిన ప్రతి విషయమునందును స్త్రీపురుషులు పరస్పరసహకారము బడసినకేగాని ఏపనిగాని జరుగనేరదనియు, అందుచే స్త్రీలకిట్టి ప్రత్యేకనియోజకవర్గము లనావశ్యకమని పల్కిరి.

దివాన్ బహదూర్ ఆర్. యస్. ఆరోగ్యస్వామిమొదలియారుగారు సవరణ నాక్షేపించుచు మంత్రిగారి నభినందించిరి. ప్రత్యేక నియోజక గణములు అల్పసంఖ్యాకుల సంఘములకు ఎట్టి లాభదాయకములు గాకుండుటయేగాక అనర్థకమును గూడ నగుననియు ప్రత్యేకనియోజకవర్గమువలన తమ కుపకారము కలుగు నని అల్పసంఖ్యాకులు తలంచుట పొరపాటనియు, ఈ శాసనసభయందు భారతక్రైస్తవుల తరఫున 5 గురు ప్రతినిధు లున్నప్పటికిని వా రెట్టిపనిని తమసంఘమునకు చేయజాలరనియు, సభయందున్న ఐదుగురు ప్రతినిధులును సభలో వేర్వేరు రాజకీయపక్షములకు చెందియున్నారనియు, కావున అట్లుగాక సంయుక్త నియోజకగణములతో అల్పసంఖ్యాకులు చేరిన పక్షమున తమవోట్ల నాశించెడి ప్రతిసభ్యునివలనను తమకు లాభమును బడయగోరవచ్చుననియు, ప్రత్యేకనియోజకవర్గములవలన అల్పసంఖ్యాకుల సంఘములవారు చాల బలహీనముగా నుందురని తమ యనుభవమునుబట్టి రుజువు చేయగలమని పల్కిరి.

దేశములో జాతీయభావమును, జాతీయాదర్శములను ప్రోత్సహింపవలె ననిన స్థానిక పురపాలక సంఘములందే ఇట్టి విధానమును ప్రవేశపెట్టవలెననియు పల్కిరి.

ఘోష్ గారు (ఆంగ్లో-హైందవ ప్రతినిధి) సవరణను బలపరచిరి.

అబ్దుల్ రజాక్ సాహెబుగారు — మాట్లాడుచు తాము మొట్టమొదట ఈ సవరణను బలపరచు నుద్దేశముతో నుంటిమనియు, కాని నిదానముగ యోచించిన పిదప తమ యభిప్రాయమును మార్చుకొంటి మనియు పల్కిరి (వినుడు, వినుడు) ఈ సవరణవలన అల్పసంఖ్యాకుల సంఘముల కెట్టి యుపయోగమును నుండజాలదని దృఢముగా నమ్ముచున్నామని పల్కిరి.

శ్రీ వి మునిసామినాయుడుగారు బిల్లును ప్రస్తుతమున్న రీతిగా ఆమోదించుచున్నామని పల్కుచు ప్రత్యేకనియోజక వర్గములవలన మహమ్మదీయ, భారతక్రైస్తవాది అల్పసంఖ్యాకులసంఘముల ప్రతినిధులు ఎక్కుడు మాత్రదేశములందలి వోటరులయొక్క వోట్లపై నాధారపడవలసియుండు ననియు, హిందువులు మొదలయిన అధికసంఖ్యాకులకు స్వల్పముగు ప్రదేశము లందు మాత్రమే పోటీచేయు లాభముండుననియు, కావున అల్పసంఖ్యాకులకు ప్రత్యేకనియోజకవర్గములవలన ఎక్కువ ప్రయోజనమే గాని లాభములేదనియు, పదిసంవత్సరములుగా సాంఘిక దురభిమానపక్షమని విమర్శింపబడిన జస్టిసుపక్ష సిద్ధాంతములనే నేడు జేమ్సుగారు బలపరచుట గాంచుచున్నామని పల్కిరి.

సర్ ఏ పి పాత్రోగారు మాట్లాడుచు ప్రత్యేక సాంఘికాభిమానము జాతీయభావమునకు ప్రతికూలమని తా మంగీకరించెదమనియు, నేడు సర్వవిషయములకు ప్రత్యేకసాంఘిక విధానముల రద్దుచేసి జాతీయమగు సార్వజనిక ప్రాతినిధ్యమును ప్రవేశపెట్టువో తా మందుకు సంసిద్ధులమని యు, కాని ప్రభుత్వమువా రీ బిల్లునందు ప్రత్యేక సాంఘికాభిమానమును పూర్తిగా తొలగించి యుండలేదనియు, స్థానములు ప్రత్యేకించు విధానము స్థానిక సంఘములం దెంతమాత్రమును నిర్వహింపబడజాలదనియు, ప్రత్యేక స్థానముల విధానము ఈ సమస్యకు తగిన పరిష్కార మెంతమాత్రమును గాజాలదనియు, అల్పసంఖ్యాకుల సంఘములవారు తమ కెట్టిది శ్రేయోదాయకమని తలంతురో వారియాశయముల ప్రకారము దానిని సంతృప్తిపరచి, వారి సహకారమును పైకొనినచో జాతీయత నిర్మింపబడజాలదుగాని, అచరణ దుస్సాధ్యములగు కేవల సిద్ధాంతములను ప్రవేశపెట్టరాదనియు, వుడ్ గారి సవరణను ప్రవేశపెట్టుటవలన, గొప్పలాభము కలుగజేసిరనియు పల్కిరి.

శ్రీ సి యి వుడ్ గారు చర్చకు సమాధాన మొసంగినపిదప సవరణ వోటుకుపెట్టబడి వీగిపోయెను. పోలైనవోట్లలో 22 అనుకూలురు 52 ప్రతికూలురు లెక్కింపబడిరి.

వోటరుల పట్టీలు

ప్రతిసంవత్సరము జనవరిమాసాంతములోపల ప్రతి పురపాలకసంఘమువారును వోటుచేయుట కధికారముగల వారి పట్టిని తయారు చేయవలెను.

2 అట్లు తయారుచేయబడిన పట్టి ఎన్నికల అధికారిచే తనిఖీచేయబడి, దానికి ఏవైన సవరణలుండిన వాని పట్టిగూడ పైవిధముగా జాబ్మాసములోగా తయారు జేయబడవలెను అనుసవరణ గౌ॥ ప్రధానమంత్రిగారిచే ఉపపాదింపబడి ఆమోదింపబడెను.

వోటునిచ్చెడి అర్హతలు

ఓటునొసంగు అర్హతలనుగూర్చి బిల్లునందున్న సెక్షనుకు గౌ॥ ప్రధానమంత్రిగారీక్రింది సవరణ నుపపాదించిరి.

48-వ సెక్షనులో ఈ క్రిందిభాగమునుగూడ చేర్చవలెను.

"ఎన్నికజరుగుటకు పూర్వపుసంవత్సర మెవరైనను భారతప్రభుత్వమునకుగాని, స్థానికప్రభుత్వమునకుగాని లేక చెన్నరాజధానియందలి మరేస్థానికాధికారికిగాని పన్ను చెల్లించియున్న పక్షమునను, లేక ప్రభుత్వోద్యోగముచేసి విశ్రాంతినొందినట్టిగాని, పింఛను పొందునట్టిగాని లేక పట్టభద్రులగను, సైన్యమందును పనిచేసినట్టిగాని ప్రజలు (వోటుచేయునధికారము కలిగియుందురు)" అను సవరణను గౌ॥ ప్రధానమంత్రిగా రుపపాదించిరి.

యుక్తవయస్కులందరకు వోటునిచ్చు అధికారము

జె. ఏ సల్డానాగారు సవరణ నాక్షేపించుచు యుక్తవయస్కులకు ప్రజలందరకును వోటింగు అధికార మొసంగబడవలెననియు, భారతీయులలోను విశేషసంఖ్యాకులు నిరక్షరాస్యులనియు, దేశమునందు కలతలు అధికముగా గలవనియు, వోటరుల పట్టీలను తయారుచేయుట కష్టమనెడి సాకులు నెంతమాత్రమును లెక్కపెట్టక, ఈ సార్వజనిక ప్రాతినిధ్యహక్కుల నొసంగవలెననియు, బ్రిటిషువా రీదేశమునకు రాకపూర్వ మీ దేశమందు గ్రామపరిపాలనావిధానము సర్వాంగసౌష్ఠవముగ కలిగియుండెననియు పల్కిరి

శ్రీ యస్ అర్పుదసామి ఉడయారుగారు సవరణను బలపరచుచు పురపాలక సంఘమున కొక సైనాయొనను పన్ను నొసంగనివారు గూడ వోటింగు అధికారము కలిగియుండుట కష్టమనియు, అనేకమంది జనులు నేడొక ప్రదేశమునను రేపు మరొక గ్రామమునందును శాశ్వతముగ నివాసములు లేక తిరుగుచుండు కలరుగావున యుక్తవయస్సువచ్చినవా రందరకును వోటింగు అధికారము నొసంగుటవలన పురపాలక సంఘాధికారులకును ప్రజాపాలనా నిర్వాహకులకును చాలా కష్టములు కలుగుననియు పల్కిరి.

శ్రీ ఆర్. నాగన్న గౌడగారు మాట్లాడుచు ఈ దేశమునందు పేదవార నేకమంది దినమునకే రెండు మూడణాలు సంపాదించు కొనుచుండ ఆస్తికలవారికే ఈ హక్కు నొసంగవలెననుట ఈ దేశపరిస్థితుల కెంతమాత్రము ననుకూలము గాదనియు, లేక యిపుడు యుక్తవయస్కుల కందరకు వోటింగు అధికారము నొసంగు విధానమునకు సంసిద్ధముగా లేదనుట దేశపరిస్థితుల నెంత మాత్రమును సరిగా గుర్తించుట గాదనియు పల్కిరి

శ్రీ ఏ. రంగనాథమొదలియారుగారు సవరణను మాట్లాడుచు ఈ సమస్య చాలా ముఖ్యమైనదనియు, దారిద్ర్యము, భాగ్యవంతము అను భేదముపై వోటింగు అధికారములను నిర్ణయించుట సరియైనపద్ధతి గాదనియు, ఓటివారైనను పురపాలక వ్యవహారములం దెయ్యది శ్రేయోదాయకమో, ఏది అనర్థకరమో తెలియజాలకుండడనియు, మన గ్రామములందు ప్రజలు దీనమన కొకవ్యూహగా మారుచుందురను వాదము నిరుపయోగకరమనియు, ఏలనన బిల్లునందే ఎవరైనను కొంతకాల మాప్రాంతమందు నివాసులుగనుండియుండవలెనను కాలనిర్ణయమునుగూర్చి నిబంధన యున్నదనియు, పన్ను చెల్లించు అర్హతను మాత్రమే వోటింగు అధికారమునకు ఆధారముగా జేయుట న్యాయము గాదనియు, నిమ్నజాతులవారికి నియమములవలన నష్టమేగాని లాభము కలుగదనియు పల్కిరి

అంతట సభవారు నిన్నటికి సభ చాలించిరి.

ఏలూరు

ఏలూరుపురంబున నెంచేసియున్న శ్రీమతభిలాండకోటి బ్రహ్మాండనాయకుడగు శ్రీజనార్దనస్వామివారికోవెలలో తిరుమంగళపల్లి-(వంటశాలకు) సమీపములో భగవద్భక్తులు ధర్మశాలలు కోదండరామకర్తలగు మహారాజరాజశ్రీ మాకే గంగరాజు జమీందారుగారు రామానుజకూటం కట్టించి శ్రీవైష్ణవస్వాములకు సమర్పించుటకు సంకల్పించుకొని ప్లానుతయారు చేయించిరి. మూడవ వెళ్లి నలకుంట పవిత్ర కర్తం చేయించుటకు వాగ్దానము చేసిరి.

వైశ్యభక్తులు శ్రీ కోరట్ల వెంకటస్వామి శ్రేష్టిగారు శ్రీజనార్దనస్వామివారికి వైకుంఠ ఏకాదశి ఉత్సవప్రత్యేకముల నిమిత్తం రు 116-0-0 లకు మూటపదహారురూపాయలు సమర్పించిరి. ప్రతిసంవత్సరం వడ్డిలో ఉత్సవప్రత్యేకము నిమిత్తం మూలధనముగా రు 1000-0-0 లకు వెయ్యిరూపాయలు సమర్పించిరి.

భగవద్భక్తులు శ్రీ పచ్చిగుళ్ల సుబ్బయ్యశ్రేష్టిగారు శ్రీస్వామివారి గోదాకళ్యాణంనిమిత్తం రు 45-0-0 లకు రూపాయలు సమర్పిస్తూ ప్రతిసాలునా జరుపుటకు మూలధనముగా రు 500-0-0 లకు అయిదువందలురూపాయలు సమర్పించిరి.

వైశ్యభక్తురాలు శ్రీమతి వెంకటమ్మగారు పెరుమాళ్లకు ఆధ్యయనోత్సవ సమయంలో గోష్టియు ఉత్సవమునిమిత్తం రు 27-0-0 లకు ఇరువదియేడు రూపాయలు సమర్పించిరి. ప్రతిసాలునా జరుపుటకు మూలధనమునిమిత్తం రు 800-0-0 లకు మూడువందల రూపాయలు సమర్పించిరి.

భక్తులు శ్రీత్రుంగపురపుల శ్రీపద్మ లక్ష్మయ్యశ్రేష్టి పెరుమాళ్లకు ఉదయగోదయోత్సవ భక్తప్రదక్షిణ నిమిత్తం కపిలగోవును సమర్పించిరి.

మాకేపల్లి సూర్యనారాయణ,
కమిటీ మెంబరు.

పర్లాకిమిడి

(స్వకీయవిలేఖరి)

పర్లాకిమిడి 19-1-30 నాటకప్రదర్శనము.— ఉత్కళ ప్రాంతములో ప్రసిద్ధి కెక్కిన నాట్యమందిర నాటకసంఘమువారు విచ్చేసి పద్మ నాట్యశాలలో పెక్కు నాటకములు ఒరియాభాషలో ప్రదర్శించుచున్నారు. ప్రతిసాధారణ పాత్రధారియు తమపాత్రపోషణ పట్టిపట్టి రసవంతముగా ప్రదర్శించి ఒరియాలను సొప్పుకలము. వీరిమంది పేర్కొనదగియున్న విషయము లెస్స్ గలవు వీరి అభివృద్ధి కాంక్షింతుము.

బ్యాంక్ ఏర్పాటు.— పర్లాకిమిడి రైల్వేను నావడా నుంచి పర్లాకిమిడి రెండు మైళ్ల దూరము చొయికొని దినము ఒక గంటసాపు నడుచుచున్నను, చెన్నపట్టణమునకు ఇవాలంటి ట్రైన్లకు చేరుకొను 36 గం. కాలము పట్టుచున్నది. దీనిని నివారించుటకు ఏకోల బస్ అవసరము పర్లాకిమిడి నేరు పట్టు ఏర్పాటు గావింప వలసినదిగా అధికారులకు పలువురు ప్రజాహితోద్యోగులు ఉన్నట్లు ఆశించుచున్నాము.

క్షయరోగము.— వరకులో క్షయరోగము వ్యాపించు చున్నదని అమ్మగారాడు, పెద్దలచ్చిరాజుగారు తెలియజేయు చున్నారు. ఈ సంగతి వ్యాపించుచున్నందులకు శ్రీ డి. రామన్నశెట్టి గారు సత్యనారాయణగారు చెంతయు ప్రకాశార్హులు.

జయంతీకావేడుట.— సర్వలు ప్రభుత్వము వైద్యుని ఉపాధి చెందిన దిక్కులు లేక పోయిన ఎట్లు తప్పించుకొని పోతారు.

క్రీడా సంఘము.— గంజాంజిల్లా కలెక్టరు జిల్లా సర్వసభ కొరకు ప్రభుత్వోద్యోగులు, గంజాంకలెక్టరు శ్రీ మహారాజావారి క్రీడా జట్టులో పాల్గొన్నారు. కాని పర్లాకిమిడి వారి ఎక్కువసార్లు గెలిచిరి. ఆటలలో శ్రీ మహారాజావారు పర్లాకిమిడి వైపు ఆడిరి.

అల్పాహారవిందు.— ఈనెల 16 వ తేది సాయంత్రము శ్రీసాహితీసమితి సభ్యులు శ్రీ సీతాల సత్యనారాయణ శాస్త్రి కళాప్రపూర్ణగారి గౌరవార్థము శ్రీ. జి. శ్రీనివాసరావుగారి ఇంట స్వల్పభోజన అల్పాహారవిందొసగిరి. ఆసందర్భమున శ్రీ బి. సుబ్రహ్మణ్యమూర్తి బి. ఏ. (ఆనర్సు) ఎల్. టి. పాసా సూర్యనారాయణశాస్త్రి, బంకుపల్లి సూర్యనారాయణ శాస్త్రి బి ఏ ఫస్ట్రతిరాజా, ఏ రామమూర్తి మున్నగువారు కలరు. మున్నందు కళాప్రపూర్ణగారు తమచే రచింపబడిన గ్రంధములు పద్యములు ఎదియున్నట్లు వినిపించిరి. శ్రీ కృష్ణమూర్తిగారు పెక్కు గ్రంథకర్తలగు శాస్త్రిగారిని వర్ణించి రుణపడ్డి వారి గుణగణముల గొప్పగా వర్ణించి అభినందించిరి. చివర శాస్త్రిగారికి వందనములతో సభ ముగిసెను.

మహానంది సీటీకోటాయిలు

మహాజనులారా! మహానంది సీటీకోటాయి విషయమై యింతవరకు నాకు తెలిసిన విశేషములను మీకందరికి తెలిపెదను.

1. పలుమైన కొత్తపక్కలతో యొకొకటి పనిచేయుటకు తగిన సహాయసంపత్తి చాలదు. ఈ క్షేత్ర సంరక్షణార్థము కావలసిన ధనము విరివిగ వచ్చుచున్నట్లు యీ కార్యమునకు సర్వత్ర అపజయంకలుగుచున్నది. యింతవరకు యీ కార్యమునకు సహాయం చేసినవారందరికి నావందనములు.

2. క్రొత్తపక్కవాతావరణంలో చిన్న చిన్న పర్వతము లన్నియు దొరికిపోవుచున్నవి. ఈ క్షేత్రమహత్వ పవిత్రత దివ్యక్షేత్రమును కాపాడుటకు రక్షించుటకు కైలాసనాధుడె మనుష్యరూపమునవచ్చి సహాయము చేయవలయును.

3. ఈ సంవత్సరం శివరాత్రి ఉత్సవ సమయమందు మహానందిలో మహాజనసభ యేర్పాటు చేయదలచినాను. 15 రోజులముందుగా కార్యాలలో నవపథ నిర్ణయింపబడును.

4. అప్పుడు కోటాయిల్లప్రయత్నం యేవిధముగా చేసినను యీ జిల్లాకేకాక ఆంధ్రదేశమున కంతయు ప్రకృతిసౌందర్యముచే రమణీయమయి జనావంధనము యీ క్షేత్రమహిమను కొనియాడుటలో నిరుపమానమగును.

5. ఆసీరు సంవత్సరాలు భగీరథ ప్రయత్నముగా తెచ్చిన పన్నులచే బాధపడుచున్న రైతులు అధికారులతప్పదు. ఈ దిగాళిదృష్టితో యీ సంవత్సరం అనేక సంఘర్షణముగా చాలని పూరించి చెప్పినారు. దేవాలయప్రశ్నలపై సమస్తమునకు కారణమగు ఇట్టి భూజలాధారములు యిటీవలి దిక్కుపట్టి విరిచి పోవుచున్నవి వైరంగకులన్నియు ఆ మహానందిలో నిర్ణయించి పరిపూర్ణమగునని క్షేత్రసంరక్షణకై ప్రజలకు తెలియ పరచుచున్నాను. దీనికై కుమురు సర్వేశ్వరుడు సహాయపడునుగాక.

ఏరూపంబున దీనిగెల్వ నిటమీదే ర్వెల్ల!
సంతింతు సెవ్వారిం తీరదు నివ్వరడ్డము!
విద్యాకృపర ప్రశాదోద్గతక దారింపదగు వాఁ
రలెల్లప్రాభలు దప్పభార వారాశికిన్ దేరము కన్నా!
పదిక్కు మాలిన మెరాలింపం బ్రహ్మణ్యముకున్!

ఇట్లు వినీతుడు,
హై. మహానందయ్య-ధర్మకర్త.

దుర్గాకళామందిరమందు మొదటి ఆంధ్రనాటక ప్రదర్శనము

బెజవాడ మాగంటి బాపినీడు వారి స్వరాజ్య సంఘంవారిచే మాతృభాషా ఆంధ్రనాట్యశాల సహాయార్థము పెక్కు ధనము ఖర్చుపెట్టి పెద్దలు కట్టించిన దుర్గాకళామందిరం మున్నగు పట్టణములలోని నాటకపత్రికలోనే ఇదివరకు మనము కనియుండవచ్చు. సీతమలో నిర్మింపబడిన బెజవాడ దుర్గాకళా మందిర రంగమందు బెజవాడ ఆంధ్రనట సభవారిచే 25-1-30 తేదీ శ్రీరామ పాదుకా పట్టాభిషేకం నాటక ప్రదర్శనము ప్రదర్శింపబడును.

దశరథుడు—అద్దంకి శ్రీరామమూర్తిగారు
రాముడు—శ్రీరామ విద్యాల శాఖను సంరక్షణము వెంకటరామారావుగారు
భరతుడు—పులిపాటి వెంకటేశ్వర్లుగారు
కైక—స్థానం నరసింహారావుగారు
మంథర—ఎమ్. వి. రామానుజాచార్యులుగారు
(బెజవాడవిలేఖరి)

వి. ఆంజనేయులుగారు రాజీనామా నిచ్చుట

శ్రీయుత వి ఆంజనేయులుగారు రాజీనామా నిచ్చుచూ యీ క్రింది ప్రకటనను పత్రికలకు పంపుచున్నారు — ఖాదర దేశాభిమానులు కొందరు యింకను సహాయ నిరాకరణోద్యమములో విడువలేదని చెప్పుచున్నారు. ఈ విషయమై వైస్ ఛాన్సలరు ప్రకటనల నిదివరకుచున్నది. ప్రభుత్వమువారికి యీ రెండుదేశములను సరిపెట్టువారు నొచ్చుకొనకయున్నది. ఈ కాలములో యీ రెండుదేశములను నిలిపినందుకు ప్రభుత్వమునకు వినతులను సమర్పించినాము. నేను తక్షణము రాజీనామాను పంపించుకొనినాను.

స్వరాజ్యములను నిజపరిస్థితులను తెలిసికొనుట కష్టము. నాకు కాన్స్ట్రుక్టివ్ ప్రోగ్రాము నిజపరిస్థితులతో సర్దుకొనుట నాకు శక్యము, స్వరాజ్యము నిజస్థితిగాను తోడుట వలన ధనము, ఆలాగే మన మిత్రులు స్వరాజ్యములో కూడ మన సాంకర్య దేశీయులు నిజముగా పరిగణింపబడిన నేను ఇందుకు ఈ కాలములో ఇష్టపడుచున్నాను. ఆర్థిక ప్రభుత్వము ఉద్యోగములను నేను గ్రహించుటకు నాకు ఆమోదింపబడుట నాకు కాంగ్రెసు ఆజ్ఞ నిరాకరించుటచే నాచిన్న యిట్లు నేను రాజీనామా నిచ్చుచున్నాను.

తెనాలి తాలూకా వ్యాయామములు

చిలువూరు (స్వకీయవిలేఖరి)

ఈ సంవత్సర విద్యార్థివ్యాయామములను చిలువూరు కరణము శ్రీ గాల్రెగడ్డ వెంకట సుబ్బయ్యగారు, (రిటైర్డు, డి పిస్ హిందూ హైస్కూల్ ఎలిమెంటరీ స్కూలు) ప్రారంభించిరి. ఇది డిసెంబరు నెలలో జరుగవలసినది కాని కొన్ని కారణముల వలన 1930, ఫిబ్రవరి 7, 8, 9 తేదీలలో జరుగుటకు ఏర్పాట్లు జరుగుచున్నవి. ఆసందర్భములో విద్యార్థులచేత విద్యావిషయకోపన్యాసములు చేయబడును. విద్యావిషయక వస్తు ప్రదర్శనము జరుగును. తెనాలి తాలూకా ప్రాథమిక పాఠశాలోపాధ్యాయ ప్రథమ మహాసభయు జరుగును. మ. రా. శ్రీ నాగర్లమూడి కుప్పుస్వామి చౌదరిగారు సభాధ్యక్షులుగను, శ్రీ డి. సదాశివ రెడ్డి (ఆక్టింగ్ జిల్లా విద్యాశాఖాధికారి) గారు సభను ప్రారంభించుటకును, దయతో నంగీకరించిరి. ప్రదర్శనములకు తయారు కాబడు వస్తువులు ఫిబ్రవరి 5 వ తేదిలోగా హై పాఠశాల ప్రధానోపాధ్యాయులకు చేరవలెను. సభలో తీర్మానములు పెట్టదలచినవారు ముందుగా 5 వ తేదిలోపల వారికే చెప్పవలెను. సభలో తీర్మానముల పెట్టదలచినవారు ముందుగా 5 వ తేదిలోపల వారికే చెప్పవలెను. అటులు దరఖాస్తు చేయదలచిన పాఠశాలలు యీ పేలాఖరులోగా పేరు పోస్టుమాస్టరుగారికి పంపవలెను. భోజనవసతులను శ్రీ మేనేజరు గారు చేయుదురు. ఉపాధ్యాయులందరు వచ్చి ప్రోత్సాహము కలుగజేయుటకు ప్రార్థితులు. శ్రీ వెంకట సుబ్బయ్య గారికి ఉపాధ్యాయులు కుతజ్ఞ కృతజ్ఞతను చూపుచున్నారు.

ఆ రామకోటి శాస్త్రి,
కార్యదర్శి.

గుడివాడలో రైతు భూమితనఖా బ్యాంకు

ఆయ్యా, కృష్ణాజిల్లాలో ప్రస్తుతము 3 లేక 8 ప్రాంతములు భూమితనఖా బ్యాంకులు పనిచేయుచున్నవి. జిల్లాలో అధికము ముప్పదిబ్యాంకులైనా యున్నా గాని రైతుయొక్క ప్రాతముగ్రస్తము నిర్మూలము చేయుటకు వీలుండదు. కొంతమంది పెద్దలు యీ రైతుయొక్క జీవితము బాగుచేయుటకు పరిపరిమార్గములలో ఇదివరకు యోచించియున్నారు. దేశియాపారాన్కులు యొక్క చేతులలో చిక్కియున్న రైతులకు శాంతిప్రదమును కలుగజేయుటకు ఇదియే ప్రస్తుతము గుడివాడ సెంటరుగా చేర్చదగిన 6, 8 మైళ్ల దూరములోనున్న గ్రామములకూడా చేర్చుకొని మెంబరు లయిరికాగా అధమము 5 వేలవరకైనా పెట్టుబడిచేసి ఒక భూమితనఖా బ్యాంకును యేర్పరచిన, చాలా మేలుకాగా యుండునని తలచుచున్నది. ఈవిషయమై గుడివాడలో ఆసక్తికల యూనియన్ బోర్డు సభ్యులు పట్టు పెట్టవలెను. అధికారులు సెంట్రల్ బ్యాంకు వారికి పంపవలెను. ఇందుచేత మనకు కలిగే ప్రయోజనములను దృష్టిపెట్టుకొని గుడివాడ తాలూకాబోర్డు ప్రెసిడెంటుగారగు శ్రీ చెన్నుపాటి చౌదరిగారు శ్రీయుత మరియు తాలూకా సంఘంనాయకులు శ్రద్ధవహించి యిట్టి ప్రయత్నములో సహకరించవలెనని కోరుచున్నాను.

దొండపాడు గుత్తా వీరయ్యచౌదరి.

"జమీందారీరైతు" పత్రిక

నెల్లూరు జిల్లా జమీందారీ రైతుల సంఘమువారి పత్రికగా జమీందారీరైతుల కష్టనివారణమునకు ప్రచారము చేయుటకు స్థాపించబడిన ప్రకటన పత్రిక ప్రతిభాశాలురగు ప్రచారకులు యీపత్రికను ప్రచురించుటకు వర్తింపవలెను. ప్రభుత్వమువారు జమీందారీరైతుల కష్టనిష్ఠూరములను ప్రభుత్వము దృష్టికి తెచ్చుటకు ఒకపత్రిక స్థాపించుటకు తీర్మానించియున్నారు. జమీందారీరైతుల పక్షమునాడుటకు ఈ పత్రికను జమీందారీ రైతుల పత్రికగా నడుపుచున్నాము. అందరు చందాదారులుగా చేరి, పత్రికకు సంవత్సరచందా రు 4-0-0 లు పంపి ఈ పత్రికను సరియైన రీతిలో సాగుటకు సహాయపడవలెనని ప్రార్థించుచున్నాము.

నెల్లూరు వెంకట్రామానాయుడు,
నెల్లూరు జిల్లాజమీందారీ రైతులసంఘము, సంయుక్తకార్యదర్శి.

తిరువాన్కూరు రాజ్యమున సహకారోద్యమ ప్రచారము

[illegible]

మీరటుకుట్రకేసు

సెషన్సు విచారణ 27వ తారీఖున ప్రారంభమగును

హైకోర్టులో ప్రభుత్వన్యాయవాది ప్రార్థన

అలహాబాదు, జన 23 — మీరటు కుట్రకేసులో సెషన్సు విచారణ జరుపవలసియున్న ఆర్. ఎల్. యార్క్ గారు [illegible] విచారణ యీనెల 27వ తారీఖున మీరటులో ప్రారంభమగును.

ప్రభుత్వన్యాయవాది తొందరపడుట

[illegible]

న్యాయమూర్తి జవాబు

[illegible]

(అ. ప్రె)

కాంగ్రెసు కట్నము

[illegible]

[illegible]

(స్వకీయవిలేఖరి)

క్యాలెండరుల స్వీకారము

[illegible]

*　*　*　*

1 ఇండో జ్యూసు క్యాలెండరు:— [illegible]

2 కార్నిషు [illegible] క్యాలెండరు:— ఇది పెద్దసైజు క్యాలెండరు. [illegible] చిత్రింపబడెను. కార్నిషు ప్రజల్ప [illegible] కాంకే, అని వ్రాయబడెను.

*　*　*　*

కే. కోబయాషి క్యాలెండరు.— [illegible] ఇది బాలబాలికలకు ఉన్నది. చెన్నపురిలో [illegible] (188, [illegible] పాట్నూ టపును) గారి యొద్ద ఈ క్యాలెండరు లభించును

*　*　*　*

భారతి ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, హెడ్ ఆఫీసు లాహోరు, మద్రాసు బ్రాంచి 31 తంబు శెట్టి వీధి, మద్రాసు :— పై కంపెనీవారు పంపిన క్యాలెండరు చేరినది. [illegible] 12 చిన్న తారీఖుల కాగితములు [illegible]

*　*　*

[illegible] రామయ్యసెట్టి గురుస్వామిసెట్టి కంపెనీ, నగల వర్తకులు, 26 [illegible] బజారురోడ్డు మద్రాసు— [illegible]

*　*　*

చిత్తూరు ఆర్యవైశ్య సంఘము క్యాలెండరు,— [illegible] 1919 [illegible] 1930 [illegible]

బకెట్టుషాపుల బిల్లు

ఉద్దేశములు, కారణములు

[illegible] (1888) [illegible] (1888) [illegible]

ఎఫ్. ఇ. జేమ్సు

... యస్. ఐ. ఎ. టెన్నిసు పందెములు



వినిలో సింగిల్సునందు గత శనివారమునాడు గెలిచిన మిస్. కౌశ రాను స్మిత్తుగారు.



మిస్ కౌశ రాను స్మిత్తుచే నోడింపబడిన హ్యాని కు నతి (ప్రె ఫో. బ్యూ.)



మిసెసుగాగు సింగిల్సులో శనివారము నా ఆడి గెల్చిరి. (ప్రె. ఫో. సీ)

సన్మానపత్రము-రావుబహదూర్ శ్రీయుత తాంపూడి భగవన్తము గుప్తగారికి వైశ్యయువతీ విద్యాలయసంఘసభ్యులు సమర్పించిన

సన్మాన పత్రము

మహాశయా!

సుప్రసిద్ధ మండలాధిపతులును, అభ్యుదయశీలాలురును, సంఘసంస్కర్తలును, అర్య వైశ్యకులోద్ధారకులునగు ఘనకీర్తులను మనంబుచే మమ్ములనేగాక మావిద్యాలయము నుత్యంత కృతార్థులబొనర్చెసిన తమకు మాహృదయపూర్వక స్వాగత మిచ్చుచున్నారము

మండలాధీశా!

ఆంధ్ర భాషాభివృద్ధికి ఎల్లప్పుడు పాటుపడి, యున్నతోద్యోగమును బడసిన తమరు, తమవిద్యా వైదుష్యము చెంత యుత్సాహింపదగినవి. కనుక తమకు కొన్ని శిక్షణములక్రింద వైశ్యులు మండలాధీశులై, ధనకనకవస్తు వాహనైశ్వర్యముల బరిపాలించిరను చారిత్రక విషయంబుల నిర్ణయంబునకు నేడు తాము పొందిన మండలాధిపత్యమే ప్రత్యక్ష నిదర్శనము

సంఘసముద్ధరణాభిలాషీ!

మండలాధిపత్యమునకే ప్రాధాన్య మియ్యక కోరిన్నట్టి బులును, బ్రాహ్మణాచార నియుక్తములను బాల్యవివాహముల వలన నష్టంబులగు మనంచిన్న సంఘములగు యువతుల బాల్యవివాహములనుండి యుద్ధరించి యువతీసంఘమున కెక్కుపకార మొనర్చిన కరుణాంబునము ద్వారకత్వమును, పరోపకారశీలమును వర్ణింపజాలము "ప్రాంశులభ్యే ఫలేలోభాత్ ఉద్బాహురివవామనః" యన్నట్లు అందని ఫలముల కర్తులు చాచుటయగునేమోయని శంకించుచున్నారము.

స్త్రీవిద్యాభిమానీ!

స్త్రీవిద్యయందు దమకుగల యభిమానమనుపారము తమ యుదగ ... బోధనలు లభించు విద్యాలయముల యందులే తమయుభియావా స్త్రీక్యయువకు నిదర్శనములు. "విద్యాహీనా పశుభిస్సమానాః" యను న్యాయమును పురస్కరించి స్త్రీలు విద్యావతులై తమయంకరితిగియుండిన నన్న తాదర్శికులు గాకాలరవిత పలంచి స్వసంఘములకు యువతులనైనను విద్యావతులను జేయవలయునట్టి మహిమకలిగిన పంస్థను నెలకొల్పితిమి. విద్యాబోధకుల యాలంబనములేక పెట్టిసంస్థలైనను యభివృద్ధి నొందజాలవు గానదము కోటి విద్యాబోధకుల యాలంబనములేక పెట్టిసంస్థలైనను యభివృద్ధి నొందజాలవు గాన దమకోటి విద్యాబోధకులు దీనిని స్వీయకార్యంబుల కొక్కటిగా భావించి యున్నతికిఁదెచ్చెదరని వేడుచున్నారము.

గుంటూరు, 19-1-30 }

ఇట్లు, సభ్యులు, వైశ్యయువతీ విద్యాలయము.

రోమహారి

డబ్బీ 1 కి రు. 0-8-0 వి. పి. తో 0-13-0

ఈ భస్మమును నీటితో కలిపి పట్టించిన రోమములు రెండునిమిషములలో మొదలంట రాలి పోవును. దీనివలన చర్మము నలుపెక్కదు, మంట యుండదు. రోమములు రాలిపోవును.

అమృతాంజనం డిపో 7, తంబుశెట్టివీధి, మదరాసు.



సిసిలు పోలుహాలగారు ఎఫ్. ఆర్. జి. ఎస్.

వైదిలాంగమున కొన్ని ఉపన్యాసముల నిచ్చుటకై వీరు ఇంగ్లాండునుండి ఆంధ్రానకు వచ్చుచున్నారు. ఇంగ్లాండు జాగ్రఫికల్ సంఘమువారికిని సభ్యులైన వీరు వెళ్ళియుండిరి.

(ప్రె ఫో ఏ)

సహకార బోధనాతరంగము-వసంతవాడ

వసంతవాడి లోకల్ కో ఆపరేటివు యూనియనువారి యాజమాన్యమున జరుపబడు సహకార బోధనాతరగతుల ప్రారంభోత్సవము ది 17-1-30 (శుక్రవారం) తేదిని కలపర్రు గ్రామములో, సుప్రసిద్ధ సహకారులగు శ్రీయుత ద్రోణంరాజు నరసింహారావుపంతులుగారి యధ్యక్షతక్రింద జయప్రదముగా జరుపబడెను.

సభాకార్యక్రమము 2 గంటలకు ప్రారంభింపబడెను. యూనియనులో గల 16 సంఘములనుండియు పంచాయతీదార్లును, గుమాస్తాలును, సంఘసభ్యులును హాజరైరి. శ్రీయుత కూనూరి రామచంద్రుడు పంతులుగారును, ఆంధ్ర సహకారపత్రికాసంపాదకులు తరపున చెరుకు మల్లికార్జునుడుగారును, కో ఆపరేటివు డిప్యూటీ రిజిస్ట్రారువారగు ముదిగొండ శ్రీ. శ్రీ. రంగస్వామి నాయుడుగారును విచ్చేసిరి. ప్రార్థనానంతరము యూనియన్ కార్యదర్శియగు మ. రా. శ్రీ సాహుకారం నత్యనారాయణమూర్తిగారు సహకారబోధనాతరగతుల నేర్పరచి, పంచాయతీదార్లకును, గుమాస్తాలకును, సహకార విద్యగరిపిన సంఘముల ... తెల్పిరి అనంతరము అధ్యక్షులు సహకారోద్యమతత్వము సహకారసంఘములు విధి ... కెట్లుపకరించుచున్నది వివరించిరి. శ్రీయుతులు కూనూరి రామచంద్రుడుగారును, కో-ఆపరేటివు డిప్యూటీ రిజిస్ట్రారు రంగస్వామినాయుడుగారును, పలువిధ సహకార సంఘములయొక్క ఉపయోగములను గురించియు, వానిని నిర్వహించుటలో తమకు కల్గిన యనుభవములను గురించియు బోధించి, ... అనుకూలమైన బోధనాతరగతులను ... సంఘములను ... కార్యదర్శి ... ప్రథమపాఠమును బోధించిరి. అనంతరము అధ్యక్షులకును ఉపన్యాసకులకును వందనములర్పించుటతో సభ ముగింపబడెను.

(ఒకవిలేఖరి)



శ్రీ వల్లూరి జగన్నాథరావుగారు

కాకినాడనివాసులు. కొంతకాలము కాకినాడ శ్రీ పింగళి ... యగారి పాఠశాల ... మునందు పని చేసిరి. ... ధరించి సభ్యులను ... శ్రీ ... ఆంధ్రదేశమున ... పెద్దవారైనను ఉత్సాహమున చిన్నలలో చిన్నలు.

భీమవరము - భగవద్గీతపరీక్షలు

పశ్చిమ గోదావరిజిల్లా భీమవరముతాలూకా, భీమవరము కాపురస్థులును, ఉదార మనస్కులును, దేశసేవా పరాయణులును, మతాభిమానులు నగు, శ్రీ తటవర్తి కృష్ణమూర్తి గారు, హిందూ మతమున కమూల్యగ్రంధ రాజమును, పవిత్రతమమును నగు, శ్రీ భగవద్గీతయందు 1930 వ. మేనెలలో యీ గ్రామమున, యీ క్రింది నిబంధనలతో పరీక్షలు జరిపింప, ఉత్తీర్ణులైనవారిలో మొదటివారికి 40 రూపాయలును, రెండవవారికి 20 రూపాయలును బహుమతి యిచ్చుటకు సంకల్పించుకొనియున్నారు. కావున నుదయువారు దరఖాస్తులు యీ క్రింది చిరునామాకు పంపవలెను.

పరీక్ష విషయము :— 1 రాజవిద్యా, రాజగుహ్యయోగము. 8 అర్జున విషాద.

ఈ పై యోగములయందు, శ్లోకములను, తాత్పర్యమును, కంఠపాఠముగ రావలెను.

దరఖాస్తుదారులకు 25 సంవత్సరములకు లోపువయస్సు ఉండవలెను.

ముఖ్య గమనిక :— ఈ పరీక్ష భీమవరము తాలూకా వారికి మాత్రమే ఏర్పరచుటచే, తదితరుల దరఖాస్తులు అంగీకరింపబడవు. దరఖాస్తులు యీ క్రిందివారికి 1930 ఏప్రిల్ లోగా అందజేయవలెను. వివరములు తెలిసికొనగోరువారు అ 1 స్టాంపు పంపిన, తెలియజేయబడును

పెంగూరి రామారావు,
బాలహిందూసమాజము ప్రెసిడెంటు, భీమవరము.

స్థానికవార్తలు

సి. ఇ. పుష్ప, యస్. బి. రామస్వామి మొదలియార్ గార్లు స్థానిక డంకిరియల్ ట్యాంకి బోర్డుసూళ్ల అధ్యక్షులుగాను ఉపాధ్యక్షులుగాను నియమింపబడి రని తెలియవచ్చుచున్నది.

మద్రాసు జాతీయ స్వచ్ఛంద సేవకదళము:— సైదరేము యాజమాన్యమున రేపు సాయంకాలము 6 గం. నుండి గంటాకల్లునందు ఒక బహిరంగసభ జరుగును. సంపూర్ణ స్వాతంత్ర్యోత్సవము ఎటుల ఆచరించవలయునను విషయమును గూర్చి కాంగ్రెసు వాదులు ఉపన్యసించెదరు.

రహస్యశోధనము:— ఆంధ్రప్రచారిణీ గ్రంథమాల (పిఠాపురము, సూర్యనారాయణ) వారు 62 వ గ్రంథముగా ప్రకటించినట్టియు శ్రీయుత కంటి మహబ్రహ్మేశ్వరశర్మగారిచే వ్రాయబడినట్టియు యీ పరిశోధకనవల నేడు మా కార్యాలయమునకు చేరినది. దీనిని గూర్చి ముందు వివరింపబడును

హిందూహైస్కూలు సుబాలకసభ:— సైరభ వాగ్ యాజమాన్యమున శుక్రవారము 24-1-30 సాయంత్రము 3-45 గంటలకు హిందూహైస్కూలు హాలునందు శ్రీవల్లంపల్లి సోమశేఖరశర్మగారు చరిత్రపరిశోధనము చారిత్రిక పరికరములు అను విషయమునుగూర్చి ఉపన్యసించెదరు కా. బుచ్చయ్య, కార్యదర్శి.

తిలక్‌ఘాటునందు బహిరంగ సభ:— మైలాపూరు కాంగ్రెసు సభ యాజమాన్యమున శుక్రవారము 24వ తేదీని సాయంకాలము 6గం. తిరువల్లిక్కేణి తిలక్‌ఘాటునందు మద్రాసు కాంగ్రెసు శాసనసభ్యులు తమసభ్యత్వములకు తక్షణమే రాజీనామాల నొసగవలెనని కోరుటకు మద్రాసు పౌరుల బహిరంగసభ జరుగును. కాంగ్రెసు వాదులు ఉపన్యసించెదరు

ఒలింపిక్ వ్యాయామ క్రీడలు:— చెన్నరాష్ట్రీ ఒలింపిక్ సంఘమువారిచే ప్రతివత్సరమును జరుపబడు ఒలింపిక్ వ్యాయామ క్రీడలు రాబోవు సోమవారము 27 వ తేదీని మధ్యాహ్నము 3-30 గం., యస్. ఐ. ఏ. ఏ. సంఘస్థలమునందు జరుగును. మద్రాసు గవర్నరుగారు అధ్యక్షతవహించి, సాయంకాలము 4-45 గం., బహుమతుల నిచ్చెదరు.

రాకపోకలు.— శ్రీయుత కేమవరపు రామదాసు పంతులుగారు కాకినాడనుండి తిరిగి నేటిఉదయమున మద్రాసుకు వచ్చిరి.

యఫ్. బి. నాదర్‌గారు, యం. యస్. యం. శైశ్య పీఠంబు నేటిఉదయమున మద్రాసుకు తిరిగి వచ్చిరి.

బొబ్బిలి రాజాగారు, ఖాసోజీరావు యం. యల్. సి. గారు నేటిఉదయమున మద్రాసుకు వచ్చిరి.

పుష్పప్రదర్శనము:— మద్రాసు కార్పొరేషను వారు వెలిగే నుండు అందమైనసయిన ప్రదేశమైనవిరోయిను అను ఫ్లవర్సును, లాక్ దులియొక్క క్రమస్పమును రాబోవు ఫిబ్రవరి 10 వ తేదీ, శనివారము ఉదయము 8 30 గం. ప్రారంభింపబడును మద్రాసు గవర్నరు గారును వారి సతి లేడీ బియాట్రిక్స్ స్టాన్లీగారును యీ ప్రదర్శన ప్రారంభోత్సవము సలుపుటకు దయతో అంగీకరించియున్నారు.

మద్రాసు కార్మిక సంఘ సభ:— మద్రాసు కార్మిక సంఘ బహిరంగ సభ రేపు సాయంకాలము 5 30 గం టలకు పెరంబూరులో బి. పి. వాడియాపార్కు సమీపమున జరుగును. శ్రీయుత బి. శివరావుగారు దక్షిణ యిండియా కార్మికుల పరిస్థితినిగూర్చి ఉపన్యసించెదరు. జి. రామానుజులునాయుడు, మాణిక్యంగార్లు, మహ్యపాననిషేధము అమెరికాలో నెట్లుకొనసాగెను విషయమునుగూర్చి ఉపన్యసించెదరు.

మద్రాసునందలి మరణసంఖ్య:— ఈ నెల 11 వ తేదీతో అంతమగువారములో మద్రాసునందు వెయ్యింటికి 46 వ మరణములు సంవత్సరపు సగటున సంభవించెను. దీనికి ముందు వారమున వెయ్యింటికి 50 వ మరణములు సంభవించెను. ప్లేగు కేసు 10 వుండికి తిరిగెను. వారిలో ముగ్గురు చనిపోయిరి. కలరావ్యాధివలన 1 రు, యింటెరిక్ జ్వరమువలన 1 రు, మశూచికమువలన 10 మంది, యితరజ్వరములచేత 29 చనిపోయిరి

తిరువల్లిక్కేణి అర్బన్ సహకారసంఘపు పంచవింశత్యబ్దవార్షికోత్సవము

సైసంఘ రజతోత్సవము కార్యదర్శి సర్ చిన్నస్వామిగారు ఈ క్రింది వ్రాయుచున్నారు — తిరువల్లిక్కేణి అర్బన్ సహకారసంఘపు పంచవింశత్యబ్దవార్షికోత్సవ సందర్భమున రాబోవు 26 వ తేదీని ఉదయము 10-30-గం॥ మద్రాసు గవర్నరుగారు జూబిలీ హాలుయొక్క శంకుస్థాపన గావించెదరు అదేరోజున సాయంకాలము 5-30 గం॥ జరుగు బహిరంగసభ కు దీ॥ బ॥ మో చ ర్ల రా మ చం ద్ర రా వు గా రు అధ్యక్షతవహించెదరు సర్ పి యస్ శివస్వామి అయ్యర్ గారు తిరువల్లిక్కేణి స్టోర్సుయొక్క 14 వంది స్థాపకుల చిత్రపటములను బహిరంగపరచెదరు మిస్ బ్రాక్వే, శ్రీమతి లక్ష్మీపతి, గౌ॥ సి వి. యస్. నరసింహరాజు, జమాల్ మహమ్మద్ సాహెబు, యఫ్. ఇ జేమ్సు, వి. రంగస్వామిఅయ్యంగారు, వి రంగనాథ మొదలియార్, యం. రత్నస్వామి, యస్. సత్యమూర్తి, గౌ॥ రామదాసు పంతులు గార్లును యితరులును బహిరంగ సభయందు నుపన్యసించెదరు. తిరువల్లిక్కేణి సహకార సంఘపు కాపులు యీఉత్సవమును 26 వ తేదీని జరిపెదరు ఆనాటిసాయంకాలము తిరువల్లిక్కేణి అర్బన్ సహకార సంఘ ఉద్యోగులు మర్చంట్ ఆఫ్ వెనిస్ అను నాటకమును ఆరవభాగములో గౌ॥ యం. ఆర్. సేతురత్నమయ్యర్ గారి సముఖమున ప్రదర్శించెదరు.

కిరణశంకరరాయిగారు

రాష్ట్రీయకాంగ్రెసుసంఘపు కార్యదర్శిపదవికి రాజీనామా ఇచ్చుట

కలకత్తా, జనవరి 22:— వంగరాష్ట్రీయకాంగ్రెసుసంఘపు కార్యదర్శియగు కిరణశంకరరాయిగారు తన కార్యదర్శి ఉద్యోగమునకు రాజీనామా ఇచ్చిరి. (ఫ్రీ ప్రెస్)

సంయుక్తరాష్ట్రములలో శాసనోల్లంఘనము

పన్నుల నిరాకరణమునకు అనుకూలమగు ప్రదేశములను సూచించుటకై విచారణసంఘ మేర్పరుపబడుట

వారణాసి, జనవరి 21:— సంయుక్తరాష్ట్రములందు శాసనోల్లంఘనము పన్నులనిరాకరణము ప్రారంభించుటకు అనుకూలమగు ప్రదేశములను సూచించుటకై ఈ దిగువ పేర్కొనబడిన వారిని సంయుక్తరాష్ట్రముల కాంగ్రెసు సంఘమువారు విచారణ సంఘముగ నియమించియున్నారు. సంఘసభ్యులు పండిత జవహర్‌లాలు నెహ్రూ, మోహనలాలు సాక్సేన, గణేశ శంకర విద్యార్థి, శ్రీకృష్ణదత్తపల్లివారు, దామోదరస్వరూప సేథుగార్లు వీరు రాష్ట్రమునందు పర్యటనమొనర్చి త్వరలో ఒక నివేదికను తయారుచేసి రాష్ట్రీయ కాంగ్రెసుసంఘమువారికి పంపెదరు. (అ. ప్రె)

సంయుక్తరాష్ట్రములందు కాంగ్రెసు సభ్యుల రాజీనామా

వారణాసి, జనవరి 22 — బదరీదత్తు పాండేగారు శాసన సభ్యత్వమునకు రాజీనామా పంపిరి. ఇప్పటికి సంయుక్తరాష్ట్రముల శాసనసభ 11 మంది కాంగ్రెసుసభ్యులు రాజీనామా నిచ్చియున్నారు (అ. ప్రె.)

పాడియావుల వధను గూర్చి భారతశాసనసభలో చర్చ

తీర్మానమునకు మహ్మదీయ ప్రభుత్వసభ్యుల ప్రతిఘటన

తీర్మానము సభవారిచే నిరాకరింపబడుట

కర్నాటిక్ నవాబులకు విరాళమునకు ఘనసభ అంగీకరించుట

ఇర్విన్ ప్రభునికా సమితి హెచ్చింపవలెనని ఉత్తమనశెట్టిగారి తీర్మానము

ఢిల్లీ, జనవరి 22:— భారత శాసనసభా ద్వారములకు తాళపాశలను నియమించుటకు పూర్వమునుండే ఈరోజు గూడ పోలీసు బందోబస్తు దృఢముగా చేయబడెను. నిన్నటి కంటెగూడ శాసనసభా భవనము పాడి గాని యుండెను. రాజకీయ నిర్బంధితుల విషయముగూర్చి లాల్ చంద్ నవల్‌రాయ్ గారు తీర్మానమును ప్రతిపాదింపనని తెలిసి ఢిల్లీనగరమున నున్న శాసనసభ్యులుగూడ చాలమంది సభకు రాలేదు. సెంట్రల్ ముస్లిమ్ పార్టీవారు రాజకీయ నిర్బంధితుల విడుదల తీర్మానమును సమర్థింప నిశ్చయించుకొనుటవలన ఆపార్టీవారికి తీర్మానము ప్రతిపాదింపబడుట విరోధకారణమయ్యెను.

ఉదయం 11 గంటలకు సభా కార్యక్రమము ప్రారంభమైనప్పుడు సభలో 40 సభ్యులకంటె హెచ్చులేకుండిరి. వీరిలో అధికారసభ్యులును, నియోజితసభ్యులును కలసి 28 గురుండిరి. 12 గంటలకు సభలో 50 మందియుండిరి. కాని తరువాత సౌఖ్యరకము రాలేదు.

కర్నాటిక్ నవాబు కుటుంబమునకు విరాళములు

నిన్న శాసనసభలో ప్రతిపాదించి వాయిదా వేయబడిన కర్నాటిక్ నవాబుల విరాళ తీర్మానమును గూర్చి చర్చ ప్రారంభమయ్యెను. కబీరుద్దీన్ అహమ్మదుగారు తీర్మానము నుపపాదించిరి. ఆతీర్మాన మిట్లున్నది:

"కిలాఫతు ఉద్యమములో పాల్గొనుటచే రద్దుచేయబడిన కర్నాటిక్ నవాబుల సంతతివారికి మరల విరాళము లివ్వవలెనని ఈ సభవారు గవర్నరు జనరలుకు సిఫారసు చేయుచున్నారు."

ఈ తీర్మానమును సయ్యద్ ముర్తజా గారు సమర్థించుచు ఆంగ్లేయులు ప్రప్రథమమున ఈ దేశమునకు వచ్చినప్పుడు ఆకుటుంబీకులకు ప్రభువులు చేసిన సాయము నుద్ఘాటించిరి. రాజ్యాంగవిరుద్ధముగా ఉద్యమము కాదనియు, అవిషయమును ప్రభుత్వమువారు గూడ అంగీకరించుచునే యున్నారనియు వారు చెప్పిరి. కర్నాటిక్ ప్రభువులతో చేసికొనిన ఒడంబడికలవలన మద్రాసు నమ్మలలో మద్రాసు, తమిళనాడు, ఆంధ్ర, కేరళ రాష్ట్రముల నన్నింటిలో కొంత భాగమువరకు ఆప్రభువుల హక్కు గలిగియున్నదనియు వారనిరి. వారు కిలాఫతు ఉద్యమములో చేరుటవలన విరాళములు రద్దుచేయబడినవి. కిలాఫతు ఉద్యమము కేవలము మతసంబంధమగు ఉద్యమము గాని రాజకీయోద్యమము గాదు. కావున విరాళములను రద్దుచేయుట సమంజసము కాదని, చెప్పిరి.

హాజీ మహమ్మద్ యాకూబు

మొదట భారతదేశములోనికి ఆంగ్లేయులు వచ్చినప్పుడు కర్నాటిక్ నవాబులు వారికి చాలసాయము చేసినారు, తరువాత వారిరాజభక్తి యెన్నడును తగ్గలేదనియు యాకూబుగారనిరి. కిలాఫతు ఉద్యమము జర్మనీ దేశము ఆంగ్లేయులతో సఖ్యముగానుండెను. విశ్వరూప సంగ్రామమునందలి ఘోరకార్యములు మరువబడినవి. కావున జరిగిపోయిన విషయములను మరచి మరల ఆకుటుంబమునకు విరాళముల నివ్వుటయుచితమని వారనిరి. రాజ్యాంగసంబంధములగు ప్రశ్నలను విచారించుటకు సముచితమగు సెలవిమ్మని మనస్సులలోను స్పష్టముకాలేదుగదా.

సర్ ఫరాజ్ హుస్సేన్‌ఖాన్

ఒంటరి రాజకీయకారణములచే ప్రభుత్వము వారు నవాబుల విరాళములను రద్దుచేయరాదని సర్ ఫరాజ్ హుస్సేన్‌ఖాన్‌గారు చెప్పిరి.

బి. దాస్

ఆక్షేపణగు రాజకుటుంబమునకు చెందినవారి విరాళములను ప్రభుత్వమువారు పునరుద్ధరింపవలెనో వారు తీసివేసెంటకు బదులు బ్రిటిషువారికి సహాయకులుగ సేవచేయుచుండినవారు గనుక నిట్టి విరాళములు బ్రిటిషువారికి విరోధులైయుండినవారికి బి. దాసుగారు చెప్పిరి.

ప్రభుత్వమువారు తీర్మానము నంగీకరించుట

ప్రభుత్వ పక్షమునుండి నాయుడుగారు లేచినప్పుడు సభికులు వారిని హర్షధ్వానములతో ఆహ్వానించిరి. ఆయన ప్రభుత్వపక్షమున తీర్మానము నంగీకరించిరి. కడచిన కాలము మరచెదమనియు ఈ తీర్మానములోని విషయమును సహృదయతతో ఆలోచించెదమనియు నాయుడుగారు చెప్పిరి. లార్డ్ ఇర్విన్ ప్రభుగారు తమకు వదలిపోయిన ఈ ప్రభుసాంప్రదాయములను గూడ కొనసాగించెదమనియు వారు చెప్పిరి.

తీర్మాన మంగీకరింపబడెను.

సాన్‌గజెట్ ఉద్యోగుల జీతభత్యములు

ఇండియాలోను, బర్మాలోను సాన్‌గజెటెడు ఉద్యోగుల జీతములు, ప్రావిడెంటు ఫండు, యితర స్థితిగతులను విచారించుటకు అధికార అనధికారసభ్యుల సంఘమును నియమింపవలెనని పండిత ఠాకూర్‌దాసు భార్గవగారు తీర్మానము ప్రతిపాదించిరి.

ప్రభుత్వమువారి వైఖరి

తీర్మానము సభలో చర్చించుటవలన లాభములేదనియు, పైగా భిన్నాభిప్రాయములు, భిన్నాభిప్రాయములు వ్యక్తమగుననియు, కావున ఈ సమస్యనుగూర్చి సభ్యులలో కొందరు తనతో మట్లాడినచో సరసముగా ప్రశ్నను పరిష్కారము చేయవచ్చుననియు ప్రభుత్వపక్షమున సర్ జార్జి షుస్టరుగారు చెప్పిరి. వారు చెప్పవారిమాటలను విని తాను పొరబడినచో దిద్దుకొనెదననియు ఆయన చెప్పెను. అధిక సభ్యులు సూచనను సభవారంగీకరించిరి.

పాడిఆవుల హత్య

భారతదేశములో పాడియావులను, ఎదిగిన పెయ్యలను, మతసంబంధములగు బలి యందు గూర్చి తప్ప మరెప్పుడును వధింపరాదని కట్టుదిట్టము చేయవలెనను తీర్మానమును లాలా రఘువంశప్రసాదుగారు ప్రతిపాదించిరి. భారతదేశమంతటియందును ఏటనేటను లక్షల గోవులు చంపబడుచున్నవనియు, అందులో సేనకై లక్షలు ఆహారమగుచున్నవనియు వారనిరి. కావున దేశములోని పశుసంతతియు, ఎద్దులును చాల తగ్గిపోవుచున్నవి. మహమ్మదీయ రాజులుగూడ గోసంరక్షణమును జేసిరి వారనిరి.

ముక్తాక్‌సింగు

ఆవులను బలిపశువులుగాను, హెచ్చు పాలిచ్చువిగాను చెపి దేశాభ్యుదయమునందుకై వెన్న, నెయ్యి, మీగడలిచ్చు కర్మాగారములను యిప్పుడుగూడ వృద్ధి చేయవలెనని ముక్తాక్‌సింగుగారు చెప్పిరి.

సర్ ఫ్రాంక్‌నాయస్ గారి ప్రతిఘటన

కేవలము ఆర్థికకారణములను బట్టి సర్ ఫ్రాంకునాయస్ గారు తీర్మానమును ప్రతిఘటించిరి. ఈ తీర్మానము కేవలము ఆచరణయోగ్యము కాకపోవుటయే గాక అనవసరము గూడనని వారు వాదించిరి. పిలవగా లెక్కలనుబట్టిచూడ పాడిఆవుల దేశములో వృద్ధియగుచున్నట్లు దాఖలాలు కలవు. మరియు, ఆవుల ధర చాల హెచ్చిపోవుటచేత పాలు యివ్వని, ఆవులు మాత్రమే చంపబడుచున్నవి. ఇప్పుడు దేశమున కవసరమైనది పశువుల సంఖ్య మాత్రమేగాక వాని జీవనముల యభివృద్ధికూడ నైయున్నది. ఈ సమస్యను పరిష్కరించుటకు ప్రభుత్వమువారు చేయదగినన్ని ప్రయత్నములను చేయుచున్నారని చెప్పి తీర్మానము నుపసంహరించుకొనవలసినదని వారు కోరిరి.

మదనమోహన మాలవ్యా

తీర్మానమును సమర్థించుచు ప్రతివాదును పాలుత్రాగు వాడేగనుక పాడియావుల యుపయోగము ప్రతివాడును గ్రహించవలయునని కోరెను.

మద్రాసువక్తి.— కాని గాంధి మేకపాలు మాత్రమే పుచ్చుకొనవుగదా!

మాలవ్యా.— మేకపాలు త్రాగుటకు గాంధి ప్రత్యేకముగ ప్రారంభించెనేని మేకలనుగూడ తీర్మానములో చేర్చుదును. ఏజంతువును చంపుటయైనను గొప్పనేరమని తాను వ్యక్తముగా నమ్ముచున్నాను. భారతదేశముయొక్క వేరే యుంచుము. పాలు గనులలో తగ్గుచున్నందుకు ప్రభుత్వమువారు కారణము చెప్పియుండలేదు. అందువలన దేశములో పసిబిడ్డల చావులుగూడ వృద్ధియగుచున్నవి. పశువులను చంపుటకంటె గొప్పనేరము మరియొకటి లేదు. గోధనము క్షీణించుచున్నదని వారు చెప్పిరి.

యం. యస్. అనిగారు

గోరక్షణ కేవలము ఆర్థికసమస్య మాత్రమేగాక మతసంబంధమగు విషయముకూడనని అనిగారు చెప్పిరి. హిందువులు కాని వారికి నిరుపయోగకరమగు జంతువులు హిందువులకు పూజనీయమై యుండవచ్చును. గోమాతకై హిందువులు తమ ప్రాణములను గూడ ధారపోయుదురు. దేశములో జనాభా వృద్ధియైనది. కావున వారి పాలకు గాను హెచ్చు పశువులవసరము. దేశములో సేద్యమగుచున్న భూమికూడ వృద్ధియైనది. భూమిని పండించుటకు పశువు లవసరము.

హాజీ దావూద్ గారి ప్రతిఘటన

తీర్మానమును ప్రతిఘటించుచు తీర్మానముయొక్క అభిప్రాయము సుపాకెరి జాతియైన గోహత్యను మాన్పుటకై యున్నదని హాజీ షాఫీ దావూదీగారు చెప్పిరి. నిరుపయోగమైన ఆవులను హిందువులు కానివారలు అట్టిపెట్టుకొనవలెనో తనకు గోచరించుట లేదని వారనిరి.

లిండ్సేగారి సూచన

ఆవులు ఎండిపోయిన తరువాత రైల్వే సౌకర్యము లెచ్చి పచ్చిక బయళ్లున్న యితర ప్రాంతములకు పంపుటకుగాను ప్రభుత్వమువారు ఉపాయము చేయవచ్చునని చెప్పి లిండ్సేగారు సూచించిరి.

మహమ్మదుయూసఫ్ గారి ప్రతిఘటన

తీర్మానము ఆచరణయోగ్యము కాదనియు, మతసంబంధమగు వేదో కానిదో నిర్ణయించుటకు గూడ కష్టమనియు చెప్పి మహమ్మదుగారు తీర్మానమును ప్రతిఘటించిరి.

డాక్టరు బి. యస్. మూంజీ

గవర్నమెంటు స్థితిగతులకు తీర్మానము అనుగుణ్యముగా నున్నదనియు, తీర్మానమును ప్రభుత్వమువారంగీకరించి దేశములోని గోధనము నభివృద్ధిచేయుటకు సంకల్పించవలెననియు మూంజీగారు చెప్పిరి.

సర్ ఫరాజ్ హుస్సేన్‌ఖాన్

హిందువులు, యితరమతములవారికి మనస్పర్థలు కల్గకపోయినచో సమస్య పరిష్కారమగునని సర్ ఫరాజ్ హుస్సేన్ గారు చెప్పిరి.

నవల్ రాయి

సభలో సభ్యులు లేకపోవుట చేత యిట్టి తీర్మానము నామోదింపవద్దని నవల్‌రాయ్‌గారు ప్రభుత్వముగారిని కోరిరి.

కర్నల్ క్రాఫర్డు

భారతదేశములో తినవన్ని పశువులు చాలినన్ని పాలను ఉండుట అవసరమని కర్నల్ క్రాఫర్డుగారు ఒప్పుకొనిరి.

రేవరెండు చటర్జీ

బర్మాలో గోమాంసమును ఎగుమతి చేయకుండ మాత్రమే తీర్మానము కోరుచో బాగుండెడిదని రెవరెండు చటర్జీగారు చెప్పిరి.

యచ్. పి. మోడీ

పల్లెలో వందలాది జనులు గోమాంసము లుపయోగింపబడి వంగులకు దుఃఖించుచు గోహత్యను మాన్పుటకు ఆచరణయోగ్యమైన ప్రయత్నములను ప్రభుత్వమువారు చేయవలెనని యచ్. పి. మోడీగారు చెప్పిరి.

శ్రీ రఘునందన ప్రసాదుగారు సవరణ నామోదించెను.

కప్టెన్ హారిసింగు

సేద్యము చేయుటయందు అనుభవము గడించి, ఆ యనుభవమును సభవారికి విశదము చేయుచు చలువగల మందిరములు పాడిఆవులను రక్షణలో చేర్చి యుంచవలసినదని కప్టెన్ హారిసింగుగారు చెప్పిరి.

ప్రభుత్వసభ్యుడు

ప్రభుత్వ పక్షమున ప్రత్యుత్తరమిచ్చుచు తీర్మానము, సవరణయు, అనిశ్చితము గానున్నవనియు, ప్రభుత్వము వారు వాని నంగీకరింపజాలరనియు హాంమెంబరుగారు చెప్పిరి. ఒక్క ప్రభుత్వము వారికి చాల సానుభూతిగా నుండెననియు, గొడ్డను రైల్వేల మీద

సంపూర్ణస్వాతంత్ర్యము సరియైనయాదర్శమే

డా॥ బా॥ బొల్లిని మునిస్వామినాయుడుగారి బళ్ళారి ఉపన్యాసము

బళ్ళారి, జనవరి 20 — దివాన్ బహదూరు బి. మునిస్వామి నాయుడుగారు శ్యాంకేంబు విచారణసంఘము సందర్భమున నీయూరువిచ్చేసి నిన్న సాయంకాలము వార్డ్ హైస్కూలు భవనమందు ఉపన్యసించిరి. ఈ నగరమందు ప్రసిద్ధ వ్యాపారులును, కాంగ్రెసువాదులును అగు బి. భీమారావుగారు ఆధ్యక్షత వహించిరి. మునిస్వామినాయుడుగారిట్లుపన్యసించిరి:—

తన తల్లికడుపున జన్మించిన ప్రతి భారతీయుడును శ్వేతజాత్యహంకారమునకు లోనుకాక తన దేశమునకు సంపూర్ణ స్వాతంత్ర్యమే పరమావధియని నిర్ణయించక తప్పదు. ...

...

బ్యాంకింగును చట్టము

...

ఆంధ్రపత్రిక
1930-వ సం॥ జనవరి 23-వ తేదీ
గురువారము

కాంగ్రెసు: ఆంధ్రదేశము

కాంగ్రెసు ఆదేశములను నిర్వర్తించుటలో ఆంధ్రదేశము చాలకాలమునుండియు ప్రసిద్ధి వహించియుండెను. శాసనసభను వెనుక బహిష్కరింపవలసి వచ్చినపుడు, కాంగ్రెసు పక్షమువా రెవరును ఎన్నికలకు అభ్యర్థులుగ నిలువరయిరి. ఓటరులలో ననేకసంఖ్యాకులు వోటుచేయరయిరి. పిమ్మట, శాసనసభా ప్రవేశమును కాంగ్రెసు అంగీకరించినపుడు, కాంగ్రెసుపక్షమువారినే, ఆంధ్రదేశ మధికముగ నెన్నుకొనియుండెను. మంత్రిపదవులను కాంగ్రెసువా రంగీకరింప గూడదని విధించినపుడు, కాంగ్రెసుపక్షపు ఆంధ్రు లెవరును ఈ సూత్రము నతిక్రమింప రయిరి. లాహోరు కాంగ్రెసుసభా తీర్మానముల ననుష్ఠించుటలో గూడ ఆంధ్రదేశము ముందడుగువైచి, ఇతర రాష్ట్రములకు మార్గదర్శక మగునని నమ్మెదము. కాంగ్రెసు తీర్మానము ననుసరించి, దాదాపు ఆంధ్రదేశపు కాంగ్రెసుపక్ష సభ్యులెల్లరును తమస్థానములకు రాజీనామా నిచ్చిరి. మిగిలినవారు గూడ వెంటనే రాజీనామా నీయవలయునని, కాకినాడలో జరిగిన ఆంధ్రరాష్ట్రీయ సంఘసమావేశము గోరియుండెను. రాజీనామా నిచ్చినవారిలో కొలది మంది తిరిగి స్వంతబాధ్యతపై ఎన్నికలకు నిలిచెదరని తెలియుచున్నది. వీరుగూడ తమ ప్రయత్నములను మానుకొని, కాంగ్రెసు ప్రతిష్ఠకు భంగము కలిగింపకుండుట సమంజస మగును.

కాంగ్రెసు తీర్మానమునకు విరుద్ధముగ వీరు ఎన్నికలకు నిలిచినను, శాసనసభలలో చేయగల మే లుండజాలదు. కాంగ్రెసుపక్షమువారు హాజరుగాకుండుటచే, భారతశాసనసభలో ముఖ్య తీర్మానము లోడిపోవుచున్నవి. మదరాసు శాసనసభలో గూడ పరిస్థితు లిటులనే యున్నవి. ఇప్పుడు శాసనసభలలో ప్రవేశించెడివా రయినను, చిరకాలము నిలుచుటకు వీలుండదు. శాసనసభాజీవితము త్వరలో ముగియనున్నది. వీరు శాసనసభలకు వెలుపల ప్రజలసేవ చేయుటకు, అవకాశముగలదు. అట్టియవకాశమును కోల్పోవుట పాడిగాదు. స్వరాజ్యపక్షము నేర్పరచినపుడయినను, శాసనసభలను ధ్వంసము చేయునిమిత్తమే వానియందు ప్రవేశింప నిశ్చయింపబడెను గాని, వానిలో చేరి సహకారము నలుపుటకు గాదు. అందుచే కాంగ్రెసుపక్షమునకు శాసనసభలే పరమావధి యని యెంచుటకు వీలు లేదు. దేశపరిస్థితులు ఉత్సాహవంతముగ లేనపుడు వేరుపనిలేక శాసనసభలలో ప్రవేశించినను, సంపూర్ణస్వాతంత్ర్యమును కాంగ్రెసు లక్ష్యముగ గైకొని, ప్రజాశక్తిని పెంపొందించవలయునని తీర్మానించినపుడు, దానినే నమ్ముకొనవలయును గాని, శాసనసభల ద్వారా పూర్ణస్వరాజ్యలక్ష్యమును చేర యత్నించుట నిష్ప్రయోజనము. అట్టి లక్ష్యమును చేరుటకు, శాసనసభాబహిష్కారము కనీసధర్మమని గుర్తింపబడినది. దీనినయినను కాంగ్రెసుసభ్యులు నెరవేర్చనిచో, భావ్యభివృద్ధికి మార్గ మేర్పడజాలదు.

ఆంధ్ర రాష్ట్రీయ కాంగ్రెసు సంఘసభ కాంగ్రెసు తీర్మాన మాచరణలోనికి దెచ్చుటకు సంకల్పించినది. కాంగ్రెసు ఆజ్ఞ అయినవెంటనే తమ సభ్యత్వమునకు రాజీనామా నిచ్చి తిరిగి ఎన్నికలకు నిలువమని తేటపరచి, కాంగ్రెసుసందేశమును అనుష్ఠించుటకు నిశ్చయించిన అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు, ఆంధ్రుల కృతజ్ఞతకెంతయు పాత్రులు. వీరి మ్యునిసిపలు ఛైర్మనుగ నుండి నిర్మాణకార్యక్రమాభివృద్ధికై సలిపిన యత్నములను ప్రభుత్వమువా రాక్షేపింపగ, వారు తగిన ప్రత్యుత్తర మొసగి కాంగ్రెసుగౌరవమును నిలిపిరి. స్వరాజ్యసిద్ధి గలుగువరకు, వీరు తమ పట్టుదలను విడనాడక, కాంగ్రెసు పక్షసభ్యులెల్లరకును మార్గదర్శకు లయ్యెదరని నమ్మెదము. కాంగ్రెసు ఆదేశమును వోటరులు గౌరవించి, శాసనసభల కభ్యర్థులుగ నిలువనున్నవారెవరికిని తమవోట్లనొసగకుందురనియు, అసహాయోద్యమారంభ సమయమున జూపిన పట్టుదలనే ఈ మారును గనపరచి కృతకృత్యు లయ్యెదరు గాక యనియు కోరెదము. శాసనసభల బహిష్కారము కాంగ్రెసు కార్యక్రమమునందు ప్రథమాంతరమే యగుచున్నది. శాసనోల్లంఘన కార్యక్రమము ననుష్ఠించుటకు, నిర్మాణకార్యక్రమమును శ్రద్ధతో నిర్వహింపవలసిన యవసరముగలదు. నిర్మాణకార్యక్రమ మెంత చురుకుగ జరుగునో, దానిపై భావ్యభివృద్ధి ఆధారపడునని, గాంధిమహాత్ముడు అనవరతము బోధించుచున్నాడు. నిర్మాణకార్యక్రమము విషయమై నాయకులెల్లరును దీక్షబూని ప్రజలలో కార్యదీక్షను పురికొల్పుట యవసరము. విదేశవస్త్రబహిష్కారమొంతత్వరలో కొనసాగిన నంతమేలు. ఆంధ్రదేశమిదివరకు ఖద్దరు ఉత్పత్తికి ప్రసిద్ధి వహించెను. ఇయ్యది పిమ్మట తగ్గెను, దీనిని పునరుద్ధరించుచో, హిందూదేశమం దెల్ల ఖద్దరు విషయమున ఆంధ్రదేశము ముందుకు వచ్చుట కవకాశము లెన్నియేని గలవు. ఇప్పటికిని సన్నని ఖద్దరు విషయమున ఆంధ్రదేశ మితరరాష్ట్రములను మించియున్నది. తగినకృషి జరుగుచో విదేశవస్త్రబహిష్కారమునకును, మద్యపాననిషేధ వ్యాప్తికిని, అస్పృశ్యతా నివారణకును ఆంధ్రదేశము విశేషముగ చేయూత నొసగగలదు. ఆంధ్రదేశముపైనను, ఆంధ్రులపైనను, గాంధిమహాత్మున కత్యంతవిశ్వాసము గలదు. మహాత్ముని విశ్వాసమును చూరగొని వారి యాదేశములను శ్రద్ధతో నిర్వహించి, కాంగ్రెసు గౌరవమును కాపాడుటకు ఆంధ్రదేశ మీ సమయమున యావచ్ఛక్తిని వినియోగించుట శ్రేయస్కరము. భారతీయులు దృఢసంకల్పులగుచో, సత్వరస్వరాజ్యసిద్ధి నాటంకపరచుట కెవరికిని సాధ్యపడదు. ఎట్టి నిర్బంధములు ప్రయోగింపబడినను, ఎట్టి కష్టములు ఘటిల్లినను అహింసను విడనాడకుండుటకు ప్రజలు శపథమూని, త్యాగమార్గము నవలంబించుచో విజయము ధ్రువము. 26 వ తేదిని జరిగెడి పూర్ణస్వరాజ్యదినోత్సవ సమయమున భారతదేశము దృఢప్రతిజ్ఞ గైకొని, సంకల్పసిద్ధి గాంచుగాక!

నౌకాదళసమావేశము: హిందూదేశము

అంతర్జాతీయ సమావేశములందు హిందూదేశమునకు స్థానమిచ్చుట పరిపాటియయినది. కాని, హిందూదేశముచే నియమింపబడువారుగాక, ప్రభుత్వప్రతినిధు లీసభలకు వెడలుట తటస్థించుచున్నది. హిందూదేశాభిప్రాయ మీసభలలో వెలువడుటకు అవకాశములు లేకున్నవి. హిందూదేశము పరాధీనస్థితిలో నుండునంతవరకు, అంతర్జాతీయ సభలలో హిందూదేశమునకు గల స్థానము కేవల అలంకారప్రాయ మగుచున్నది. హిందూదేశ ప్రజాప్రతినిధులు, బ్రిటీషువారి వోట్లసంఖ్యను పెంచుటకు మాత్రము పనికివచ్చుచున్నారు. హిందూదేశము తరఫున ప్రభుత్వమువారిచే నియమింపబడిన సర్ ఎ. ఛటర్జీగారు, నౌకాదళసమావేశమున ముచ్చటించుచు, హిందూదేశము శాంతి నెప్పుడును వాంఛించుచుండు ననియు, భౌతికలాభముకన్నను శాంతి సఖ్యములు తమకు ముఖ్యమనియు, ప్రపంచశాంతికై హిందూదేశము యావచ్ఛక్తిని వినియోగించుననియు, వాగ్దానము చేసిరి. కాని హిందూదేశము చేయగల సాహాయ్య మెద్దియో తెలియకున్నది. హిందూదేశము తన మిలిటరీ వ్యయము నయినను తగ్గించుకొన జాలకున్నది. అట్టితరి ప్రపంచమునందు ఆయుధనిర్ణయమున కెటుల తోడ్పడగలదు? హిందూదేశము స్వాతంత్ర్యము బడయుచో, తన ఆదర్శములను సఫలపరచుకొనుట కవకాశము గలుగును. శాంతిసందేశమును వ్యాపింపచేయ వీలగును. అంతవరకును, హిందూదేశ ప్రతినిధులు పలికెడి వాక్యములకు గాని, చేసెడి వాగ్దానములకు గాని విలువ యుండదు. ఆయుధనిర్ణయసమస్యను, నైతిక, ఆముష్మికసమస్యయని మాత్రము ఛటర్జీ గారు తేటపరచిరి. ఈ సంగతిని వివిధజాతులును గ్రహింపగలుగుచో, అశాంతికారణములను నివారించుటకు ముందుగ మార్గముల నరయక మానరు. హృదయపరివర్తనావశ్యకతను గ్రహింపక మానరు. ఈ సంగతిని గుర్తింపనంతవరకు, కేవలము లెక్కలవలన ఈ వ్యవహారము తేలునని తోపదు. రాజకీయప్రముఖులేగాక, సాంఘిక మతనాయకులు గూడ నిరాయుధ్యమును సాధింపవలెనని గ్రహించుట యవసరము. మంత్రాంగమువలనను, స్వలాభదృష్టిచేతను, వేరములచేతను, ప్రపంచశాంతిసమస్యగాని, ఆయుధనిర్ణయ సమస్యగాని, పరిష్కారము గాజాలవు. ఇటాలియను ప్రతినిధి వెలిపినటుల, చర్చలకును తీర్మానములకును అంతు గనిపించుటలేదు. ఆచరణమాత్రము శూన్యముగ నున్నది. ఇకముందయినను, కార్యసిద్ధి ఎంతవరకు చేకూరునో చూడవలయును. ఐర్లెండు ప్రతినిధి ముచ్చటించుచు, యుద్ధసంసిద్ధతకై వినియోగింపబడుచున్నశక్తిని మానవుల భౌతిక ఆధ్యాత్మిక శ్రేయోభివృద్ధికై వినియోగించుట మేలని, ఎచ్చరించిరి. ఈవిషయమై నౌకాదళ సమావేశమువారు విచారించెదరని తోచెడు.

జిల్లా మ్యునిసిపాలిటీల చట్టము

జిల్లా మ్యునిసిపాలిటీల చట్టము విషయమున సెలెక్టుకమిటీవారు చేసిన మార్పులను నిష్ఫలము గావించుటకు, మదరాసు శాసనసభలో యత్నములు జరుగుచున్నవి కాంగ్రెసు పక్షమువారు లేని యవకాశమును, మంత్రులును తదితరులును పూర్తిగ నుపయోగించుకొనుచున్నారు. సంయుక్త నియోజకవర్గములను చట్టము సూచించియుండగ, ప్రత్యేక నియోజకవర్గములను స్థాపింపవలయు నని, యూరపియను సభ్యులు గోరుట వింత గాదు. ప్రత్యేక నియోజకవర్గములను యూరపియను సభ్యులు స్వలాభమునిమిత్తమై మొదటి నుండియు ప్రోత్సాహపరచుచున్నారు ఇప్పటికిని తమ ప్రాతికూల్యమును విడనాడకున్నారు ఎటులయిననేమి వృద్ధుగారు ప్రతిపాదించిన ప్రత్యేక నియోజకవర్గ తీర్మానము ఓడిపోవుటచే, చట్టపు ముఖ్యసూత్రము కాపాడబడెను వృద్ధుగారి తీర్మానము, కొందర కుత్సాహము గలిగించెనుగాని, ఇది యోడిపోవుటచే వీరి యుత్సాహము చల్లారియుండును సెలెక్టుకమిటీవారు గావించిన ముఖ్యమగు మార్పులకు గూడ భంగము కలుగునని తోచును మ్యునిసిపలు ఛైర్మనులు శాసనసభ్యులగుచో, రాజీనామా నీయవలయు నని సెలెక్టుకమిటీవారు ఏర్పరచిరి అట్టి యవసరము లేదను సవరణ శాసనసభలో నామోదింపబడెను ఛైర్మనుగాని వైసుఛైర్మనుగాని లేనపుడు, డివిజనలు ఆఫీసరుగా రధ్యక్షత వహింపవలెనను సవరణను ప్రధానమంత్రిగారు ప్రతిపాదించియుండుట శోచనీయము అధికారప్రాబల్యమును తొలగింపవలసిన సమయమున మరల అధికారులను అధ్యక్షులుగ నియమింపదలచుట ఎంతవిచిత్రమో యూహింపవచ్చును శాసనసభలో జూపబడిన ప్రాతికూల్యము వలన మంత్రిగారీసవరణ నుపసంహరించికొనిరి మ్యునిసిపాలిటీలపై కలెక్టరు అధికారమును తగ్గింపవలయు నని సెలెక్టుకమిటీవారు చేసిన మార్పును గూడ తొలగింప ప్రయత్నము జరిగెను తుదకు ప్రజాక్షేమమునిమిత్తము కలెక్టరుగారు జోక్యము కలిగించుకొనవచ్చునను వాక్యముమాత్రము తొలగింపబడెను. శాసనసభా కార్యక్రమము జూచిన, స్వపరిపాలనము లభించువరకు, స్థానికస్వపరిపాలన మభివృద్ధి గాంచదను నమ్మకము, మరింత బలపడక మానదు

గోరక్షణ

హిందూదేశమున గోవులను పూజించుటకు కారణము లేకపోలేదు గోక్షీరము, ప్రజలకు సత్తువనిచ్చుచున్నది హిందూదేశము ప్రధానముగ వ్యవసాయదేశ మగుటచే, బలిష్ఠములగు ఎద్దులు వ్యవసాయమున కత్యవసరము గోరక్షణము వలన గాని, వ్యవసాయము కొనసాగజాలదు అందుచే, గోపూజ హిందువులకు ముఖ్యముగ నిచ్చుచున్నది మతదృష్టితో గాక, ఆర్థికదృష్టితో జూచినను గోరక్షణ అన్ని సంఘములవారికిని అన్నిజాతులవారికిని అత్యవసర మని తేటపడకమానదు ప్రాజ్ఞులగు మహమ్మదీయ నాయకులుగూడ గోరక్షణావశ్యకతను గుర్తించిరి కాని దురదృష్టవశమున, గోవుల విషయమై హిందూమహమ్మదీయకలహములు చెలరేగుచున్నవి ఇయ్యది మతసమస్యగ పరిణమించుటచే గోరక్షణావసరమును గొందరు మహమ్మదీయులు ప్రాతికూల్యము జూపుట తలపెట్టుచున్నది కాని దూరమాలోచించిన, మహమ్మదీయులలో గూడ పలువురు వ్యవసాయదారు లగుటచే, గోవధను నివారించుటకు వారు గూడ నడుముకట్ట నవసరము గలదు భారతశాసనసభలో రఘునందన ప్రసాదుగారు ప్రతిపాదించిన గోవధనివారణతీర్మానము మహమ్మదీయ సభ్యులొకవంకను ప్రభుత్వసభ్యు లింకొకవంకను ఎదిర్చి యోడించి యుండిరి పండిత మదనమోహన మాలవ్యాగారు దెలిపినటుల, గోవులేకున్న హిందూదేశమే లేదని చెప్పవచ్చును పాలు రానురాను ప్రియమగుచున్నవి శిశువులకు పాలు దొరకక, విదేశముల డబ్బాపాలును వాడవలసివచ్చుచున్నది. శిశుమరణసంఖ్యయు వృద్ధి యగుచున్నది బలిష్ఠమగు ఎద్దులు దొరకక, వ్యవసాయమునకు ప్రబలనష్టము గలుగుచున్నది ఇట్టి స్థితిలో మహమ్మదీయసభ్యు లీ తీర్మానమును మతవైషమ్యసమస్యగ భావించి ఎదిర్చియుండుట శోచనీయము తుదకు తీర్మానమును సవరణయు నిరాకరింపబడెను

కెన్వర్తీగారు హిందూదేశము

కమాండరు కెన్వర్తీగారు, పార్లమెంటు సభలోని లేబరుపక్షసభ్యులు వీ రిటీవల హిందూదేశమునందు పర్యటనము సలుపుచున్నారు రస్సెలు ప్రభువుగారికి బదులు వీరిని ఇండియా సహాయమంత్రిగ నియమించెద రను వదంతులు గూడ బయలుదేరెను ఇట్టి ప్రముఖుడు అసోసియేటెడు ప్రెస్సు ప్రతినిధికి దెలిపిన యభిప్రాయములను తృణీకరింప వీలులేదు హిందూదేశమును బ్రిటీషువారి ప్రశ్నగ గావించుట అనర్థహేతు వగుననియు, లేబరుపక్షమువారు హిందూదేశప్రశ్నయెడల శ్రద్ధ వహించుచున్నను, హిందూదేశము పక్షవివాదముల కాకరమగుట తమ కిష్టములేదనియు, కెన్వర్తీగారు నుడివిరి వీరి నుడువుల కర్థ మేమి? లేబరుపక్ష మయినను, హిందూదేశ సమస్య విషయమై పట్టుదల జూపి, ఎన్నికలలో దీనిని సారాంశముగ నుపయోగించుకొనుట కిష్టపడదని తేలుచున్నది సైమను కమిషను నియామకము సందర్భమున, లేబరు పక్షమువారు ఇతర పక్షములతో చేతులు గలిపియుండిరి తక్షణ అధినివేశ స్వాతంత్ర్యప్రదానము విషయమునను, వీరు కన్సర్వేటివు లిబరలు పక్షముల కన్నను ముందుకు బోరని, రస్సెలుప్రభువుప్రసంగము తేటపరచెను అందుచే, హిందూదేశమునందలి రాజకీయ ప్రముఖులు, ఇంగ్లండునందలి ఏపక్షముపైనను ఆధారపడక, స్వశక్తిపైననే ఆధారపడి గమ్యస్థానము జేరుట లాభకరమని, ఎంతత్వరలో గ్రహించిన నంతమేలు కెన్వర్తీగారు తమమనోగతాభిప్రాయమును స్పష్టముగ వెల్లడించినందుకు మాత్రము వారి నభినందింపవచ్చును

బరోడా సంస్థానము

బరోడా సంస్థానము అభివృద్ధిమార్గముల ననుసరించుటలో ముందడుగు వైచి, ఇతర సంస్థానములకు మొదటినుండియు మార్గదర్శకముగ నుండెను రాజప్రతినిధి యగు ఇర్విను ప్రభువుగారు గావించిన పొగడ్త కీసంస్థాన మెంతయు అర్హముగ నున్నది నిర్బంధ విద్యావిధానము నీ సంస్థానము నిర్వహించుచున్నది విద్యాభివృద్ధియందేమి, సాంఘికశాసననిర్మాణమునందేమి, గ్రంథాలయాభివృద్ధియందేమి, బరోడా పేరెన్నికగాంచెను గ్రంథాలయోద్యమమునకు, బరోడాసంస్థానమే మూలాధారము అమెరికాలో గలిగిన యభివృద్ధి బరోడాలో గూడ సమకూరెను. గ్రంథాలయసాహాయ్యము లేకున్న, నిర్బంధవిద్యావిధానము విశేషప్రయోజనకారి గాజాలదు సంచార గ్రంథాలయములను నెలకొల్పి, బరోడా సంస్థానము గ్రామము లన్నిటిలో జ్ఞానవ్యాప్తికి తోడ్పడుచున్నది స్త్రీవిద్య త్వరితగతి వ్యాపించుచున్నది దీనికి తోడుగ బరోడా సంస్థానము బాధ్యతతో గూడిన పరిపాలనమును ప్రవేశపెట్టుచో, సంస్థానము త్వరితగతిని అభివృద్ధి గాంచకమానదు. అంతవరకును సంస్థానప్రజలు తృప్తిజెందెద రని తోపదు

రాజకీయనిర్బంధితుల విడుదల

రాజకీయ నిర్బంధితుల విడుదలగూర్చి ప్రధాన గారు ప్రతిపాదించిన తీర్మానమును, మహారాష్ట్ర శాసనసభవా రామోదించిరి ఇట్టి తీర్మానములు పెక్కుశాసనసభలలో గావింపబడెను కాని యింతవరకు వీనిని ప్రభుత్వమువారు అమలులోకి దేయరి ఢిల్లీ నాయకుల ప్రకటనమునందు రౌండుటేబిలు సమావేశమునకు పూర్వము రాజకీయనిర్బంధితుల విడుదల జరుగవలెనని కోరబడెను ఈకోర్కె త్వరలో చెల్లింపబడు నని వదంతులు ప్రబలెను. ఇండియా మంత్రిగారి ప్రసంగమును యీ విషయమై ఆశను పుట్టించెను కాని ఇంతవర కెట్టిచలనము గలుగలేదు ఇకముందయినను, అనుకూలఫలము గలుగునని నమ్ముట కవకాశము గనుపింపదు మీదుమిక్కిలి నిర్బంధప్రయోగ మధికముగ కొనసాగిన కొనసాగవచ్చును

సుభాషచంద్రబోసుగారి నిర్బంధము

సుభాషచంద్రబోసు, కిరణశంకరరాయి, దాసుగుప్త మున్నగు తొమ్మిదిమంది కాంగ్రెసు ప్రముఖులపై రాజద్రోహ కుట్రనేరములక్రింద సంవత్సరి కారాగృహశిక్ష విధింపబడెనని, తెలియుచున్నది ఇటుల జరుగు నని, కేసుప్రారంభముననే యూహింపబడెను. సుభాషచంద్రబోసుగారు సుప్రసిద్ధ దేశభక్తులు వంగదేశనాయకులు వీరినిర్బంధము, పూర్ణస్వరాజ్యోద్యమమును దేశమందంతటను వ్యాపింపజేయుటకు తోడ్పడగలదు వంగదేశనిశ్చయము బలపడగలదు

ప్రభువులసభ లేబరుప్రభుత్వాపజయము

ప్రభువులసభలో నిరుద్యోగనివారణమునందర్భమున లేబరుప్రభుత్వము మరియొకమారోడిపోయెను. ప్రభువులసభలో అపజయము గాంచుట వలన, లేబరుప్రభుత్వస్థానమునకు చలనము గలుగకపోయినను, అపాయ మెన్నటికయినను కలదని గ్రహింపవచ్చును మూడు సంవత్సరములవరకు ఎన్నికలు జరుగవని కెన్వర్తీగారు దెలిపిన యూహ నిరాధారమని తోచుచు

పేమ్సుగారి చట్టము

ఇంతకు పూర్వము చెన్నపురికి మాత్రము వర్తించునటుల, గుఱ్ఱపు పందెముల క్లబ్బులచట్టము గావింపబడెను ఈ క్లబ్బులు చెన్నపురిలో నంతరించినను, చెన్నపురికి వెలుపల రేసు…కు మిక్కిలి

యగుచున్నవి వీనిని గూడ అంతరించ జేయవలయు నన్నిజేమ్సుగారి ప్రతిను కోరుచున్నది ఇతరవిధముల జూడమును గూడ నివారించ గోరుచున్నది కాని ఇంకొకటి నెరవేరదు. చెన్నపురిమునిసిపలు గ్రిప్రుపు ంటెములు యిచ్ఛెన్చి జరుగుచుండవలెను, క్లబ్బులను లతాగిగై చేసిరి, ఈజూద మునుగుంటిరు అంగుచే, గిసేలో జరుగు గిత్రపు పందెములను గూడ ప్రభుత్వమువారు నిషేధించి, ఈ జూదమును ప్రార్థిక నివారించుట ధర్మము.

విదేశవార్తలు

లండను నౌకాదళనిర్ణయసభ

(రైటర్)

లండను, జనవరి 23 — నౌకాదళ నిర్ణయసభ చిక్కుసమస్యలతో కూడుకొన్నది పరిష్కరించ వలసిన సమస్యలు త్వరితముగ గలవు. అయినను విన్నటి నిండుస్థితి ప్రారంభమున శుభముగా ముగిశాను ప్రారంభము చెందుట అయుద్ధవిన ర్ణయము గానలెను ప్రపంచమంతయు పేర్చిందు చున్నదని సార్వభౌమని యుపన్యాసము, రాంశే మక్డొనాల్డు గారి యుపన్యాసము, ఇతర ప్రతినిధుల యుపన్యాసములు తోడి తెలుపు చున్నవి. ఈ విషయమై నౌ సంకల్పమున్నట్లు ప్రతియుపన్యాసమున వ్యక్తపరచిరి. తేఫు ఉదయమున ప్రతినిధులు సెయింటుజేమ్సు భవనమున అంతరంగికముగ సమావేశరు. ఈ లోపల సభ సభలో చర్చించవలసిన విషయములను గూర్చి ఆలోచించెదరు. ఉపసంఘములలో ఈ విషయమును గాలు ప్రసమాలోచనచేసి ప్రతినిధుల ప్రధాన కార్యాలయములకు పంపదలచుకున్నారు.

రాజుగారి యుపన్యాసము పరిగా వినిపించెను యిందు పరిమాణములో అమెరికాలోనికి కబురులు తెలియుచున్నవి. పెండు మూడు కోట్ల మంది జనులు విన్నారు, విన్సెంటు మిల్బాంకు వ్యక్తులు వాటిని విన్నారు. ప్రాంసు గంటలకే విన్పించెను. ఫ్రెంచి ప్రెసిడెంటు ప్రారంభోత్సవము ఆ స్ట్రేలియా లో సరిగా విన్పించలేదు. ఈజిప్టు, జపాను, కెనడాలలో అస్పష్టముగ వినిపించెను. అట్లాంటిలో విస్పష్టముగ వినిపించెను. వ్యాపారస్థులు ప్రకటించబడు వార్తలు, చలనచిత్రములు, గ్రామఫోనులు మొదలైనవి విన్పించెను. గ్రేట్‌బ్రిటనులోని సందులోని పాఠశాలలోనుండి విద్యార్థులు రాజుగారి యుపన్యాసమును ఆలకించిరి.

కెనడాయందుండి నౌకాదళ విషయములో అధికారులు ప్రారంభించెదరు. ఈసమావేశమున ప్రతి ప్రతినిధియు తనతన అభిప్రాయమును చెప్పవలెను. ఫ్రాంసు ప్రధాని సామ్రాజ్యముగారు మంత్రి కార్యాలయమునుండి వచ్చిరి. ఆ దినము బ్రిటిష్ ప్రతినిధివర్గము కొరకు ఈసభలో ప్రతినిధులు ప్రకటనలో చెప్పిన విషయమును ఆలోచించుటకు పడ్డారు. ఇంతను కొన్ని విమర్శలను చెప్పవలసియుండుటచే ఇతరులు మాటలాడుచున్నారు. ప్రధానమంత్రులు ప్రకటించినారు. ఫ్రెంచి ప్రతినిధివర్గము మొదట కోరినట్లు ఫ్రెంచి ప్రతినిధిచేతను అధికారము ఇచ్చెను అంటేరు. ఫ్రెంచి ప్రతిని ధికారులు ప్రతి నౌకాదళము నందుకొరకు చెప్పిరి. ఇటలీ ప్రతినిధులు నిర్ణయించిరి. ఇతర ప్రతినిధులను విన్నారు. ప్రతినిధివర్గము ప్రపంచముయొక్క చర్యలను ఖచ్చితముగ విని ఫ్రెంచి ప్రతినిధుల అభిప్రాయముల కాదని కాని, అయితే ఆయనకేమి అనెను. జపాను ప్రతినిధి ప్రతినిధులతో ఆలోచించెను అని అమెరికా ప్రతినిధులతో ఇటలీ ప్రతినిధులు చెప్పిరి. ఈ విషయమై అందరును తమ అభిప్రాయములను చెప్పిరి. సభ ముగిసిన తరువాత ప్రతినిధులు ఆ కాలమున ఎక్కువగా ఆలోచించుచున్నారని చెప్పుచున్నారు.

ఎంతవరకు మనము పోగలము అనువిషయము కాలోచించవలసి యున్నది. కొందరు కొందరికంటె ముందుకు పోదుమన్నారు. కొందరు అట్లు కలుగుటలేదు. మన ము తెలిసికొనవలెన్న విషయమును కొందరికి పరిష్కారము కాలేదు. విషయమును ఇతరులు గ్రహించియున్నారు. అట్టి దురదృష్టముచే కలిగినదికాదు. ఏరికిగాని పట్టుగాని పరిష్కారము పడవలసిన విషయము అనేకకొన్ని ప్రకారము సంగతులు జరుగుటకు అవకాశముండవలెనని కోరిన వారమము కలరు. మనలో ఇతరులు కావలసినట్లు కాసేయుండును. అయితే వారు సంవత్సరముల లోపల ఇంకను నౌకలను త్రుంచుటలు ఏర్పాటు చేసి గలము తీర్మానించవలెను. ఈ ప్రకారము చేసినచో అయుద్ధ నిర్ణయమునకును శాంతిసాధనమునకును ఉపకరము"

బ్రిటను అయుద్ధనిర్ణయమును గూర్చి ప్రస్తావించుటకే కాని ఏమియు కాని సమకూర్చి చేయుట లేదని అపవాదమును కేంటి బ్రిటనువారట్లు చేయలేదు. వారే అంతరివి మధ్యగ నౌకలను అనేకవిధముల లోపించి యుద్ధనౌకలు. ముందు నుండి సేనలకు నౌకాబలము చాలమంది తగ్గించినది స్వత్వములను గూడ ఇంతకంటె ఎక్కువగా యుండెనందుచేత సైన్యబలము మన వారి కెవరి కార్యమును తగ్గించిరి. 1914 లో నన్న దానికంటె 60 వేల మందిని తగ్గించిరి. 1921 కంటె 150 కేంద్రములు తగ్గినవి. సైన్యబలమును నిరంతరము తగ్గించిరి. మేమిట్లు చేసినవానిని మేము అపేక్షించుటలేదు. యుద్ధము చేయుట మాంతకు సైన్యములను కాని నౌకలను తగ్గించిరనియు చాలినంత రామున్న మన్నారు సైన్యబలము ప్రకారము నౌకాదళముతో గూడ వేరు చేసితిరి. ఆ బలము నౌకాదళమును బ్రిటను తగ్గించేదమువారు 1914 నుండి 1929 వరకు క్రమపరచుకొని పరిశీలించిన నిజము నెల్లడియగును. 1914 లో 69 క్రూజరులున్నవి 1929 లో 40 మాత్రమేయున్నవి. 1914 లో క్రూజరుల కెంతవరకున్న ఎక్కువ వున్నవి. ఇప్పుడు స్థాయింగులలో గూడ కొన్నవి 37 1929 డిసెంబరులో 11 8 ఉండెను. కొత్త నౌకలు ఫ్రెంచిలలో గూడ కొన్ని 1914 లో 81 1929 డిసెంబరులో 40 1914 లో జలాంతర్గాములు 74 ఉ 1929 లో ఉ ఉపన్యాసములకంటె ఈ అంకెలే ఎక్కువ స్పష్టముగ చెప్ప గలవు. రెండవ దశ మునందుకూడ 772 విమానములు, 31000 మంది మాత్రమే యుండెను. ఇతరులందరును, ఇటలీలు, జపాను వారు వనికి మించియున్నవి. బ్రిటిషువారు శాంతికాములని వేరు ఎవ్వరు చెప్పగలరు?

ఇంకను ఎంతవరకు ఈ విషయమై ముందుకు పోవలయును విషయము ఈ సభలో తేలు నిర్ణయమునకొట్టి యుండును. మా అంకెలు మేమెక్కువరకు ఇంతకంటె ఎక్కువగా తగ్గింప కాలము ఉండవలెను. కుదరనిచో మేము కూడ ఈ సమయమును విడువ లేదు.

స్టిమ్సనుగారు అమెరికా నుండి బయలుదేరునప్పుడు అతి దయ్యముగ చెప్పెను. చాల ఎక్కువగా నుండు సైన్యమును ఎక్కువగా ఉంచుకొనువారికి యిదియు ప్రాకారము ప్రాముఖ్యమును గొనుట ప్రత్యేకముగా మీదిదని పోటీచేయుటయు పోటీ యుద్ధమే మనయొద్ద లేదు.

సోవియటు ప్రచారము

హెండర్సనుగారు

(రైటర్)

లండను, జనవరి 22 — ఇటీవల నిన్న ప్రకటింపబడిన కమ్యూనిస్టు దైనికపత్రికలో మాస్కో అంత ర్జాతీయ సంఘమువారు పంపిన సందేశమును ప్రకటించిరని కామన్సుసభలో హెండర్సనుగారు చెప్పెను. ఆ సందేశ మిట్లున్నది — ఈ కమ్యూనిస్టు పత్రిక బ్రిటిషు సామ్రాజ్యమును పెట్టుబడిదారులతో పోరాటమునకు ఉపయోగపడెను. సోవియటు ప్రభుత్వమును కార్మికవర్గ ప్రభుత్వముతో పాటు కూడ సహాయము చేయవలెను. కార్మికప్రభుత్వమువారి ప్రతినిధులు సభ్యవిషయమునకు ఉద్యమించవలెను. సోవియటు ప్రచారమునకు ఆధికారము ఇండియాలో కార్మికుల మధ్యప్రయత్నములు ప్రభుత్వమును మీదను ఈ పత్రిక ఎంతయు ఉపకరించును"

సోవియటు ప్రచారము మేమెరిగిన ఇటువలె జరుగుచున్నదని తెలిసినారని తెలుపవలెను. సోవియటు ప్రభుత్వమువారు ఈ విషయమును కార్మికులకు తెలియజేయుటకు అంగీకరించిరి. రాయబారము ప్రకారము రష్యావారికి ఈ విషయము తెలియజేసెదమని హెండర్సనుగారు చెప్పెను.

గాంధిగారి సంపూర్ణస్వరాజ్య తీర్మానము

డెయిలీ ఎక్స్‌ప్రెస్ పత్రిక

"ఇండియాలో బ్రిటను న్యాయముగ నిశ్చితముగ అచంచలముగ పాలించున్నదని తెలుపవలెను"

"దరిదివిధానమును ప్రభుత్వమువారు దమనము మానవలెను"

(రాయిటరు)

లండను, జనవరి 23 — గాంధిగారి సంపూర్ణస్వరాజ్య తీర్మానమును గూర్చి అగ్రలేఖలో డెయిలీ ఎక్స్‌ప్రెస్ పత్రిక ప్రత్యేకవిలేఖరిలో ఇట్లు వ్రాయుచున్నది —

ఇంగ్లీషు ప్రభుత్వం, నాయకుల ప్రభుత్వమును పూర్తిగా కన్సర్వేటివు ప్రభుత్వమునందున్న చాలమంది కన్సర్వేటివులును లోబడిపోవుటచే గాంధిగారట్లు చెప్పుచున్నారు. అందుచే వారి విధానమును ఎంతయు గర్హనీయము. ఇతరవిధానము మాను టయు మానవలెను. ఇండియాలో బ్రిటిషువారు న్యాయముగను నిశ్చితముగను అచంచలముగ పాలింపుచున్నారని గాంధిగారికి వారి యానుయాయుల కున్నట్లు తెలుపవలెను.

వాతావరణస్థితి

1930 సం॥ జనవరి నెల 23-వ తేది గురువారము.

స్థలములు	గత 24 గంటలలో అత్యధికోష్ణము	గత 24 గంటలలో అత్యల్పోష్ణము	గత 24 గంటలలో వర్షము	జనవరి 1-వ తేదినుండి వర్షము	సాధారణముకన్న హెచ్చుతగ్గులు
గోపాల్పూర్	80	67		0	— 0 3
విశాఖపట్టణము	82	70		0	— 0 8
కాకినాడ	86	70		0	— 0 3
మచిలీపట్టణము	87	69		0	— 0 2
కర్నూలు	94	65		0	— 0 1
బళ్లారి	89	65		0	— 0 1
అనంతపూర్	•			0 1	0
కడప	89	67		0 4	+ 0 1
నెల్లూరు	86	70		0 1	— 1 8
చెన్నాపురి	85	66		1 5	+ 0 8
కడలూరు	81	70		8 5	+ 7 0
బెంగుళూరు	84	64		1 4	— 0 1
సేలము	87	65		0 2	0
కోయంబత్తూరు	86	67		0 8	— 0 1
తిరుచునాపల్లి	87	67		1 5	+ 0 9
నాగపట్టణము	83	71		18 8	+ 13 8
మధుర	89	70		0 6	+ 0 1
పాంబను	86	75		4 3	+ 2 7
పాళయంకోట				0 7	— 0 0
తిరువేంద్రము	84	74		0 6	0
కొచ్చి	87	74		0 3	— 0 8
కాలికట్టు	91	72		0	— 0 8
మంగుళూరు	88	73		0 1	0
మైసూరు	84	60		0 2	0
మెర్కారా	73	58		0 1	0
కొడైకెనాల్	61	44		1 7	— 0 9
కూనూర్	64	48		1 8	

సర్కారులు—ఆకాశము నిర్మలముగ నున్నది శీతోష్ణస్థితి మామూలుగ నున్నది.

దక్కను—రాత్రికేమి 2 మొదలు 3 డిగ్రీలు ఎక్కువ

కర్నాటకము—శీతోష్ణస్థితి మామూలుగ నున్నది.

ఎ. ఎ. నారాయణయ్యరు,

వాతావరణ శాఖాధికారి (స్పెషలు).

మదరాసు శాసనసభ

నేటి దినచర్య

మునిసిపాలిటీల శాసనసవరణ చట్టము

మైనారిటీలైన ప్రతివారికి వోటింగు హక్కు

చెన్నపురి శాసనసభ ఈ యుదయము 11 గంటలకు రా॥ బ॥ పి. టి. రాజన్ ...రసింహ రాజుగారి యధ్యక్షత క్రింద సమావేశమైన ... సభ్యుల స్థానములును, ప్రేక్షకుల స్థానములను గూడ, చాల పలుచగనుండెను. ప్రశ్నోత్తరముల సమయమున ప్రతిపక్షముల స్థానములందు లెక్కింపగ నమ్మదగినంతె ఎక్కువమంది ఎక్కువ లేరు. ప్రభుత్వ మంత్రివర్గ పక్షములందు 20 మంది సభ్యులు మాత్రమే యుండిరి.

ప్రశ్నోత్తరముల యనంతరము జిల్లా మునిసిపాలిటీల శాసనసవరణ చట్టముపై చర్చ సాగింపబడెను.

సర్వజనీన ప్రాతినిధ్యము

21 సంవత్సరముల వయస్సుగల ప్రతి పౌరునకును వోటింగు అధికారము ఉండవలెనని సెలెక్టు కమిటీవారు చట్టమును సవరించిరి.

దీనిని ఖండించుచు డాక్టరు సుబ్బరాయనుగారు ఉపపాదించిన సవరణను పి. శివరావుగారు బలపరచుచు, పన్నులు చెల్లించువారికి తప్ప ఇతరులకు వోటింగు అధికారము ఉండరాదని నుడివిరి. వారికిని వోటింగు అధికారము నొసగునెడల, వోటరుల జాబితాను తయారుచేయుట కష్టమగును. అంతియగాక ఈ దేశమున సర్వజనీన ప్రాతినిధ్యము నొసగుటకు, ప్రజలింకను తగినంత విద్యాభివృద్ధి గలిగి లేరు అని వచించిరి.

పి. రాముని మీనన్‌గారు సవరణనెదుర్కొనుచు, యుక్తవయస్సునకువచ్చిన ప్రతివారికిని వోటింగు అధికారము నొసగుట ఉపయుక్తకరమని పి. శివరావుగారు తెలిపిన అభిప్రాయమును ఖండించిరి. ప్రతివారికిని వోటింగు అధికారము ఉండునెడల అభ్యర్థులు, నియోజక వర్గముతో సన్నిహిత పరిచయము కలిగి ఉండవలసివచ్చును, సర్వజనీన ప్రాతినిధ్యము సిద్ధాంతము ప్రతికూలముగా చూడక ... అనియు, అందువలన అభ్యర్థులు, వోటర్లను ... పలుకుబడి ... లంచము ... పడకుండ ... [illegible] అందుచే సర్వజనీన ప్రాతినిధ్య సిద్ధాంతము అవశ్యకమని నుడివిరి.

ముమూహమ్మద్ షరీఫ్ గారు సవరణను బలపరచుచు, నిమ్నజాతులవారికింకను స్వతంత్రముగ వోటు ఇచ్చుటకు ... [illegible] నుడివిరి.

ఆర్. శ్రీనివాసన్‌గారు (నిమ్నజాతులు) సవరణ నెదుర్కొనుచు, పురపాలకసంఘములందు సర్వజనప్రాతినిధ్యము ఉండవలెననియు, నిమ్నజాతుల అభివృద్ధికి ... [illegible] నుడివిరి.

సవరణను వోటునకు పెట్టగా 47 మంది అనుకూలముగను 19 మంది ప్రతికూలముగను వోటుచేయుటచే నెగ్గెను. ఎస్. వెంకయ్య, జె. కుప్పుస్వామిచౌదరి, వి. రామేశరావు, పి. శివరావు, ... రామచంద్రారెడ్డి, వి. భాష్యకారాచార్యులు ... సవరణ కనుకూలముగ వోటుచేసినవారిలో చేరిరి. ... [illegible] ప్రతికూలముగ వోటుచేసినవారియందు గలరు.

గ్రామాధికారులు-ఎన్నికలు

44 వ సెక్షనునందు, ప్రభుత్వమువారినుండి పుచ్చుకొను ఉద్యోగులయు, అంతకుముందే ఎన్నికయైయుండు ... నిలువరాదని నిర్ణయించబడెను. గవర్నమెంటు ఉద్యోగులు, గ్రామాధికారి మొదలైనవారు, ఈ గ్రామమునందు, ప్రభుత్వము వారినుండి వేతనము పుచ్చుకొను అధికారులుగ పరిగణింపబడిరి.

కె. ఎస్. కుమారస్వామిరెడ్డిగారు, "గ్రామాధికారులను" నిర్వచనము ... [illegible] తొలగించుటకు సవరణ నుపపాదించుచు, గ్రామమునందు, ప్రజలలో వారికు లనియు, అట్టివారినిని ఎన్నికలకు నిలువుటకు ... [illegible] రాదనియు నుడివిరి.

బందరు ... మొదలియారు, పి. శివరావుగార్లు సవరణను బలపరచిరి.

మంత్రిగారు సవరణ నంగీకరించిరి.

కె. వి. పాట్లాజా ... సవరణ నెదుర్కొనుచు, గ్రామాధికారులు వారి హోదాలవలన చాల పలుకుబడి సంపాదించుదురనియు, వారినితమ స్వార్థమునకై ఉపయోగించుకొనుట కవకాశముండరాదనియు నుడివిరి. అంతియగాక, గ్రామాధికారులు నిర్వహింపవలసిన ఉద్యోగధర్మములను చాల హెచ్చుపోవు ... [illegible] గ్రామాధికారులకే పిర్యాదు చేయుచున్నారు. అట్టివారికి పురపాలకసంఘ సభ్యత్వముగా ... [illegible]

సుభాసుచంద్రబోసు ప్రభృతులకు మరలశిక్ష

ఒక సంవత్సరము కఠినశిక్ష విధింపబడుట

సుభాసుచంద్రబోసు, కిరణశంకరరాయి, డాక్టరు జె. ఎం. దాసు గుప్త గార్లమైనరు మరి ప మ్మంది ముఖ్య కాంగ్రెసు ప్రముఖులపైనను రాజద్రోహము నకును కుట్రకును తేబడిన కేసులో నేడు అలిపూరు అడిషనలు మేజస్ట్రేటు ప్రతివానికిని ఒక సంవత్సరము కఠినశిక్ష విధించెను. వీరిలో కొందరు వెనుక శాసన ... [illegible] గూడ నుండి

(అ. ప్ర.)

... [illegible] వారి ధర్మమును పరిగనిర్వహింపజాలరు — అని పాట్లాజా గారు నుడివిరి.

ఆర్. శ్రీనివాసన్‌గారు సవరణ నెదుర్కొనుచు, గ్రామాధికారులు నిమ్నజాతుల ప్రాబల్యమునకు భంగకరులనియు, అట్టివారికి, ప్రత్యేకత కట్టిపెట్టవలదనియు సవరణకు తాము అంగీకరింపమనిరి.

ఎ. వి. ప్యాట్రో గారు, సవరణను బలపరచుచు, ఎన్నికల అభ్యర్థులకు సర్వసమానులను, చేయుట నొసగి, గ్రామాధికారులు చాల ప్రజాసంఘముపై ... చేయుచున్నారనియు, అట్టివారికి, ఎన్నికల ప్రతిబంధము కల్పింపవలెనని ... [illegible] అనిరి.

సవరణ వోటునకు పెట్టగా అంగీకరింపబడెను.

అభ్యర్థుల అనర్హతలు

49 వ సెక్షనునందు అభ్యర్థులకు నిర్ణయింపబడు అభ్యర్థుల గురించి వివరింపబడెను. రాజకీయములకు సంబంధించినట్టిదియు, నీతిబాహ్యమగు నేరములకు దప్ప ఇతర నేరములకు గాను ... శిక్షను పొందినచో ... [illegible] ఇందు అనర్హతలుగా అనవసరములనియు ... సుబ్బరాయన్‌గారు ఒక సవరణ నుపపాదించిరి.

పి. శివరావు, పి. వెంకటాచారిగారు ... [illegible] సుబ్బరాయనుగారు యొక్క సవరణ నుపసంహరించుకొనిరి.

ఉద్యోగుల నియామకము

70 వ సెక్షనునందు, పురపాలక సంఘముయొక్క కార్యనిర్వాహకోద్యోగులను గురించి నిర్వచింపబడెను. పురపాలక సంఘ ... [illegible] సభవారు ఉద్యోగుల జీతభత్యాలను నిర్ణయింపవలెనని ... [illegible] ... ఏకగ్రీవముగా నిర్ణయించుటకు గవర్నమెంటు మాత్రమే ... [illegible] బదులిచ్చెను.

పై సవరణయందు "ఆయుద్యోగములు ... "ని చేసిన" అను పదములకు బదులు "ఆ ... [illegible]" అను పదములు చేర్చవలెనని ఎస్. కుమారస్వామిరెడ్డిగారు సవరణ నుపపాదింపగా, రెండుసవరణలును సభవారిచే నంగీకరింపబడెను.

అధికారుల నియమించుటకు ప్రభుత్వమువారి అధికారము

ఆరోగ్యశాఖాధికారిని, ఇంజనీరును తప్ప ఇతర ఉద్యోగుల బదిలీలను, నియామకములను ప్రభుత్వమువారు నియమింపవలెనని 78 వ సెక్షనునందు గలదు.

స్థానిక ప్రభుత్వమువారు, రెవిన్యూ అధికారులు, మేనేజరులను నియమించవలెననియు, వివిధ ఉద్యోగులను ప్రభుత్వమువారే నామినేటుచేయవలెననియు, వారి ప్రవర్తనకు సంబంధించిన 73 సెక్షను ... సందు మరియొక సబుసెక్షను చేర్చవలెనని డాక్టరు సుబ్బరాయనుగారు ప్రతిపాదించిరి.

బి. వి. నరస్వామి నాయుడుగారు సవరణనెదుర్కొనుచు జీతములను చెల్లించువారు పురపాలకసంఘములే యుండగా ప్రభుత్వమువారు ఉద్యోగుల నియమించుట కాలేదధికారము కలిగినట్లు ... [illegible] వచించిరి.

కె. పి. రామునిమీనను గారు సవరణనెదుర్కొనుచు ఉద్యోగుల సంఘమువారి అధికారమునకు లోబడి యుండవలెననియు, ప్రస్తుత సం ... మట్టికిని నిర్మూలించవలెననియు ఇది స్వపరిపాలనా ప్రధానసూత్రమును వమ్ముచేయుటయే అని నుడివిరి.

శివరావుగారు సవరణ నెదిర్చిరి.

జె. ఏ. పాట్లాజాగారు సవరణ నెదుర్కొనుచు మంత్రిగారు కిర్యాదుల గురించి విచారించుటకు ప్రతికూలమగు ... [illegible] ఉచితమని సూచించిరి.

సుబ్బరాయనుగారు సవరణ నుపసంహరించుకొనిరి.

రెవెన్యూ ఆఫీసరును చేర్చుటను ప్రభుత్వమువారు నియమింపవలెననియు వారి ఉద్యోగనిబంధనలను ప్రభుత్వమువారే నిర్ణయింపవలెననియు మహమ్మదీయుల్లగా రొక సవరణ నుపపాదించిరి కాని వోటునకు పెట్టగా వీగిపోయెను.

రాష్ట్రీయ శాఖ

అత్యధిక సంఖ్యాకములగు పురపాలకసంఘములు సంఘటించబడిన పిదప ప్రభుత్వమువారు రాష్ట్రీయ మంతటకు కలిపి ప్రభుత్వమువారు పురపాలకోద్యోగశాఖ నేర్పరుపవచ్చును — అని క్రొత్తగా కొక్క 77 (a) సెక్షను చేర్చవలెనని డాక్టరు సుబ్బరాయనుగారు ప్రతిపాదించిరి.

"ఇట్టి శాఖను ఏర్పరచుటవలన, వివిధ ఉద్యోగ వేతనములలో ఎక్కువభాగమును ప్రభుత్వమువారు వహింపవలెను" అను వాక్యములను సవరణను చేర్చవలెనని యస్. కుమారస్వామి రెడ్డిగారు సవరణ నుపపాదించిరి. "ఎవరి ఉద్యోగశాఖలను సంబంధించిన నిబంధనలను పురపాలకసంఘములకు తెలిపి వారి అభిమతమును గూడ పొందవలెను" అని రెడ్డిగారు మరియొక సవరణ నుపపాదించిరి.

సభవారి సమావేశమున భోజనానంతరము కేరిరి.

బందరు సబ్ జడ్జికోర్టులో

I P 1 of 30

పిటీషనర్లు — శ్రీపురపు వెంకయ్య వగైరా

And

రెస్పాండెంట్లు — కోనేరు నాగభూషణం

పైన వ్రాసియున్న పిటీషను రెస్పాండెంటును యిన్సాల్వెంటుగా నిర్ణయించుటకై పగటాక్కు ఫైల్ కాగా 25-2-30 తారీఖున విచారణకు వచ్చి ... [illegible] రుణదాతలు ... [illegible] ఎవరైనను ... [illegible] చేయదలచినవారు ... [illegible] పూర్వకముగా నిలిచియున్నా తెలుపవలెను.

సి. వరదరాజులు,
సబార్డినేట్ జడ్జి

యస్. ఐ. ఏ. ఏ. టెన్నిసు పందెములు

మొన్నటి పోటీలు

యస్. ఐ. ఏ. ఏ. సంఘమువారి యాజమాన్యమున జరుగుచున్న టెన్నిసు పందెములలో నిన్న పురుష సింగిల్సు పోటీలకు బదులు స్త్రీల సింగిల్సుపోటీయును జరిగెను. యస్. కృష్ణస్వామి, యం. ఇ. సైగల్ జోన్సుగార్లకు జరిగినపోటీ అధికముగా నుండెను. యం. ఇ. సైగల్ జోన్సుగారు వయస్సు మీరినను ఆటను చాలా పట్టుదలతో నాడిరి. వీరు ఆటయందు కొన్నికొన్ని మారులు, తమకు ఆటయందుండిన పూర్వపు సామర్థ్యమును ప్రకాశింపజేయుచుండిరి. యస్. కృష్ణస్వామిగారు చాలా ప్రశంసనీయముగా విజయమునొందిరి. బంతిని తిన్నగా కొట్టుటలో ప్రేక్షకుల కత్యాశ్చర్యమైన మెప్పులబడసిరి. వీరి ఎదిరి జోన్సుగారు ప్రయత్నమందు కొంతవరకు పోరాడిరిగాని రెండవ సెట్టునందు అలసిపోవుటచే వారి ప్రయత్నమును నిష్ఫలమాయెను. ఏ. యస్. వెంకటరావుగారు శ్రమపడి, యూసఫ్ గారిని ఓడించిరి. వీరివురును సరిసమానముగా నాడిరి. ప్రసాద్ గారు అతి సులభముగ సి. యస్. నటరాజన్ గారిని ఓడించిరి. వీరి ఆటలో జీవమే లేకయుండెను. మిస్ కార్నెస్మిత్ గారు, మిస్ బ్రౌను గారిని ఓడించిరి.

మొన్నటి పోటీల ఫలితములు

పురుషుల సింగిల్సు

యస్. కృష్ణస్వామి గారు యం. ఇ. సైగల్ జోన్సు గారిని ఓడించిరి 6-4, 6-1

కె. ఆర్. ప్రసాద్ గారు, సి. యస్. నటరాజన్ గారిని ఓడించిరి 6-2, 6-2

యస్. వెంకటరావుగారు, ఏ. కె. యూసఫ్ గారిని ఓడించిరి 6 3, 6-4, 7-5

స్త్రీల సింగిల్సు

మిస్ డి. కార్నెస్మిత్ గారు మిస్ ఇ. బ్రౌను గారిని ఓడించిరి 6-4, 6-3

నిన్నటి (22-1-30) ఫలితములు

పురుషుల డబుల్సు

సి. జె. మద్లెన్, యం. ఆర్. బాలసుబ్రహ్మణ్యస్వామిగార్లు యం. వెంకటనారాయణరావు, గోపాలకృష్ణరావుగార్లను ఓడించిరి, 6 3, 6-1

యస్. కృష్ణమూర్తి, కె. వైద్యనాథగార్లు సి. యస్. నటరాజన్ జట్టును ఓడించిరి 6-4, 5-7, 6-4

పురుషుల సింగిల్సు

యస్. కృష్ణస్వామిగారు మెడికల్ కళాశాల ప్రతినిధిని ఓడించిరి. 6-2, 6-4

స్త్రీల డబుల్సు

మిస్ కార్నెస్మిత్, మిస్ ముల్లెనగార్లు మిస్ డి. శకారిను జట్టుతో నాడిరి. ఆట ముగియలేదు

పూర్ణస్వరాజ్యదినోత్సవము

సింధురాష్ట్రములో జయప్రదముగా జరుగును

హైదరాబాదు (సింధు,) జన 22.—ఈనెల 26 వ తారీఖునాడు పూర్ణస్వరాజ్యదినోత్సవము వైభవముగా జరుపుటకు సింధురాష్ట్రము నందలి ముఖ్యపట్టణములందంతటను ఏర్పాట్లు జరుగుచున్నవి. లాహోరు కాంగ్రెసు మహాసభవారి సందేశమును ప్రజలకు తెలుపుటకై, డాక్టర్ చోయిత్ రామ్ గారు సుక్కూర్, శికార్పూరులకు వెళ్లిరి. (శ్రీ ప్రె)

డాక్టరు కడిన్సుగారు

సుప్రసిద్ధ గాయకురాలైన డాక్టరు కేట్సు కజిన్సుగారు సింధురాష్ట్రమున సంచారము సాగించుచున్నారు. అమెరికాఖండములోను, పాశ్చాత్యదేశములలోను చాలకాలము సంచారము సాగించి యుండినట్లును కలిగిన యనుభవములను గురించి వారు బహిరంగసభలలో ముచ్చటించుచున్నారని హైదరాబాదు వర్తమానము తెలుపుచున్నది

అస్సాములో రాజీనామాలు

షిల్లాంగు, జనవరి 22.—అస్సాము శాసనసభలో కాంగ్రెసుపక్ష నాయకుడును, యస్. సి. బార్డోలాయి శాసనసభ్యత్వమునకు రాజీనామా ఇచ్చియున్నారు. ఇప్పటికి అస్సాము శాసనసభలో 12 మంది కాంగ్రెసుసభ్యులు రాజీనామాలు పంపియున్నారు. భారతశాసనసభలో అస్సాముప్రతినిధి యగు శ్రీ ఆర్. చౌదరిగారు తమ సభ్యత్వమునకు రాజీనామా (శ్రీ ప్రె)

భారత శాసనసభ

మహమ్మదీయపక్షము నేర్పరచుటకై ప్రయత్నములు

ఢిల్లి, జనవరి 22 — భారత శాసనసభయందలి మహమ్మదీయ సభ్యులందరను ఒకటిగ చేర్చి ఒక పక్షమును ఏర్పరచుటకై ప్రయత్నములు జరుగుచున్నవి. రెండు రౌండుటేబిలు సమావేశమునకు తోడ్పడుటకును, అఖిలభారత మహమ్మదీయ మహాసభవారి తీర్మానములను అమలునందుంచుటకును శాసనసభలో అపోజిషను వర్గమున పనిచేయుటకును మహమ్మదీయ పక్షమేర్పడవలయునని పలువురు మహమ్మదీయులభిప్రాయపడుచున్నారు. శాసనసభలో కాంగ్రెసుపక్షము అంతరించుటచే జాతీయపక్షము అపోజిషను వర్గముగ నేర్పడినది. హిందూమహాసభావాదులు జాతీయపక్షపు నాయకులుగ నుండుటచే మహమ్మదీయులు ఈ పక్షమందు చేరుట అసంభవము. కాంగ్రెసుపక్షమునకు చెందిన మహమ్మదీయసభ్యులందరిలో షెర్వాని, కిద్వాయి, యూసఫ్ ఇమాముగార్లు రాజీనామా ఇచ్చియున్నారు. పత్రికాధిపతి ప్రకటింపబడినట్లు కాంగ్రెసుపక్షముతో సంబంధముండు మౌల్వి మహమ్మదు యాకూబు, మహమ్మదు షఫీ, షేక్ సాదికు హసను, మహమ్మదు యాసిన్ ఖాన్, ఘజనఫరుల్లా మొదలగు వారితో ఘజనఫర్ అలిఖాన్, మరియొక మహమ్మదీయుడు ఇంకను రాజీనామాలు పంపలేదు. వీరందరు అఖిలపక్ష మహమ్మదీయ సమావేశమువారు గావించిన తీర్మానములను అంగీకరించుచున్నారు. జిన్నాగారి అనుచరులగు స్వతంత్రపక్షమునందున్న మహమ్మదీయులుకూడ అఖిలపక్షమహమ్మదీయ మహాసభవారి నిర్ణయములను అంగీకరించుచున్నారు. కేంద్ర మహమ్మదీయపక్షమువారుకూడ ఈ నిర్ణయములను ఆమోదించుచున్నారు. ఈవిధముగ అన్నిపక్షములందు గలసి అఖిలపక్ష మహమ్మదీయ మహాసభవారి నిర్ణయములను అంగీకరించు మహమ్మదీయులు 20 మంది యున్నారు. కాంగ్రెసు పక్షము రాజీనామాచే రద్దియగు కేంద్ర శాసనసభలయందు ప్రస్తుత ఎన్నికలు సమీపించుచుండుటచే మహమ్మదీయులందరు కలసి అఖిలపక్ష మహమ్మదీయ మహాసభవారి నిర్ణయములను అంగీకరించువారే యున్నారో లేదో యట్లు ప్రచారము చేయవలయునని వీరి ఉద్దేశమై యున్నది. కాని జిన్నాగారు ఈ పక్షమునకు నాయకులుగ నుండగోరెదరని జిన్నాగారు కేవలము సాంఘిక పక్షమునకు నాయకులుగ నుండెదరు. అందుచే ఈ ప్రయత్నములు ప్రస్తుతము కొనసాగుటకు వీలులేదని చెప్పవచ్చును. అయినను రాబోవు ఎన్నికలలో మహమ్మదీయులందరు కలసి అఖిలపక్ష మహమ్మదీయమహాసభవారి నిర్ణయములను ప్రధానముగ నుంచుకొని ఎన్నికలయందు పోటీ చేయుట సత్యము (ప్ర ప్రె)

కర్ణాటక నవాబువంశమువారికి పెన్షనులను తిరిగియిచ్చుట

ఢిల్లి, జనవరి 22.—ఆసహాయోద్యమమునందు పాల్గొనినందులకు కర్ణాటక నవాబు కుటుంబములోని చేరినవారిలో కొందరికి మామూలుగ ఇవ్వబడు పెన్షనులు రద్దుచేయబడెను. అసహాయోద్యమము ముగియుటచేతను, ఆ కుటుంబమువారు ఇంతవరకు గావించిన సేవలబట్టియు రద్దుచేయబడిన పెన్షనులను తిరిగి ఇవ్వవలయునని కలియుద్దీను అహమ్మదుగారు ప్రతిపాదించిన తీర్మానమును నేటివిచారణ భారతశాసనసభలో ప్రభుత్వమువారు అంగీకరించిరి (అ. ప్రె.)

రాజకీయనిర్బంధితులు విముక్తినొందవలయును

మధ్యపరగణా శాసనసభవారి తీర్మానము

సాంఘికనేరముల కొరకై శిక్షింపబడినవారును విడుదలబడవలయునని కోరబడుట

నాగపురం, జనవరి 22.—మధ్యపరగణాల శాసనసభ నేడు తిరుగా సమావేశమైనపుడు, రాజకీయ నేరముల కొరకును, సాంఘిక వైమనస్యములకు సంబంధించిన నేరముల కొరకును శిక్షింపబడి, ప్రస్తుతము నిర్బంధమునయున్నవారి నందరిని వదిలివేయవలయునని స్థానిక ప్రభుత్వమువారికి సిఫారసు చేయు తీర్మానమును శ్రీయుత జె. ఆర్. ప్రధాన్ గారు ప్రతిపాదించిరి. రాజప్రతినిధిగారు రౌండుటేబిలు సమావేశమును గురించి గావించియున్న ప్రకటనను గుర్తించి రాష్ట్రములో ప్రస్తుతమున్న ప్రశాంతమగు వాతావరణము నేర్పరచుట యావశ్యకమని ప్రధాన్ గారు వచించిరి.

రెడ్డిగారు తీర్మానమునకు సవరణను తెలియజేయుచు రమాకాంత్ గారు తీర్మానమున కనుకూలముగను మాట్లాడిరి

"అవారీగారిని బోలినవారిని ప్రభుత్వ మెన్నటికిని క్షమింపరాదు"

గోర్డనుగారు తీర్మానమును ప్రతిఘటించుచు అవారీగారిని బోలిన ప్రజలను సాయుధులను బురికొల్పి బహిరంగముగా హింసాకార్యముల నుపదేశించెడి వారిని ప్రభుత్వమువారెన్నటికిని క్షమింపజాలరని ప్రకటించిరి. సాంఘిక విశ్వాసములకు సంబంధించిన నేరముల సల్పిన యేకొద్దిమంది ఖైదీలను గురించియో వారి కేసులను సానుభూతితో పరిశీలించుటకు ప్రభుత్వము వారికి సిద్ధము.

ఉపన్యాసముల పిమ్మట తీర్మానము నెగ్గుట

అంతట సభవారు తీర్మానముపై తమ వోటులు నొసంగిరి. 28 గురు అనుకూలముగను 17 గురు ప్రతికూలముగను వోటుచేసినందున తీర్మానము నెగ్గెను (అ ప్రె)

లజపతి నగరములో అరెస్టు చేయబడిన యువకులు

వీరిని గురించి హైకోర్టులో ప్రార్థన

లాహోరు, జన 22 —వీర కిశన్ చంద్రనాథు, మరికొందరైన టీకీకాని రావు వీర విద్యార్థుల యభియోగములో, మాజిస్ట్రేటు శేఖ్ హెుసేన్ గారి సమక్షమున జరుగుచున్న విచారణ నిందితుల రాజస్వాముల ప్రార్థనపై ఫిబ్రవరి నెల 8 వ తారీఖు వరకు నిలుపు చేయబడినది

నేడు హైకోర్టులో నీకేసు షేక్ హెుసేన్ గారి కోర్టునుండి వేరొక కోర్టునకు పంపబడవలయునని డాక్టర్ గోకులచంద్ నారంగు గారు దరఖాస్తు పెట్టిరి. వీరి ప్రార్థన యేల యంగీకరింపబడకూడదో తెలుపవలయునని ప్రభుత్వ న్యాయవాదికి నోటీసు పంపబడినది. (శ్రీ ప్రె.)

దేశీయవార్తలు

మునిసిపలు భవనములపై జాతీయ పతాకము నెలకొల్పుట

కలకత్తా, జనవరి 22 — [illegible] స్వాతంత్ర్యదినోత్సవముల సందర్భమున [illegible] లన్నిటిపై జాతీయ పతాకము నెలకొల్పబడవలె [illegible] జరుగ [illegible] జనవరి 13 నుండి [illegible] సర్భజరుగునని ప్రకటించిరి (ఆ. ప్రె)

అధినివేశ ప్రతిపత్తియా, సంపూర్ణ స్వాతంత్ర్యమా?

కరాచీలో 'అసెంబ్లీ' వాక్చాతుర్య పరీక్ష భగ్నమగుట

అధ్యక్షుని నిర్ణయము—విద్యార్థుల యసంతృప్తి

కరాచి జన 22—సింధు [illegible] వాక్చాతుర్య [illegible] 'అధినివేశ ప్రతిపత్తియా' సంపూర్ణ స్వాతంత్ర్యమా' యను విషయముపై [illegible] వాక్చాతుర్య పోటీ పరీక్ష జరిగెను [illegible] సభలో కలత జరిగెను

వివరములు

[illegible]

వర్తకుల వట్టువల

[illegible]

విద్యార్థులసభ—విశ్వాసతీర్మానము

[illegible]

విద్యార్థులు స్వయంనిర్ణయహక్కును కోరుట

[illegible]

కాంగ్రెసునాయకుల నాయకత్వము

[illegible]

సమ్మెకట్టు జరుగునా?

[illegible] (ఆ. ప్రె)

కమాండరు కెన్వర్దిగారు

పార్లమెంటుసభ్యులగు కెన్వర్దిగారు ఢిల్లీలో నాయకులతో సంభాషించుట

బ్రిటిషుపార్లమెంటు సభ్యుడగు కెన్వర్దిగారు [illegible] ఢిల్లీలో నున్నారు. [illegible] సంభాషించుచున్నారు. [illegible] 22 వ తేది [illegible]

[illegible]

కెన్వర్దిగారిని అసెంబ్లీ ప్రెసిడెంటు పటేలుగారు ఉపహారమునకు ఆహ్వానించుట

[illegible]

సకర్ జిల్లాలో జమీందారీ రైతుల దురవస్థ

అధికారులతో మొరయిడిన కష్టములు అధికములయినవి

హైదరాబాదు, (సింధు) జనవరి 22 — సకర్ జిల్లాకు [illegible] (హి. ప్రె)

మహారాష్ట్రములో కాంగ్రెసు వాదుల రాజీనామాలు

కాంగ్రెసు అధ్యక్షునితో వాదించుటలేదు

పూనా, జనవరి 22 — మహారాష్ట్ర కాంగ్రెసు [illegible] (ఆ. ప్రె)

ఆ. భా. కాం. సం. హక్కులు

[illegible]

రైల్వే ప్రయాణికుల యిబ్బంది బాపుటకు "సత్యాగ్రహము"

చాగల్లు ఆశ్రమవాసుల ఏర్పాటు

(స్వకీయవిలేఖరి)

[illegible] (విలేఖరి)

రైల్వే వారి [illegible] ధర్మము

[illegible]

తెలుపు మందు

సీసా 1 కి వెల రూ 0-8-0 వి. పి. సహా 0-13-0

[illegible]

శాసనసభా ప్రశ్నోత్తరములు

(22-1-30 తేది జరిగినవి)

శాసనసభా సహాయకార్యదర్శి పార్లమెంటు పద్ధతులను నేర్చుకొనుటకు విదేశములకు పంపబడుట

శ్రీయుత కే. ఎస్. గోవిందరాజ మొదలియారుగారు [illegible]

(బి) ఇందుకు [illegible]

(సి) [illegible]

జవాబు — (ఏ) అవును

(బి) లేదు [illegible]

[illegible]

(1) శాసనసభా సహాయకార్యదర్శి [illegible] రూ 350/

(2) 3-11-29 తేది [illegible]

[illegible]


జవాబు — (ఏ) మద్రాసు పోలీసు [illegible]

(బి) లేదు (సి) లేదు

[illegible]

జవాబు — (ఏ) మద్రాసు మెడికల్ కాలేజి ఉద్యోగులు [illegible]

బాబు సుభాస్‌చంద్రబోసు



రాజకీయ ఖైదీల దినోత్సవము సందర్భమున ఊరేగింపునందు పాల్గొనినందులకు రాజద్రోహ నేరముక్రింద 1 సం॥ శిక్షను కలకత్తాలో పొందిరి

[illegible] దానిని [illegible]

జవాబు — (ఏ) మద్రాసు మెడికల్ కాలేజి ఉద్యోగులు [illegible] చేయుటకు నిషేధింపబడి యున్నారు

(బి) లేదు

[illegible]

కె. వి. ఆర్. స్వామినాయుడుగారు

శాసనసభ్యత్వమునకు రాజీనామా ఇచ్చుట

కె. వి. ఆర్. స్వామినాయుడుగారు మద్రాసు శాసనసభ్యత్వమునకు రాజీనామా [illegible]

భారత శాసనసభ ఎన్నికలు

మద్రాసురాష్ట్రీయ భారత శాసనసభ్యుల [illegible]

నాస్తూర్ శవాలాద్ హంగరసము కేసు

రాజమహేలలో ప్రత్యేక న్యాయాధిపతుల విచారణ

కలకత్తా, జన 28 — [illegible] విచారణ [illegible] (శ్రీ. ప్రే.)

బాల్యవివాహపు బిల్లు

ఢిల్లీ, జనవరి 28 — [illegible] భారత శాసనసభలో [illegible] బాల్యవివాహపు బిల్లును [illegible] (శ్రీ. ప్రే.)

సుభాసు బోసుగారి కేసులో మేజస్ట్రేటుగారి తీర్పు

కలకత్తా జనవరి 23 — అలీపూరు [illegible] మేజస్ట్రేటుగారు [illegible] సుభాసుచంద్రబోసుగారికి [illegible]

[illegible]


తీర్పు చెప్పుటకు [illegible] పోలీసు [illegible]

మేజస్ట్రేటుగారు [illegible] (శ్రీ. ప్రే.)

[illegible]గారి అనారోగ్యము

[illegible]

కలకత్తా, జన 23 — [illegible] (అ. ప్రే.)


CHEVROLET
8000
MOTORISTS IN INDIA
have chosen the new
CHEVROLET
"the Six at the Price of a Four"

బెజవాడ మ్యునిసిపాలిటి

ఖద్దరు, జాతీయగీతములు

గవర్నమెంటువారి శాఖకు బెజవాడ మ్యునిసిపల్ చైర్మనుగారి ప్రత్యుత్తరము

(స్వకీయవిలేఖరి)

హైస్కూలులో ఖద్దరు జాతీయగీతములు మున్నగు వాని నేల ప్రవేశపెట్టితిరనియు, హైస్కూలు ఉపాధ్యాయులకు జీతములను తగ్గించుచు నోటీసు నేలపంపితిరనియు, మద్రాసు జాతీయ పక్షపు బ్రాంచి స్కూలు ఉపాధ్యాయులు వెళ్లినపుడు యామునకై ఒకరోజు ముందుగ ఎందుకు వారికెలవు సెలవునిచ్చితిరనియు, హైస్కూలు పరిపాలనయందు అనవసరముగ జోక్యమును కలుగజేసికొని ఉపాధ్యాయులను విసికించుట యేల ననియు గవర్నమెంటువారు ప్రశ్నించిరి. ఈ నెల 20 వ తేదీ లోపుగ సమాధానము నియువలెననిరి అయినను చెప్పుబడు సమాధానము చాలకించుట లేదనిరి.

చైర్మను నిర్ణయింపబడిన గడువులోపలనే సమాధానము నొసంగిరి దానిని క్లుప్తముగ నిట పొందుపరచుచున్నాను —

"ఎవరు ఫిర్యాదిచేసి నన్ను యీ సమాధానము నడిగినది తెలుపండి నేను చైర్మను హోదాలో మ్యునిసిపలు ఆక్టు నతిక్రమించినానా? లేక హైస్కూలు మేనేజరుగ యుద్యోగమువలన అట్టి నతిక్రమించినానా? తెలుప వేడుచున్నాను మీ వద్దకైన ఫిర్యాదీ వచ్చినచో దానివంటిని పంపుడు నేను సమగ్రముగ సంజాయిషీ యీయగలుగుదును రహస్యముగ నాకు మీరు జాబును వ్రాసి నన్ను గౌరవముగ చూచినందులకు నాకు సంతసమె కాని హైస్కూలు పరిపాలనలో హెడ్ మాస్టరుకె ఏర్పాటుకాక మునుపె యీ వ్యాకులకు గనుక చేయుటలంగాని, హైస్కూలు మేనేజరులు గాని హైస్కూల్ల మేనేజుమెంటులో ఎంతవరకు జోక్యము కలుగజేసుకొనవలయునో ఆ పరిమితిని నిర్ణయించుచు ప్రభుత్వమువారు ఉత్తరువుల నొసంగుట అవసరమే యనుచని నేను అభిప్రాయపడుచున్నాను

ఈ పితూరీలకు మూలకారణము జీతములను తగ్గించినది యగుటచే గనుక ఆ కధనుగూర్చి మున్ముందు వివరముగ తెలుపుదును. జీతములను తగ్గించుటలో నా స్వంత పూని యేమీలేదు. హైస్కూలువలన చాల నష్టము రాకుండుటచే జీతముల స్కేలును తగ్గించవలెనని కౌన్సిలువారు తీర్మానించినారు. స్వల్పసంఖ్యాకులగు కౌన్సిలర్లు ఇందుకు అంగీకరించలేదు అధిక సంఖ్యాకులు ఆమోదించినారు నేను అంగీకరించినాను మ్యునిసిపల్ కౌన్సిలువారు ప్రారంభదినములలో హెచ్చుపొమ్మును విని యోగించుట న్యాయమని అభిప్రాయపడినారు అందువల్ల ప్రారంభ దినములలో 1924-25 రు 18984/- ఖర్చు అయి యుండగా 1929-30 లో రు 28000/- ఖర్చు పెట్టినారు మరియు ప్రయివేటు, ఎలెక్ట్రిసిటి, నీళ్లబావుల అభివృద్ధి, రోడ్లను వేయించుట, పట్టణ పారిశుధ్యము మొదలగు మున్నగు పనులకై అధికసొమ్మును కౌన్సిలువారు వెచ్చించుచున్నారు అందువలన హైస్కూలువలన కలుగుచున్న నష్టమును కొంత తగ్గించవలెనని అటుల తగ్గించు యుద్దేశముతో హైస్కూలు టీచర్ల జీతముల స్కేలులో మార్పులు చేసికౌన్సిలు తీర్మానమునను సరించి అప్పుడు విద్యాశాఖపై హోదాను చెలాయించుచున్న తుమ్మలపల్లి జగన్నాధం పంతులుగారు ఆక్టు ననుసరించి కొన్ని నెలలు ముందుగ టీచర్లకు జీతములను తగ్గించుచు నోటీసుల నంపిరి ఈ నోటీసులను కౌన్సిలువారు అంగీకరించిరి

ఇదంతయు కౌన్సిలువారివలననే జరిగినా నేను చైర్మనుగనుండుటచే కౌన్సిలు తీర్మానముల నమలులో పెట్టుట తప్పని సరియైనది యైనది ఇందువలన కొందరు ఉపాధ్యాయులకు కష్టము కలిగినది వాస్తవమే పాపము అందులకు నేనేమి చేయగలను? ఇందులకు నన్ను దూరుటగాని నన్ను ఒక్కడినే బాధ్యుని చేయుటగాని అనిశ్చము. ఖద్దరును కట్టుకున్న వారికి, కట్టనివారికి కూడా జీతములు తగ్గించబడినవని నోటీసులంపబడెనని మానేజరు హైస్కూలులో వాస్తవమని సప్పుడను ఇచ్చుచున్నాను. టీచర్లకు హెచ్చు జీతము లిచ్చుచున్నాము కాని నదువుకొను విద్యార్థుల సంఖ్య వృద్ధి కవకాశములేదు. ఈపట్టణములో గల హిందూహైస్కూలులో ఇచ్చే జీతములకంటె మ్యునిసిపల్ హైస్కూలులో ఇచ్చేజీతములు హెచ్చు. ఆ హైస్కూలు హెడ్ మాస్టరుగారు యం ఏ ఎల్. టి నా హెడ్ మాస్టరుగారు ని ఏ ఎల్ టి. వారి జీతము రు 180/ లు నీ జీతము న్నానో రు 220/ అంతేకాక ఆ స్కూలులో చదువుచుండే విద్యార్థులు సంఖ్య 668 మా స్కూలులో 504 అప్పటినుండి నా హెడ్ మాస్టరుగారు నాపై దండెత్త నారంభించినారు. ఆయనగారు రాజకీయ ప్రచారకుడనియు, నేనో ప్రభుత్వముపై ఎదురుతిరిగినవాడననియు విద్యాశాఖాధికారులు మున్నగు ఉద్యోగీయులతో చెప్పుకొని తనపై అభిమానమును కలిగించుకొనుచున్నారు. నా కారణముగా జనులు అందనపై కోపముయిత చెప్పరాదు మాటనాగౌరవమునకు లోటుకలుగునని అడుగు ప్రచారమూ సాగుట కటుసించినది. ఇవి పైన వివరింపబడిన యంశములవలన ఈ పితూరీలకు కారణము విశదమైనదిగదా.

ఇకను బ్రాంచి స్కూలుకు ఒకరోజు ముందుగ సెలవు ఇచ్చి ఉపాధ్యాయులు మద్రాసు కాంగ్రెసు వెళ్లుటకు సాయమును చేసిన దానినిగూర్చి నేను సెలవు ఇచ్చినమాట వాస్తవము అప్పుడు కాంగ్రెసు దివ్యజ్ఞానసభ, ప్రదర్శనము ఇంకా నానాసమావేశములు జరుగుచుండెను. భారతీయ నాయకులనేకమంది చెన్నపురికి విచ్చేయు సమయమది. ఉపాధ్యాయులు విశేషద్రవ్యమును వెచ్చించి దూరముగ పట్టణములలో నుండు నాయకులను దర్శించజాలరుగదా. ఆనాయకులెల్లరు సమీప పట్టణమునకు విచ్చేసినప్పుడు వారిని దర్శించి, వారియుపదేశముల నాలకించి తరించెదమని చిదరుపాధ్యాయులు అడిగినప్పుడు సెలవు నీయకుండుట మానవస్వభావమునకు విరుద్ధమని నే నభిప్రాయపడితిని. సెలవునిచ్చితిని వారలు ఏ యే సభలకు వెళ్లిరో విచారించుట నాపనిగాదు మరియు ఉపాధ్యాయులు జాతీయమహాసభకు వెళ్లకూడదనెడి నిషేధము కూడ లేదు. ఈ సెలవు ఇచ్చినందున యేవిధమైన నష్టమును కలుగలేదు ఈకథ 1927 లో జరిగెను అంతటితో అది ముగిసెను దాని సంగతి నేను మరచిపోయితిని ఈస్వల్పసంగతినిగూర్చి గవర్నమెంటు వారివద్దకు ఎవరు ఏకారణమునకు పితూరీ తెచ్చిరో తెలియకున్నది.

ఖద్దరునుగూర్చి — ఈ కౌన్సిలువారెల్లప్పుడు ఖద్దరును అభిమానించుచునే యున్నారు మ్యునిసిపల్ నౌకర్లు, ప్రేమతో నుపాధ్యాయులు ఖద్దరును ధరించవలయునని కౌన్సిలువారి మతము అయితే నేను ఎవరిని బలవంతపెట్టలేదు. మ్యునిసిపల్ నౌకర్లు అందరు విదేశీకూడా ఖద్దరు ధరించవలెనని డాక్టరు రామచంద్రరావుగారు చేయిర్మన్ గారుగా నున్నప్పుడు తీర్మానించబడెను మరల నైపు చేయిర్మన్ నీ కె రెడ్డిగారు అధ్యక్షత వహించిన కౌన్సిలుసభలో కూడా తీర్మానము చేయబడినది. కాంగ్రెసు కమిటీ సెక్రటరీగారి వద్దనుండి ఖద్దరుగురించి ఉత్తరము రాగా నేను అధ్యక్షుడుగ నుండినప్పుడు మరొక తీర్మానము జరిగెను మ్యునిసిపాలిటీ కొనవలసిన వస్త్రములన్నియు ఖద్దరే అయియుండవలెనని ఆ తీర్మానము. జాతకాలలో మాలు వసించవలెననికూడ ఆ తీర్మానములో మనహారించబడెను. ఈ తీర్మానములను కలెక్టరుగాని ప్రభుత్వముగాని రద్దుచేయలేదు. ఎలిమెంటరీ స్కూళ్లలో నూలును వడుకవచ్చునని జిల్లా విద్యాసంఘ సభవారు చర్చమీద తీర్మానించినారు కూడాను. హిందీకూడా నేర్పించవలెనని విద్యామంత్రిగారి హయాములో [illegible]. మరల హైస్కూలులో హిందీభాషను నేర్పుచున్నాము. గానసభలో ఖద్దరు, రాట్నములను అభిమానించుచు అనేక తీర్మానములు చేయబడెనని ప్రభుత్వమువారికి జ్ఞాపకము చేయుచున్నాను.

జాతీయ గీతములనుగూర్చి — క్రిందట జాతీయమహాసభ తీర్మానానుసారము డాక్టరు రామచంద్రరావుగారు చేయిర్మన్‌గ నుండిన రోజులలో జాతీయగీతములు పాఠశాలలలో — హైస్కూలులోకూడా — నేర్పబడవలయునని తీర్మానము జరిగెను నేను చేయిర్మన్ అయినపిమ్మటకూడ అట్టి తీర్మానము జరిగెను. విద్యాశాఖను చూచుచుండిన ముందూరు వెంకటరెడ్డిగారు ఆ తీర్మానమును హైస్కూలు హెడ్ మాస్టరుగారికంపిరి అందులకు నా బాధ్యతను నేను అంగీకరించుచున్నాను. విద్యార్థులకు జాతీయగీతములను నేర్పి, జాతీయభావమును పెంపొందించుట ఆవసరమని నా మతము ఏం చేయుదును క్రిస్టియను పాఠశాలలలో బైబిల్ చదివించుచున్నారు. హిందూ హైస్కూళ్లలో హిందూమతమును బోధించుచున్నారు అటులనే మ్యునిసిపల్ హైస్కూలు విద్యార్థులకు దేశాభిమానమును దేశభక్తిని బోధించు చేయిర్మన్ గారికి హక్కుగలదు ఈ పని ఎద్యుకేషనల్ రూల్సుకు వ్యతిరేకము కాదు అయితే మునవున్నవారు మా హెడ్ మాస్టరుగారు భయపడినారు ఎప్పుడుకూడా జాతీయగీతములను పాడించలేదు తిలుముగ వైస్ చేయిర్మన్ గారో లేక ఎవరో కౌన్సిలరు ఈ విద్యాశాఖను చూచుచుండుటవలన యీ విషయమై అట్టి శ్రద్ధ మాపలేకపోయెను. హెడ్ మాస్టరుగారిని ఇందును గూర్చి బలవంతపెట్టనూ లేదు. మా హైస్కూలులో ఇంగులను గూర్చి ఏమీ తగాదా లేదు. విద్యార్థుల తల్లిదండ్రులుగాని, ఉపాధ్యాయులుగాని, విద్యాశాఖోద్యోగులుగాని ఆక్షేపించియుండలేదు జీతములను తగ్గించుదుమని నోటీసులు ఇచ్చిన నాటినుండి హెడ్ మాస్టరుగారు, ఆయనకు ఇష్టులైనవారు యీ పితూరీలు ప్రారంభించినారు

ఆనందవాహిని

పత్రికాధిపతి శ్రీయుత ఎస్. ఎస్. వాసన్‌గారు

244, మింటుస్ట్రీటు - చెన్నపురి

ఇది రెండవ మాసాంధ్ర మాసపత్రిక. మొదటి సంచిక 1930 సం॥ జనవరిలో వెలువడినది. దీని సందుకొంటిమి. ఇందు 48 పుటలు గలవు 8 వ్యాసములు, వ్యాసములన్నియు వ్యాసకారికభావములోనే గలవు. పోస్టుపు ప్రతివ్యాసమునందును నిండియున్నది. చిన్న చిన్న కథలు, కలలు, పాటలు, పదాలు, పద్యాలు, ప్రకటిస్తామని పత్రికాధిపతులు స్వవిమయములో వ్రాసికొని యుండుటకు దగినటులే పత్రికయందు వ్యాసములు నిండియున్నవి. ప్రతి యాంధ్రునికి సులభముగ బోధపడుటకు సులభశైలియు, ప్రతియొకరు చందాదారులగుటకు వీలగు విధముగ చందా సం॥ మునకు 1-0-0 అని స్వల్పముగ నిర్ణయింపబడెను. పోస్టుచిత్రములు కూడగలవు. ఇది చిరాయువుగ వర్ధిల్లి గౌరవము బడయువాదు పైవిధనామడ వ్రాసికొన వచ్చును.

మద్రాసు, స్మాల్ కాజ్ కోర్టులో

దావా నెం. 12312 of 1929.

వాది — యస్ పి వెంకటస్వామిచెట్టి

ఎదుట,

ప్రతివాది:— అప్పు గంగుచెట్టికొమారుడు కొండయ్య, బట్టలవ్యాపారము, పెరియమిట్ట, తిరుపతి.

పైదావా వాది, ప్రతివాదికి విక్రయించి, స్వాధీనపరచిన మాలుక్రయము బాబత్తు రు 42/- బాకీని వసూలుచేయుటకై తేబడి విచారణనిమిత్తము 5-3-1930 తేదీకి 8 వ జడ్జిగారియెదుట ఉదయం 11 గంటలకు వాయిదా వేయబడినది.

ఓ. రాజవేలుచెట్టి,
వాదితరఫు అడ్వొకేటు.

హానికరమైన పడిసెములు

రొమ్ము, ఊపిరితిత్తుల బలహీనతలను పెప్స్ కుదర్చును.

ప్రతి పడిసెమును నమ్మవలదు! అది దిమ్ముగ నుండును. గొంతునొప్పి, రొమ్మునొప్పి, యిది యున్నయా పడిసెము కాబోవునన్న దని భయపెట్టు మానవులు పడిసెములకు సరియైన రోగానుధనము లేకపోవుటచే రొమ్ముపడిసెము, ఊపిరితిత్తులవాపు మొదలైనవి కలుగుచుండుట మనము తెలిసినవిషయమే.

గొంతు, రొమ్ములయందు బాధ ప్రారంభమైనవెంటనే పెప్స్‌ను పుచ్చుకొనుడు ఈ పౌకర్యమైన, వాసనగల బిళ్లలు తమంతట కేవలమునందుండు శీతలమును తొలగించును. పెప్స్‌కు ఆవిరి యగు స్వభావముండుటవలన ప్రతియొక బిళ్ళయు ప్రత్యేకముగ పెండికాగితముతో నుపయోగించు సమయమువరకు మూయబడియుండును

నోటిలో వేసికొని చప్పరించినవెంటనే బాపిను ఆవిరిగా వెడలి, నిమప్రయాసలు బంపు ఆవిరి క్యారములు ఊపిరితిత్తుల లోనికి పోవును. పెప్స్ దగ్గును, గొంతునొప్పిని వాగొట్టును. పూర్తిగను, కర్లేను సులభముగ తెగ పడిపోవునటులను, బోవ మందు పన్నవిధముగనూ పై మంటను కుదుర్చును

సులభముగ వెంట దిసికొని పోగల బిళ్లలచే గొంతు నొప్పి, నీరసము, రొమ్ముపడిసెములు, దగ్గులు, ఉబ్బసము, మొదలైనవి కుదురును. పెప్స్ వా కాదారులవద్ద సీసా 1 కి రు 1/- చొప్పున దొరకును

ఏజెంట్లు:—

మెసర్సు దాదా అండు కో.,
చైనాబజారురోడ్డు, మద్రాసు.

PEPS

TENDERS FOR COAL.

Tenders are invited for the Supply of about 500 tons of Best Bengal Steam Coal free from dust for the Water Works of Cocanada Municipality for 1930—31. Tender forms will be supplied on application to the undersigned. Sealed tenders only will be received up to 4 P.M. on 7th February 1930

D KRISHNAMURTHI,
Chairman.

చెన్నపురి శాసనసభ

ప్రశ్నోత్తరములు

(31-1-30 తేది సమావేశము)

విశాఖపట్నం జిల్లాలో ప్రాథమిక పాఠశాలకు గ్రాంట్లు

శ్రీయుత ఎస్. అప్పలస్వామి ఉడయారుగారు

ప్రశ్న:—(ఏ) విశాఖపట్నం జిల్లాలో ప్రాథమిక పాఠశాలలకు గ్రాంట్లు జిల్లా ఎడ్యుకేషను కౌన్సిలుచే 1-6-29 తేదిన మంజూరు చేయబడినప్పటికిని, 25-9-29 తేదివరకునుగూడ సదరు పాఠశాలలకు పంచిపెట్టబడకుండుట నిజమేనా?

(బి) ఎందుకు యీ తేదిన సదరు గ్రాంట్లు చెల్లింపబడెను?

(సి) ఈ యాలస్యమునకు బాధ్యులెవ్వరు? సదరు పాఠశాలల మేనేజర్లు తమ పాఠశాలలను నిలుపుటకుగాను అధికవడ్డీపైని గావించిన ఋణములను తీర్చుటకు ఎడ్యుకేషను కౌన్సిలువారు ఏమిచేయ దలచియున్నారు?

(డి) 1927-28 సంవత్సరంలో యీ పాఠశాలలకు గ్రాంట్లు చాలవరకు తగ్గింపబడుటవలన అధిక విలువయిన [illegible] మిగిలిపోవుటయు, అందువలన సదరు 100 0/0 సప్లిమెంటరీ గ్రాంటువారు చేయబడుటయును, నిజమేనా?

(ఇ) 100 కంటె ఎక్కువమంది విద్యార్థులు గల ప్రాథమిక పాఠశాలలకు ప్రస్తుత సంవత్సరమున మంజూరు చేయబడిన గ్రాంటు మొత్తమెంత?

జవాబు:—(ఏ) అవును (బి) గ్రాంట్లు చెల్లింపబడుట 14-11-29 తేదిన పూర్తికాబడెను (సి) ఆలస్యమున కే కారణము లను కారణము అన్నందున బాధ్యత యెవరిమీదను మోపబడజాలదు. పాఠశాలల మేనేజరులకు నష్టపరిహారము జిల్లా ఎడ్యుకేషను కౌన్సిలుచే యొసగబడవలెనను నిబంధన లేదు. (డి) అవును (ఇ) రూ 12,279

చిత్తూరు పబ్లికు ప్రాసిక్యూటరుయొక్క ప్రవర్తన

శ్రీయుత టి. ఆదినారాయణ శెట్టిగారు

ప్రశ్న:—(ఏ) చిత్తూరులో ఒక హత్యానేరమునకు సంబంధించిన అప్పీలుసందర్భమున చిత్తూరు పబ్లికు ప్రాసిక్యూటరుయొక్క ప్రవర్తనను ఆక్షేపించుచు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిచేతను న్యా॥ కార్నిషుగారిచేతను 18-9-29 తేదిన చెప్పబడిన తీర్పును ప్రభుత్వమువారు గమనించియున్నారా?

(బి) ఆ విషయములో ప్రభుత్వమువా రేమిచర్య దీసికొనదలచియున్నారు

జవాబు:—(ఏ) అవును.

(బి) గౌ॥ ప్రధాన న్యాయమూర్తియొక్క తీర్పులో గల వ్యాఖ్యలు చాలియున్నవి కాబట్టి, ప్రభుత్వమువారు ఇంతకంటె ఎక్కువ చర్య యేమియును దీసికొన దలంపలేదు

జగ్గయ్యపేట పోలీసు సబిన్‌స్పెక్టరుయొక్క బలాత్కార వ్యభిచారము

శ్రీయుత కె. ఏ. నల్లారావుగారు

ప్రశ్న:—(ఏ) కృష్ణాజిల్లాలో జగ్గయ్యపేట స్టేషను పోలీసు సబిన్‌స్పెక్టరు అగు శ్రీయుత ఎస్. వెంకటేశ్వరరావు నాయుడుగారి కొన్ని దౌర్జన్యకార్యముల గూర్చి ఎ. బాలయ్య యనువానిచే మోపబడిన కృష్ణాజిల్లా పోలీసు సూపర్నింటెండు దాఖలు చేయబడియున్నదా?

(బి) దానిపై సదరు పోలీసు సూపర్నింటెండు యేమిచర్య దీసికొనెను? లేనిచో యెందుచేత?

(సి) సదరు పిటీషనరు అగు ఏ. బాలయ్య తన పిటీషను దాఖలుచేసినందుకు సదరు సబిన్‌స్పెక్టరుచే దౌర్జన్యముగా కొట్టబడినదియుండెనా?

(డి) సబిన్‌స్పెక్టరుపై మోపబడిన నేరము లేవయినను దర్యాప్తు చేయబడినవా?

జవాబు:—(ఏ) అవును.

(బి) అతడు తన విచారణ గావించెను

(సి) శిక్షాస్మృతియొక్క 323 సెక్షనుక్రింద సబిన్‌స్పెక్టరు నేరము గావించెనని బాలయ్య యనువతడు మేజిస్ట్రేటు కోర్టులో ఫిర్యాదు పెట్టియున్నాడు ఆ కేసు విచారణలో నున్నది.

(డి) మొదటి (ఏ) క్లాజులో చెప్పబడిన నేరములు అబద్ధమని రుజువుచేయబడెను

చేయగూడనివేవి?

కాంగ్రెసు మహాసభను ఫిబ్రేవరినెలలో జరుపుటకు నిశ్చయించుట

కాంగ్రెసు మహాసభ యిటువంటి డిసెంబరులో గాక ఫిబ్రవరినెలలోనో మార్చినెలలోనో జరుపవలెనని లాహోరులో కాంగ్రెసు మహాసభవారు నిశ్చయించుట చాల సమంజసమనియే చెప్ప తలచెదము. ఉత్తర హిందూస్థానమునకు డిసెంబరునెల చాల అనుకూలమైనదనుట కెట్టి సంశయము నులేదుగాని మిగతవారికిమాత్రము దక్షిణప్రాంతములలో డిసెంబరునెల మిక్కిలి కష్టతరమైనదే. ఉత్తరాదివారికి మిక్కిలి మొచ్చుగా కాంగ్రెసుమహాసభకు వచ్చుచున్నారు. వారికి బట్టలు చాలినంతగా యుండును వారికెచ్చట క్రిందనో పరుండెదరు. అంతటలవారు విపత్కరము మన్ననవ్యాధులకు గురియగుచున్నారు. క్రిస్తుమసు పండుగ రోజులలో రైల్వే కంపెనీలవారు రేట్లు తగ్గించెదరుగాని అందువలన వీరలకేమంత మొచ్చులాభము కలుగుటలేదు. ప్రేక్షకులకును ప్రతినిధులకును రెట్టింపు యిబ్బందియును లేకుండ చేయుటకు సన్మానసంఘమువారు మిక్కిలి కష్టపడవలసి వచ్చుచున్నది. అదిగాక కాంగ్రెసువారు నాశించిన యీడిసెంబరు వ్యామోహము తొలగింపవలసిన ఆవశ్యకత కలిగినది దేశపరిపాలనను తద్వారా కేంద్రవ్యవహారములతోను సంబంధముగల వ్యాయవాదులు మున్నగువారి సదుపాయము కొరకు మొదట డిసెంబరునెల నిశ్చయింపబడెను. ఇపుడు సంపూర్ణ స్వరాజ్య తీర్మానము మాబోలింపబడినందున అనుచితమగు నీ సాంప్రదాయము మార్చుటయే న్యాయముగూడ నగుచున్నది. కాంగ్రెసుమహాసభ యొక్క వినోదప్రదర్శనమువంటిదేయని చారిమండి భావించుచున్నారు. సంపూర్ణస్వరాజ్యమును పడయకోరినచో కాంగ్రెసు వినోదసభగా భావింపబడగూడదు.

కావున విషయనిర్ణయ సభవారు అనగా భారతకాంగ్రెసు స్థాయిసంఘమువారు తమ సంఖ్యను ప్రతినిధులసంఖ్యను గూడ తగ్గించుటకు నిరాకరించుట మిక్కిలి విచారకరము. కాని యిందు వింత యేమియును లేదు. ఏలననగా పదవులను గౌరవములను వదలుటకు కాంగ్రెసుగూడ నిపుడు చాలమందికి ఆధారముగా నేర్పడినది. ప్రతిచోటను పదవులకొరకు కాంగ్రెసువారిలో పోటీలు చాల అధికమైనవి. కావుననే తరుచుగా ఎన్నికల వివాదములు బయలుదేరుచున్నవి. ఈ పదవులను వదలుటకు కాంగ్రెసులోని ప్రతిభాశాలులుగూడ ఉరుకులు పరుగులు మితిమీరినవి. కావున సంఖ్యను తగ్గించినచో నెట్టిమేలును కలుగదనియును యిట్టి అక్రమము లింకను అధికమగునేగాని తగ్గవనియును చాలమంది తెలిపిరి. ఈ అభిప్రాయమును నేను బాగుగా గుర్తించియేయున్నాను. అంతరంగిక విపులీకరణ మవసరముగాని బాహ్యచిహ్నలు కానిగూడనే గలుగదు. కాని కాంగ్రెసును పునీత మొనరించుటకును అది అతిశ్రేష్ఠముగా పనిచేయునట్లు చేయుటకును సమూదాయములకు బాహ్యచిహ్నల నన్నియుగూడ మనము చేయవలసియే యున్నది. కాంగ్రెసు ప్రతిష్ఠ నుల్లంఘింపకుండ కాంగ్రెసువారందరు నడచుకొనినచో కాంగ్రెసు మిక్కిలి గొప్ప సంస్థ యగుననుట కెట్టి సంశయమునులేదు.

కరాచీలో జరుగనున్న మహాసభనైన నేను గొప్ప ఆశ పెట్టుకొనియున్నాను. అప్పటికి సంపూర్ణ స్వాతంత్ర్యము ఫలమువలనే యుండవచ్చును. భారతదేశ స్వరూపమే మారిపోవచ్చును. కాని సభ జరిగితీరెట్టి విపరీతమును లేకుండ కాలచక్రము మామూలుగనే జరిగిపోవుననునమ్మకముతో ముందు జరుగవలసిన పనికొరకై నివేదనము జరిగిన పని వంతయు నేను పునరాలోకనమొనరింపవలసియున్నది.

ప్రతినిధుల సంఖ్యను తగ్గింపగలిగిన సింధుదేశము వంటి కాంగ్రెసువారికి లేకపోయినను కరాచీలో జరుగనున్న మహాసభలో పని చాల సక్రమముగా జరుగుటవలన వ్యయము చాల తగ్గుటకును, మిగిలిన పనులను సరి చేయగలిగిరే యున్నారు. అట్టి పనులు పెక్కులున్నవి. వందలకొలది సేరాలను చేయుటకు వ్యయము చాల అధికమగును. పాకలను వేసి వానిపైని కప్పు వేయవలెను. పాకలలో పని ముగియగానే అక్కడ గొప్ప నష్టము కలుగును. దానిని నివారించుటకు స్వదేశీ విధానమునకు దగ్గరగ ఖద్దరు గుడారములను ఉపయోగింపవలెను. ఇందులకు ద్రవ్యము మిక్కిలి తక్కువగ ఖర్చుయగును. ఇందుల నుపయోగించి వాని నన్నియు మరల సరిగా నుంచిన అమ్మగలిగినచో నష్టము కలుగదు. పాకలు వేయవలసిన స్థలమును మొదట బాగుగా చదును చేయించి కొలతలప్రకారము విభజింపవలెను. లేదా పాకల కన్న ప్రతినిధులకు ప్రేక్షకులకు ఆరోగ్యకరమగు నివాసములను చేసికొందురు. కావున కొత్త కాంగ్రెసు నగరము మిక్కిలి క్రమముగను, చాల సొగసుగా నిర్మించుటనుగూర్చి యిప్పటినుండి యీపని బాగుగా యాలోచించుటకు సమర్థులగువారిని కొందరినొక యుపసంఘముగా వెంటనే యేర్పాటు చేయవలెను. సన్మానసంఘమువారు స్వయముగా భోజనశాలలు నడుపగూడదు. దేశభక్తిగల కంట్రాక్టరులతో మాటలాడి భోజనమునకును ఉపాహారములకును వారితో నుండగానే రేట్లు స్థిరపరచుకొనవలెను. అయితే రాష్ట్రీయుల వారికి అనుకూలముగా శాకపాకములను వేరువేరుగా వారు చేయించునట్లు యేర్పాటుచేసి వారికి కంట్రాక్టు యియ్యవలెను. మనకు అనుభవములేకుండ ప్రతిసంవత్సరమును వీనిని సాగించుచుండుటచే చాల శక్తిని అత్యధికముగ ధనమును గూడ గోల్పోవుచున్నాము. ఈ సంవత్సరమునకీన అనుభవమును మరుసటిసంవత్సరమున మనము మరచిపోవుచుందుము. కాని 44 సంవత్సరములనుండి కాంగ్రెసు మహాసభ ప్రతివత్సరమును జరుగుచున్నపుడు యింతగొప్ప అనుభవము మనకున్నందులకు మన మీ పని నిపుడు అదర్శప్రాయముగను అవలీలగను జరుపగలిగియుండవలదా? ఇపుడట్టుల జరుగుటలేదు. ఏవత్సరమున కావత్సరమే సభను సక్రమముగా జరుగుట సన్మాన సంఘమువారికి దుర్భరమేయగుచున్నది. సాధారణముగ జరిగిపోయినచో తాము ధన్యులమైతిమని వారనుకొనవలసి వచ్చుచున్నది. పారిశుధ్యము, నీటివసతి, వైద్యము రోగులకు సదుపాయము, భోజనముల ఉపహారముల యేర్పాటు, బసలను నిర్మించుట మున్నగు పనులన్నియు వేరువేరుగా సద్వర్తనులును దేశాభిమానము కలవారును నగు కంట్రాక్టరుల ద్వారానే చేయింపదగును. అటుల చేయించినచో జాతీయ జీవనసామరస్య మేర్పడును. దేశసంబంధమగు కార్యములను శాంతముగను నిరాండోళనముగను కొనసాగించుటకు ప్రజాప్రతినిధుల కవకాశము చేకూరును?

ప్రదర్శనములు గూడ సరిగా జరుపబడినచో వానివలన నష్టమేమియును కలుగదు. అన్ని శాఖలను కంట్రాక్టులకు వశపరచినచో సన్మానసంఘమువారికి నెట్టి నష్టమును కలుగదు. కంట్రాక్టరు లిచ్చెడు సొమ్ము సన్మానసంఘమువారి వ్యయములకు చాలినదిగానే యుండును. కంట్రాక్టరులు సరిగా పనిచేయుచున్నారా లేదా అని శ్రద్ధగా పరిశీలించుచుండుట తప్ప సన్మానసంఘమువారికి మరెట్టి పనియు నుండదు. కావున ప్రదర్శనమునుగూడ భారతతంతువాయకసంఘమువంటి అనుభవముగల సంఘమునకె సన్మానసంఘమువారు వశపరుపవలెను. ఆ సంఘమునకు వశపరచుట కిష్టములేనిచో తగిన మరియొక సంఘమునకు వశపరుపవచ్చును. ప్రదర్శనములవలన సరియైన లాభము కలుగవలెనన్న యీదిగువ సూచనలననుసరింపవలసి యుండును.

1 కాంగ్రెసు ప్రదర్శనములలో ఆటలు పందెములు వినోదములు నుండగూడదు. మామూలు పండుగలలో వివి యుండవచ్చును.

2 స్వదేశ వస్తువులను మాత్రమే ప్రదర్శింపవలెను. ఆ సామానులను తయారుచేయించిన కంపెనీలలో పనివాండ్రును వాటాదారులును గూడ భారతీయులుగానే యుండవలెను. ఇతరదేశములనుండి భాగములను తెప్పించి వానినన్నిటిని మన దేశమున జతగూర్చి తయారైనవి యున్నను వానిని తయారుచేయించినచో నవి స్వదేశవస్తువులు కాజాలవు. విదేశపు నూలుతో మన దేశమున నేయబడిన బట్టలు స్వదేశవస్త్రములు కాజాలవు. కంపెనీ మన దేశమునందే యుండినను పనులు మనదేశమునందే జరుగుచున్నను వాటాదారులలో హెచ్చుమంది విదేశీయులైనచో నట్టి కంపెనీలవారు తయారుచేయించిన బట్టలు స్వదేశ బట్టలు కాజాలవు.

3 స్వదేశ వస్తువులలో గూడ నన్నిటిని ప్రదర్శింప నవసరములేదు. ప్రజలకు మిక్కిలి లాభకరములై నట్టివియు బాగుగా నమ్ముడు కానట్టివియు వస్తువులను మాత్రమే ప్రదర్శింపవలెను. చుట్టలు కాటికల్లు యింతకన్నను మద్యములు గంజాయి మున్నగు నిషావస్తువులు నీతిబాహ్యములగు గ్రంథములు, పేటెంటు మందులు, విల్లంబులు మున్నగువానిని ప్రదర్శింపగూడదు.

4 ప్రదర్శనములలో ఖద్దరుకు ప్రధానస్థానము నియ్యవలెను. తక్కినవన్నియును దానికి సహాయకములుగానే యుండవలెను.

ఇట్టి ప్రదర్శనములవలన ప్రజలకత్యధికముగ మేలు కలుగును. వీనిని జరుపుటకొక స్థిరసంఘముగూడ నేర్పడియున్నచో ప్రజలకు అధికముగ గొప్ప మేలు కలుగుటకు విషయములు బాగుగా బోధపడుటకునుగూడ మిక్కిలి సదుపాయముగా నుండును. కాంగ్రెసు సంఘము దేశము యొక్క వార్షిక జాతీయపండుగ ....యేర్పాటు లొనరించుకొనుచు పాటింపవలసిన 12 నెలలు వ్యవధియున్నది. ఏదో గొప్ప విపరీత మేలాగా జరుగును దుర్నీతితో వారిపు దక్షిణ చేయగూడదు. విస్తారమైనదానిని జరుగవలసి కర్తవ్యమునే నిర్వహించుట భీరుత్వసూచకము. మన కేవిధమునందైన మరణము కలుగవచ్చునని మన మేపనియైన మానివేయుచున్నామా? అటులనే ఎప్పుడూరములకు సంకీర్ణములు గనుక మన పనులను మనము యథాప్రకారముగా కొనసాగించుచుండవలెను. సంపూర్ణస్వాతంత్ర్యమును కాంగ్రెసు సాధింపగలుగవలెనన్న విధేయత, సంయమనము, నమ్రతము, కోరులేని కోట్లకొలది ప్రజలు సహాయము మున్నగునవన్నియును ముఖ్యముగా నుండవలెను. (మో. క. గాంధి ఎరవు యిండియా 16-1-1930)

నాట్యకళావిశేషములు

స్త్రీలు - నాటకరంగము

కులాంగనలు ఒప్పుదు రెట్లు?

శ్రీ టి. రామానాచార్యులుగారి అభిప్రాయములు

స్త్రీలు నాటకరంగము నెక్కి నాట్యకళను ప్రకటించుట సంఘమునకు దుస్థితియని కొందఱు, ఉన్నతి యని కొందఱు నెంచుచున్నారు. పాశ్చాత్యఖండములో నాటకరంగములందెల్ల స్త్రీవేషములు స్త్రీపాత్రలుగను, పురుషులే పురుషపాత్రలుగను నుండుచున్నారు. అందు పురుషులు స్త్రీవేషములు వేసినచో ... పెంపుదురు. ఆంధ్రదేశమునందలి నాటకసభలు ... [illegible]

[illegible]

కోస్తావ్యాపార సమావేశము విఫలమైనను భయములేదు

అందుచే హైందవవర్తకుల బలము కలిగినది

సౌకావ్యాపార శిరోమణియగు చౌదరీగారి ధైర్యము

అప్పారావుచౌదరి స్వాగతసంభాషణముగు శ్రీయుత ఎస్. సి. సేనుగారి క్రిందితంతివార్తను రంగూనునుండి మాకుపంపి యున్నారు — బెంగాలు, బర్మా స్టీమునావిగేషను కంపెనీ (16 నెలల క్రితము స్థాపించబడి నడుపబడుచున్నది) యొక్క ప్రధానాధికారియగు జనాబ్ అహ్మద్ ఖాలీచౌదరీగారు భారతదేశము నందు రెండుమాసములు సంచారము చేసి యిప్పటికి మరలివచ్చినందుకు వారికి స్వాగతమియ్యబడెను. చౌదరీగారు వారంతట వారే ఢిల్లీలో జరిగిన కోస్తావ్యాపార సమావేశము నకు వెళ్లియుండిరి. తమ కంపెనీవారికి చెందియుండిన స్టీమరు నుండి వారు దిగినప్పుడు రేవునందు వారికి అపూర్వ సంతోషము కలిగెను. ప్రతినిధులగు యుండిన యువకులు వారికి స్వాగతమొసంగిరి. పురప్రముఖులు కూడా పువ్వుల దండలు వేసిరి. ఆరమైలువరకు సాగిన యూరేగింపు ఉత్సవముతో వారు ఫీచ్ స్ట్రీటువరకు గొంపోబడిరి. అచట మహాసభయొండు జరిగెను. 36 సంస్థలకు చెందిన ప్రతినిధులు వారిని పుష్పమాలాలంకృతుల జేసిరి. పిదప రజత పేటికలో నుంచబడిన స్వాగతపత్రము వారి కొసంగబడెను.

స్వాగతపత్రమునందలి యంశములు

దేశాభివృద్ధికరములగు పనుల నెన్నియో చౌదరీగారు గావించియుండిరనియు, ప్రజల యోగక్షేమము పెంపొందించుటకు వారు పడిన శ్రమవలన వారి పేరు ప్రఖ్యాతి చెందినదనియు స్వాగత పత్రమువారిని వినుతించుచున్నది. బర్మా క్రాప్ట్ క సంఘముకు చౌదరీగారే స్థాపించియుండిరి. వారు దానికక్రమముగా పట్టుదలకును, వ్యాపారమైపుణ్యమునకు తార్కాణము. బెంగాలు బర్మా స్టీము నావిగేషను కంపెనీయే యని స్వాగత పత్రము నొక్కిచెప్పుచున్నది. విదేశవాణిజ్యసంస్థల పోటీకంపెనీని పడగొట్టుటకై తన శక్తినంతయు వినియోగించెను. చౌదరీగారి నైపుణ్యమే వారికంపెనీని గాపాడియుండెను. విదేశకంపెనీల ప్రతినిధుల పట్టుదలచే ఢిల్లీలో జరిగిన కోస్తావ్యాపార సమావేశము విఫలమైనందుకు విచారము వెల్లడింపబడెను. ముందు దినములలో చౌదరీగారు తిరిగా యూరేగింపబడవలెనని స్వాగతపత్రము కోరుచున్నది.

చౌదరీగారి జవాబు

తమ్మునంగించి కనబరచిన వినతివాక్యములకు తాము తగినవారము కాదని చౌదరీగారు తమ యుపన్యాసమున నుడివిరి. తమ్ము గౌరవించినందుకు చౌదరీగారు వారికిచెడ కృతజ్ఞత తెలిపిరి. కంపెనీకి పనియంతయు గావించినది వారలే. పిలవడ, వారి సంగతి ప్రాత్సాహమువలనే విదేశవర్తకులతో కంపెనీ భయపెట్టబడినదనియు, ఢిల్లీలో కోస్తావ్యాపార సమావేశము జరిగియుండెను. తమ కంపెనీయొక్క ప్రతిభ యభివృద్ధిని చేర్చుటను, తమ మీదితో పెద్దతికము గొనియుండుట చౌదరీగారు సభికుల కెరింగించిరి.

హైందవవర్తకసంస్థలు బలపడినవి

హిందూ దేశమునందలి దినపత్రికలను చెంపుకొని, ఢిల్లీలో యితర దేశీయ వర్తకసంఘ ప్రతినిధులతో తాము సంభాషించియుంటిమనియు, అప్పటినుండి వారి కోటి చేర్చవలెనని చౌదరీగారు నుడివిరి. హైందవులకు పోటీకంపెనీలు వరుసలు సూచింపబడి వారికి వారు సొమ్ము నొసగి పోయినందువలన, కోస్తావ్యాపారసమావేశము విఫలమైనది కాని సమావేశము విఫలమైనప్పటికిని, ఇక భారతవర్తకసంస్థల పునాది బలపడినది. హైందవ నౌకావ్యాపార సంస్థలకు చెందిన సంస్థల భావములు తెల్పవలెనని సభావరులకు చౌదరీగారు విజ్ఞప్తిచేసిరి. ఆంగ్లేయుల కోస్తా వ్యాపారవిషయములో భారతీయులకు స్వాతంత్ర్య మొసంగదురనుట కల్లకాదని, వారు స్వప్రయత్నములమీదనే ఆధారపడియుండవలసి యుండును.

వంగదేశ పూర్వవైభవము

తమ దేశమును బెంగాలుకన్నను వ్యాపార నౌకాసంఘము కలిగియుండెను. చిట్టగాంగు పూర్వము నౌకానిర్మాణమునకు ప్రసిద్ధి వహించియుండెను. ఆ దినములు తిరిగి వచ్చుటకు వారు ప్రయత్నింపవలెను. అందరును కలిసి పనిచేసి, హైందవ సంస్థలకే తోడ్పడవలెనని వక్తాది మహాసభ సభ్యులకు తెలిపెను.

తిరుగా యూరేగింపు

సభాంతమున చౌదరీగారు రంగూను యూదమైళ్ల దూరమున 'ఆహ్లోను'లోనున్న తమ ఇంటికి యూరేగింపుతో గొంపోబడిరి. (అ. ప్రె)

విదేశవస్త్రబహిష్కరణము

జయరామదాసు దౌలతరాంగారి ప్రకటన

ఈసరికే ప్రతిజ్ఞాపు పని ప్రారంభమైయుండునని నమ్ముచున్నాము. కొన్నిచోట్ల ప్రజలవలన ప్రమాణములు చేయించుచున్నందులకు సంతసించుచున్నాము. ప్రతివారమును రిపోర్టులు పంపబడవలెను. ఈ నెల 26 వ తేదీవరకును జరిగిన పనిని గూర్చి సమగ్రమగు నివేదికలను ముఖ్యముగా పంపగోరెదను. ఇటుపైని పని యింకను చురుకుగా జరుగగలదని నమ్మెదను. మరల జాతీయవాసరోత్సవము జరుగనప్పటికి విదేశవస్త్రముల విక్రయము చాల తగ్గిపోగలదని ఆశించుచున్నాము. అవకాశమున్నచోట్ల సత్యాగ్రహము జరుపబడునుగాని ప్రతిజ్ఞాటను గూర్చి విదేశవస్త్రబహిష్కరణమును మిక్కిలి పట్టుదలతో కొనసాగింపవలెను. భారత విదేశవస్త్రబహిష్కరణ కార్యాలయము బొంబాయినుండి సింధు హైదరాబాదుకు మార్చబడినది. కావున నిటుపైని యీ దిగువ అడ్రెసుకు వ్రాయించుచుండవలెను. "మార్కెటురోడ్డు, హైదరాబాదు, సింధు" అని ప్రకటించిరి. (ఫ్రీ ప్రెస్)

పూర్ణస్వరాజ్యవాసరోత్సవము

వంగరాష్ట్రమునం దేర్పాటులు

రాష్ట్రీయ సంఘమువారు మండలసంఘముల కన్నిటికి హెచ్చరికలను పంపిరి. ఈ నెల 26-వ తేదిని వంగరాష్ట్రమున ప్రతిగ్రామమునను జాతీయపతాకమును నిలువబెట్టవలెను. ప్రతి యింటిమీదనుగూడ జాతీయపతాక మెగురుచుండవలెను. ఊరేగింపులను, సభలను జరుపవలెను. — అని ప్రకటింపబడెను. కలకత్తాలో ఆ నాడు పెక్కుచోట్ల పెక్కుసభలు జరుపబడును. (ఫ్రీ ప్రెస్)

కాజాఖరిచి సత్యాగ్రహము

వలంటీరులు గ్రామములో ప్రవేశించుట

కొందరుమంది వలంటీరులు నేడు కాజాఖరిచి గ్రామమునకు వచ్చి పోలీసువారి ఆజ్ఞను తిరస్కరించి గ్రామమునందు ప్రవేశించిరిగాని పోలీసువారు వారినందరిని వెంటనే బలవంతముగా సమీపగ్రామమునకు తరిమివేసిరి. 21-వ తేదీని ఇరువదిమంది వలంటీరులు మరల కాజాఖరిచిలో ప్రవేశించుటకు ప్రయత్నించిరి. (అ. ప్రె)

లాహోరు కాంగ్రెసు తీర్మానము

శ్రీయుత పి. సి. వెంకటపతిరాజుగారితో సంభాషణ

అభిప్రాయభేదము ప్రబలముగానున్నను నాపక్షమువారిలో యుండుమించుగా యందరుకూడ కాంగ్రెసు ఆదేశమునకు బద్ధులైనందుకు నేను చాల సంతసించుచున్నాను. ఇట్టి విషయమందు కాంగ్రెసు వారందరు కాంగ్రెసు ఆజ్ఞానుసారమే ముఖ్యముగా నడచుకొనవలసియున్నది. ఈ విషయమున దేశీయులందరును వివాదాంశములను కూడ మరచి తోడ్పడవలెనని నేను నమ్మెదను. శాసనసభలనుండి కాంగ్రెసువారికి యొక్క కొలది నియోజకుల సంతుష్టికి నే తీవ్రసమ్మతమును కృతజ్ఞతను తెలుపుచున్నాను. కాంగ్రెసువారి ఆజ్ఞానుసారము నేను శాసనసభ్యత్వము రాజీనామానిచ్చుటకు నా నియోజకవర్గమువారు రాజీనామాచేసెదరు. మీ మెప్పునకును దేశహితమునే ప్రధానముగా భావించి పనిచేయుచుంటిని. శాసనసభలను బహిష్కరించినను కూడ మేము ప్రజాయోగక్షేమములకొరకు ఆర్తనాదమందలేము. వారి సహాయముతో యింకను అధికముగా సేవచేయుటకు కూడ ప్రయత్నించెదము" అని చెన్నపురి శాసనసభలో కాంగ్రెసు పక్షనాయకులగు శ్రీయుత పి. సి. వెంకటపతిరాజుగారు తెలిపిరని విశాఖపట్టణమునుండి సంవాదదాత వ్రాసెను. (ఫ్రీ ప్రెస్)

కాంగ్రెసువారు శాసనసంఘ సభ్యత్వములకు రాజీనామాల నిచ్చుట

మధ్యరాష్ట్రములు

ఉమాకాంత పరబగారు వెంక కాంగ్రెసుఅభ్యర్థిగా ఎన్నికలకు నిలువకపోయినను కాంగ్రెసు తీర్మానము ననుసరించి యిప్పుడు రాజీనామా నిచ్చిరి. వీరి రాజీనామా అంగీకరింపబడెను. ఇదివరకు రాజీనామాలనిచ్చిన వారిలో ప్రకాశ్ రావుగారొక్కరు మాత్రమే మరల ఎన్నికలకు నిలచెదరని తీర్మానించిరి. కేదార్నాథ శాహుగార్లు రాజీనామాలను నిచ్చిరను వార్త యింకను అధికారికముగా స్థిరపరుపబడలేదు. (అ ప్రె)

ఎమ్. ఎస్. ఆనేగారు

బీరారు రాష్ట్రీయ కాంగ్రెసు అధ్యక్షపదవికి రాజీనామానిచ్చుట

భారతశాసనసభలో సభ్యులగు ఆనేగారు శాసనసభలను బహిష్కరించుటకు సమ్మతింపనందున రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షతకు రాజీనామానిచ్చిరి. ఆనేగారి పదవికి ... బీరారులోను మహారాష్ట్రమందును గూడ కాంగ్రెసు పదవులకు రాజీనామాలనిచ్చెదరనియు కాంగ్రెసుతీర్మానము నామోదించినవారు కాంగ్రెసు సంఘముల బాధ్యతలను వహించెదరనియు తెలియుచున్నది. (ఫ్రీ ప్రెస్)

జమీందారీ రైతులు శాసనసభ్యులు రాజీనామా ఇవ్వకూడదని కోరుట

సెల్లూరు, జను. 2౨ — ఎస్టేటు బాండు అద్దె సవరణ బిల్లుపై చర్చ ముగియువరకు శాసనసభ్యులు తమ సభ్యత్వమునకు రాజీనామా ఇవ్వకూడదని కోరుచు సెల్లూరుజిల్లా జమీందారీ రైతుల మహాసభ కార్యదర్శి తంతివార్త పంపుచున్నారు.

దొంగనాణ్యములు తయారుచేయుట

బందరులో ఒక కంసాలి అరెస్టుచేయబడుట

మచిలీపట్టణము, జనవరి 21 — దొంగనాణ్యములను తయారుచేయుచుండెనను ఖండేహముపై పోలీసువారు నిన్నటి దినము గిల్లి ... అను నొక కంసాలిని అరెస్టుచేసిరి. అతని ఇంటిని పోలీసువారు సోదాచేయగ క్రొత్తగ తయారు చేయబడిన దొంగరూపాయలు దొంగనాణ్యములను తయారు చేయు యంత్రములు దొరకినవి. కొంతమంది సరాబుల అంగళ్లు సోదాచేయబడెను. ఈ సంబంధమున సరాబు ఒక సత్యనారాయణగారు కూడ అరెస్టుచేయబడిరి. (ఫ్రీ ప్రె)

మన్నారుగుడి మునిసిపాలిటీవారు కాంగ్రెసు నాయకులను స్వాగతమొసగుట

మద్రాసు కాంగ్రెసునాయకుల కర్తవ్యము

మన్నారుగుడి, జనవరి 21 — నిన్నటిదినము మన్నారుగుడి మునిసిపాలిటీవారు సామి వెంకటాచలంశెట్టిగారికి సి. వి. వెంకటరమణ అయ్యంగారికి స్వాగతపత్రములను సమర్పించిరి. సామి వెంకటాచలంశెట్టిగారు ప్రత్యుత్తర మిచ్చుచు శాసనసభల యందు ... కాంగ్రెసుపక్షముగారికి ... సి. వి. వెంకటరమణయ్యంగారు ప్రత్యుత్తర మిచ్చుచు స్థానిక పరిస్థితుల ననుసరించి మద్రాసువారు కాంగ్రెసుపట్ల తమకుగల బాధ్యతలను నిర్వర్తింపవలయునని సూచించిరి. (అ ప్రె)

మద్రాసు శాసనసభ బై ఎలక్షనులు

టి. ఎ. రామలింగశెట్టిగారు కోయంబుత్తూరుజిల్లా అభ్యర్థిగ నిలుచుట

కోయంబుత్తూరు, జన 22 — కాంగ్రెసు పక్షమునకు చేరిన కోయంబుత్తూరుజిల్లా ప్రతినిధి యగు సి. వి. వెంకటరమణయ్యంగారు రాజీనామా ఇచ్చుటచే శాసనసభయందు ఏర్పడిన ఖాళీకి అభ్యర్థిగ నిలువ టి. ఎ. రామలింగం శెట్టిగారు నిశ్చయించుకొనియున్నారు. (అ. ప్రె)

అలిపూరు కారాగృహమున ఆయిదుమంది ఖైదీలు ఆహారనిరసన దీక్షపూనుట

కలకత్తా, జనవరి 22 — బొంబాయి ... బెంగాలు కొరకైన సంబంధమున నిర్బంధింపబడినవారిలో ... అలిపూరు కారాగృహమున గల ఐదుగురు కైదీలు ఆహారనిరసన వ్రతము ... తమకు వార్తాపత్రికలను కాగితములు ఇచ్చుట లేదనియు తమకు కష్టములున్నవని ఆహారము తీసుకొనరని చెప్పి తమ ఆహారనిరసనవ్రత దీక్షపూనిరని తెలియుచున్నది. (అ. ప్రె)

Printed and published by K. Nageswara Rao, Editor, Andhrapatrika Power Press, 6 & 7, Thambu Chetty Street, Madras.